ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 28 పేజీలు: 10+4 వెల: 6.50


భారత్, ఇయు మధ్య స్వేచ్ఛా వాణిజ్యం 5లో

మూడు రాష్ట్రాల్లో కురుస్తున్న మంచు వర్షం

# మోడీ సొమ్ములు అడిగామా

● రాష్ట్ర వాక్కుల ప్రకారం రావాల్సిన నిధులే కోరుతున్నాం ● కిషన్ రెడ్డి అడ్డు కోవడంవల్లే తెలంగాణకు ప్రాజెక్టులు రావడం లేదు ● మార్చి 10 కల్లా నివేదికలివ్వాలి.. ప్రతి ఒక్కరికి అవకాశం ● తెలుగులో కూడా ప్రభుత్వ జీవోలు ఇస్తున్నాం ● పిసిసి విస్తృతస్థాయి సమావేశం అనంతరం మీడియాతో సిఎం రేవంత్



శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన పిసిసి విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి28:** తాము మోడీ వ్యక్తిగత ఆస్తులు అడగటం లేదని, హక్కుల ప్రకారం రావాల్సిన నిధులనే అడుగుతున్నాం సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి భారీగా పన్నులు వెళ్తున్నాయని, తెలంగాణ చెల్లించిన పన్నుల్లో సగం కూడ రాష్ట్రానికి రావటం లేదని ఆరోరించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో టిపిసిసి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానంతరం సిఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం తీరుపైనా నిప్పులు చెరిగారు. కిషన్ రెడ్డి బెదరిస్తే బెదరడానికి ఇక్కడ ఎవరు లేరు... కిషన్ రెడ్డి సైందవ పాత్ర పోషిస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరు చీకటి మిత్రులు అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోన్న ప్రాజెక్ట్‌లకు అనుమతులు ఇస్తేనే తెలం >>2

## రాష్ట్రానికి నిధుల మంజూరు కిషన్ రెడ్డి నైతిక బాధ్యత

బహిరంగ లేఖలో సిఎం రేవంత్ 7లో

## నా బ్యాగ్‌లు మోయకండి

మీ ఆత్మగౌరవాన్ని తక్కువ చేసుకోకండి

కాంగ్రెస్ నేతలకు సూచించిన ఎఐసిసి ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి28:** ఇప్పుడు మనం ప్రభుత్వంలో ఉన్నాం... పేదవాడి కోసం పని చేయాలి. పేదల ముఖంలో నవ్వులు చూడాలి అప్పుడే మనం పనిచేసినట్టు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నూతన వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ అని అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో పార్టీ ముఖ్యనేతలతో విస్తృత సమావేశానికి హాజరైన ఆమె తెలంగాణ కాంగ్రెస్ నేతలకు కీలక సూచనలు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో పోరాట శక్తి ఉందని, అనేక రకాలుగా పోరాటాలు చేసాం. అందుకే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని తెలిపారు. రాహుల్‌గాంధీ రాజ్యాంగ రక్షణ కోసం భారత్ జోడో యాత్ర నిర్వహించి ఒక మైదానాన్ని తయారు చేశారు. మన దాని కోసం పోరాటం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ దేశం కోసం పోరాటం చేసి స్వాతంత్ర్యాన్ని తెచ్చింది, అలాంటి కాంగ్రెస్ ఎలాంటి పోరాటం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఇవన్నీ ప్రజలకు సక్రమంగా అందాలి. పదేళ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారు. వారికి న్యాయం జరగాలి. పదవులు పొందిన వారు ప్రజల కోసం పనిచేయాలి. మనం చేసిన పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇక్కడ కులగణనచేపట్టాం. ఇది చాలాగొప్పవిషయం అని అభినందించారు. >>2



అగ్ని ప్రమాదం జరిగిన భవనం

## భారీ అగ్నిప్రమాదం

రంగారెడ్డి జిల్లా పుప్పాలగూడలో దగ్ధమైన భవనం

పొగతో ఊపిరాడక ఓ చిన్నారి, ఇద్దరు మహిళలు దుర్మరణం

**నార్సింగి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామం పాషాకాలనీలో శుక్రవారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో మొదటి అంతస్థులో ఉన్న ఓ చిన్నారి, ఇద్దరు మహిళలు దట్టమైన పొగలో చిక్కుకొని దుర్మరణం చెందారు. లంగర్‌హౌస్‌కు చెందిన రెండు ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను అదుపు చేశాయి. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... మణికొండ మున్సిపల్ పుప్పాలగూడ పాషా కాలనీలో జి+2 ఇండిపెండెంట్ ఇల్లుఉంది. దీని గ్రౌండ్ ఫ్లోర్‌లో కిరాణ షాపు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో ఈ కిరాణం షాపులో షార్ట్ సర్క్యూట్ జరిగింది. సెల్లార్లో ఉన్న కారు కూడా మంటల్లో దగ్ధంఅయ్యింది. పెద్దఎత్తున మంటలు >>2



## వరంగల్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

రూ. 205 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

మంత్రులు కోమటిరెడ్డి, కొండా సురేఖ హర్షం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరో ఎయిర్ పోర్టు అందుబాటులోకి రానుంది. దీంతో హైదరాబాద్‌నుంచి వరంగల్‌వెళ్లే ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడనుంది. వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని మంజూరీ చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కు అనుమతిని మంజూరీ చేస్తూ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ >>2

## అవి మృతదేహాలేనా?

సొరంగంలో కార్మికుల ఆనవాళ్లు గుర్తింపు..

జిపిఆర్ సాయంతో స్కానింగ్

టిబిఎం శకలాల వద్ద మెత్తని భాగాలు

వదంతులు నమ్మొద్దన్న కలెక్టర్ సంతోష్



సొరంగం బురదలో అన్వేషిస్తున్న రెస్క్యూ సిబ్బంది

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** సొరంగంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మంది విషయంలో ఆశలు సన్నగిల్లినట్లే. అయిన ప్రభుత్వం మాత్రం తమ ప్రయత్నాలు మాత్రం ఆపడంలేదు. గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్(జిపిర్) సాయంతో సొరంగంలో కార్మికుల ఆనవాళ్లు గుర్తించినట్లు సమాచారం. అయితే అవి మృతదేహాలాకాదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆచూకీ లభ్యమైనప్పటికీ ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటనరాలేదు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో సహాయకచర్యలు ముమ్మరంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదం జరిగి నేటికి ఏడు >>2



శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన విజ్ఞాన్ వైభవ్-25లో పాల్గొన్న రక్షణమంత్రి రాజ్‌నాథ్, సిఎం రేవంత్

## దేశ రక్షణలో యువత కీలకం

మన జీవితంలో సైన్స్‌కి ముఖ్యపాత్ర: రక్షణ మంత్రి రాజ్‌నాథ్

హైదరాబాద్‌లోనే రాకెట్లు, మిస్సైళ్ల తయారీ: సిఎం రేవంత్

ఘనంగా జరిగిన విజ్ఞాన్ వైభవ్-25 ప్రదర్శన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి28:** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా పనిచేసినట్టు చెప్పుకొచ్చారు. మానవ పరిణామాన్ని, సైన్స్ అభివృద్ధిని విద్యార్థులు అధ్యయనం చేయాలని కోరారు. మరోవైపు దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపైన ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ గచ్చీబౌలీలో జాతీయ సైన్స్‌డే సందర్భంగా శుక్రవారం డిఆర్‌డివో విజ్ఞాన్ వైభవ్ 2025 ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ సర్ సివిరామన్.. ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు. నోబెల్ గ్రహీత రామన్ గౌరవార్థం ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. నేనుకూడా సైన్స్ విద్యార్థినే... కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా పనిచేశాను. ఇంతటి విద్యార్థి సందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించడం సంతోషంగా ఉందన్నారు. మానవ పరిణామాన్ని,సైన్స్ అభివృద్ధిపై విద్యార్థులు అధ్యయనం చేయాలని, రక్షణ రంగంలో కూడా అనేక మార్పులు రావాలన్నారు. మన జీవితంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పుకొచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపైన ఉందని, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. బిడిఎల్, డిఆర్‌డిఒ, మిదాని, హెచ్ఎఎల్ వంటి కీలక సంస్థలు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్నాయని, దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని చెప్పారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయని, దేశాన్ని రక్షించడంలో మన హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందన్నారు.

లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతి ఏటా లక్షకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళుతున్నారని చెప్పారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు.

తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్ధవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారు చేయడం మరింత ముఖ్యమని చెప్పారు. స్వాతంత్ర్యానికి ముందు కూడా, తర్వాత కూడా హైదరాబాద్‌లో బిడిఎల్, హెచ్‌ఎఎల్, మిదాని, డిఆర్‌డిఒ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని, గతంలో మీతో (రాజ్‌నాథ్ సింగ్) చర్చించినట్టుగా >>2

## 6న కేబినెట్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి28:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది.

## క్యూఆర్ కోడ్‌తో ఇంటర్ హాల్ టిక్కెట్లు

పేపర్ లీకేజిపై వెంటనే సమాచారం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 5 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో ఇంటర్‌బోర్డు విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు పరీక్షా కేంద్రం తెలుసుకోవడం సులభతరం చేసింది. ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఇంటర్ బోర్డు జారీ చేసిన హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసింది. దీంతో విద్యార్థులకు తమ పరీక్షా కేంద్ర ఎక్కడ ఉందనేది సులభంగా తెలిసిపోతుంది. విద్యార్థులు క్యూఆర్ కోడ్ మూలంగా పరీక్షా కేంద్రాలకు చేరుకునే వీలు ఏర్పడనుంది. హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ జారీ చేయడం వెనుక ఇంటర్‌బోర్డు స్వామికార్యంతోపాటు..స్వకార్యాన్ని పూర్తి చేసుకోవాలనిభావిస్తోంది.

గతంలో ప్రశ్నాపత్రాలు లీకైన సందర్భాలున్న నేపథ్యంలో ఏ పరీక్షా కేంద్రంలో ప్రశ్నాపత్రం లీకైందనేది వెంటనే తెలిసే అవకాశం లేదు. సంబంధిత పరీక్షా కేంద్రానికి చెందిన చీఫ్ సూపరింటెండెంట్ ఆఫీసర్ (సిఎస్‌ఒ) చెబితేగానీ తెలిసేది కాదు. అయితే ఇప్పుడు అలా కాకుండా పరీక్షా కేంద్రం నుంచి ప్రశ్నాపత్రం బయటికొచ్చిందంటే దానిపై ఉన్న క్యూఆర్ కోడ్ మూలంగా ఏ పరీక్షా కేంద్రం నుంచి ప్రశ్నాపత్రం బయటికొచ్చిందో వెంటనే తెలిసిపోనుంది. క్యూఆర్ కోడ్ మూలంగా ఇటు ఇంటర్ బోర్డుకు తమపని ఈజీ కావడంతోపాటు.. విద్యార్థులకుకూడా తమ పరీక్షా కేంద్రం >>2

## రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్లది ముఖ్యపాత్ర

స్వయం ఉపాధి సంక్షేమానికి రూ. 6 వేల కోట్లు

సోలార్ విద్యుదుత్పత్తిలో మహిళలకు సహకరించాలి

బ్యాంకర్ల సమావేశంలో డి.సిఎం భట్టి



**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్స్ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, వర్గాలు అభివృద్ధి చెందేలా ఆలోచన చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుందని అందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా ప్రయాణించేందుకు అనుగుణంగా బ్యాంకర్లు ప్రణాళికలు వేయాలని తెలిపారు. ప్రపంచాన్ని ఆకర్షించే ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని వెల్లడించారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి, సంక్షేమానికి బ్యాంకర్లతో కలిసి రాబోయే రెండు నెలల్లో రూ.6 వేల కోట్లు >>2

## రూ. 10 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద లాస్

స్టాక్ మార్కెట్లపై ట్రంప్ సుంకాల ప్రభావం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విదేశీ దిగుమతులపై విధిస్తున్న సుంకాల ఎఫెక్ట్‌తో వారాంతంలో స్టాక్ మార్కెట్లు మరోసారి కుప్పకూలాయి. శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర స్థాయిలో ఒత్తిడికి లోనయ్యాయి. వచ్చే నెల 4నుంచి కెనడా, >>2



శుక్రవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

>> కార్యదర్శి అమిత్ కుమార్ ఝా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌కు లేఖ ద్వారా తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. మామునూర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయ ప్రాధికార సంస్థ (ఎయిర్ పోర్ట్స్ అథార్టీ ఆఫ్ ఇండియా) అభ్యర్థన మేరకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. గత దశాబ్దంగా పెండింగ్ లో ఉన్న ఎన్ఓసి ( నో అబ్జక్షన్ సర్టిఫికెట్) అడ్డంకిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జిఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, బోర్డులో పెట్టి ఎన్ఓసి ఇప్పించా చేశారు.దీంతో హెచ్ఏఐఎల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ ఎన్ఓసి ఇచ్చారు. ఇప్పుడు ఈ ఎన్ఓసిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించిందని ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ ఝా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌కు లేఖ ద్వారా తెలిపినట్లు మంత్రి వివరించారు. దీంతో మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాదు, మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కావాల్సిన 253 ఎకరాల అదనపు భూమిని తెలంగాణ ప్రభుత్వం విమానాశ్రయ ప్రాధికార సంస్థ ( ఎయిర్ పోర్ట్ అథార్టీ ఆఫ్ ఇండియా)అప్పగించేందుకు ఇందుకు రూ. 205 కోట్ల కోట్లు నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎయిర్ పోర్టుకు కావాల్సిన అన్ని అనుమతులు రావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం నిర్మించేటప్పుడు కేంద్రంతో, హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ చేసుకున్న ఒప్పందంలోని క్లాజ్ 5.2 లో 25 సంవత్సరాలలోపల, 150 కిలోమీటర్ల పరిధిలో ప్రస్తుతం అందుబాటులో ఉండి అభివృద్ధి చేసేవి మరియు మరో కొత్త దేశీయ/అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుమతించకూడదని హెచ్ఏఐఎల్ కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దీంతో ఈ పరిధిలో రాష్ట్రంలో ఇప్పటి వరకు మరో ఎయిర్ పోర్టు నిర్మాణం జరగలేదు. అయితే, రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభ్యర్థన మేరకు హెచ్ఏఐఎల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అంగీకారం తెలిపింది.

**మంత్రి కొండా సురేఖ హర్షం**

తన సొంత జిల్లా అయిన వరంగల్‌లోని మూమునూర్‌లో ఎయిర్ పోర్టుకి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగుల తొలగింపును నిలిపివేసిన అమెరికా కోర్టు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అనుసరిస్తున్న దూకుడు విధానాలకు అమెరికా కోర్టులు బ్రేకులువేస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపుప్రక్రియపరంగా ట్రంప్ నిర్ణయాన్ని నిలిపివేస్తూ అమెరికా జిల్లా జడ్జి విలియమ్ ఆల్సప్ ఆదేశాలు జారీచేసారు. ఫెడరల్ ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని తీర్పు వెల్లడించారు. అమెరికాలో ఫెడరల్ ఏజెన్సీల్లో ఉద్యోగులను తొలగించాలన్న ప్రభుత్వ చట్టవిరుద్ధమైన ఆదేశాలపై పలు యూనియన్లు న్యాయవాద సంఘాలు వ్యాజ్యాలు వేసాయి. దీనిపై తాజాగా అమెరికా జిల్లాకోర్టులో విచారణజరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి విలియమ్ ఆల్సప్ కీలక తీర్పును వెల్లడించారు. అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాన్ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేసారు. పర్సనల్‌మేనేజ్‌మెంట్ కార్యాలయానికి అలాంటి అధికారాలు లేవని స్పష్టంచేసారు. తొలగింపు ఉత్తర్వులు తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆదేశించారు. డొనాల్డ్‌ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినతర్వాత పలు సంచలన నిర్ణయాలు ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. అమెరికాలో అనవసర ఖర్చులుతగ్గించేప్రణాలికలో ఫెడరల్ ఉద్యోగులను తొలగించాలని ట్రంప్ డోజ్‌శాఖకు సూచించారు. వివిధ శాఖల్లో ఉద్యోగులను తొలగించేందుకు ట్రంప్‌ప్రభుత్వం సిద్ధమైంది. మార్చి 13లోగా ప్రణాళికలు అందించాలని ఆదేశించారు. ఉద్యోగుల తొలగింపుతోపాటు ఉద్యోగ స్థానం కూడా పూర్తిగా తొలగించాలని అందులో తెలిపారు.

# కరెంటు కోతలతో రైతుల నిరసన, ఎస్‌ఇ సస్పెన్షన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** సక్రమంగా, నిరంతరం విద్యుత్ సరఫరా చేసే విషయమై దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పటిష్టమైన చర్యలు తీసుకున్నాయి. ఇందుకు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయినా కొందరు అధికారులు క్షేత్ర స్థాయిలో విద్యుత్ సరఫరా విషయమై నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు. ఇటువంటి వారిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఈ నేపధ్యంలో రాష్ట్రంలోని గద్వాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ తిరుపతిరావును సస్పెండ్ చేస్తూ దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండి ముసారఫ్ ఫరూకి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ధరూర్ మండలంలోని అల్వాలపాడు సబ్ స్టేషన్ వద్ద ఈ నెల 26వ తేదీ నాడు కరెంటు కోతలకు నిరసనగా రైతులు ఆందోళన చేశారు. జూరాల ప్రాజెక్టు నుంచి కాలువలకు నీళ్ల వదులుతున్నప్పటికీ కరెంటు కోతల కారణంగా మోటార్ల ద్వారా నీటిని పంటలకు సరఫరా చేయలేకపోతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉద్యమించారు.. కరెంటు కోతలతో సకాలంలో నీరందించక పంటలు ఎండిపోతున్నాయని, ఫలితంగా తాము తీవ్రంగా నష్టపోతున్నట్లు రైతులు ఈ సందర్భంగా అధికారుల తీరుపై విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అవాంతరాలు కలుగుతున్న విషయం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు తెలియడంతో దీనిపై సీరియస్ అయినట్లు సమాచారం.

# మోడీ సొమ్ములు అడిగామా?

>> గాణకు రావాలని కిషన్‌రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. కేంద్రం ప్రత్యేకంగా తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డు పడడం వల్లే తెలంగాణకి అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇన్ని సార్లు ముఖ్యమంత్రి వచ్చి అడుగుతోన్నా.. మీ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు మాత్రం తమను ఎందుకు అడగడం లేదని మోడీ కేబినెట్‌లోని మంత్రులు అంటున్నారని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కిషన్ రెడ్డి వల్లే రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు అనుమతి లభించడంలేదని అన్నారు. తాము ఢిల్లీకి వెళ్లి లిక్కర్ దందాలు చేయడం లేదని, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం వెళ్తున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతున్న విధానం చూస్తే తనకు నవ్వొస్తుందన్నారు. తాము అడుగుతోంది ప్రధాని మోడీ ఆస్తి కాదన్నారు. తాము కట్టిన పన్నుల నుంచి తమకు నిధులు ఇవ్వమని మాత్రమే అడుగుతున్నాని చెప్పారు. బిహార్, ఉత్తరప్రదేశ్‌కు ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకి ఇవ్వరా? అని మోదీ ప్రభుత్వాన్ని సిఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు. మూసీకి నిధుల ఇవ్వమంటే ఎందుకంత అసహనమంటూ బిజెపి నేతల వైఖరిపై సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మెట్రో ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వమంటే ఇవ్వడం లేదన్నారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డును కేంద్ర క్యాబినెట్ ఎజెండాలో ఎందుకు పెట్టడం లేదంటూ బిజెపి అగ్రనేతలను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కేంద్రం ప్రత్యేకంగా తెచ్చిన ప్రాజెక్టు ఒక్కటైనా తెలంగాణలో ఉందా? అని ప్రశ్నించారు. దమ్ముంటే ఎపిలో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేయండంటూ కేంద్రంలోని బిజెపి అగ్రనేతలకు సిఎం రేవంత్ సవాల్ విసిరారు. అలాగే బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు .. బిసి కేటగిరిలో ఉన్నాయని గుర్తు చేశారు. ఎన్నికల కోసం మంద కృష్ణను బిజెపి కౌగిలించుకుందన్నారు. అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ ఎందుకు చేయడం లేదంటూ బిజెపి నేతలను ప్రశ్నించారు. ఏ రాష్ట్రంపైనా ఒక భాషను బలవంతంగా రుద్దొద్దని, మన మాతృభాష తెలుగు పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని, ప్రభుత్వం అన్ని జీవోలను తెలుగులో కూడా ఇస్తోందని తెలిపారు. డీలిమిటేషన్ పేరిట దక్షిణాదికి అన్యాయం చేసేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, ఉత్తరాదిలో సీట్లు పెంచుకొని ఆ రాష్ట్రాల సీట్లతోనే అధికారంలోకి రావాలని ఆ పార్టీ చూస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నిర్మాణం ద్వారా బలమైన పునాదులు వేస్తామన్నారు. పేద వారికి కాంగ్రెస్ పార్టీ అందుబాటులో ఉండేలా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించామని చెప్పారు. కార్యకర్త మనసు ఎరిగిన నాయకురాలు మీనాక్షీ నటరాజన్ అని ఆయన తెలిపారు.

**కాంగ్రెస్ సక్సెస్ స్టోరీ అంతా ఇంతా కాదు**

అంతకు ముందు పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ సక్సెస్ స్టోరీ అంతా ఇంకా కాదని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు మనం విశ్రమించొద్దు అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దని చెప్పిన రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ప్రధాని అయితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన అనే అతి పెద్ద కార్యక్రమం నిర్వహించామని గుర్తు చేశారు. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ అని వెల్లడించారు. 20 సంవత్సరాలుగా ఆగిపోయిన కాస్మోటిక్ చార్జీలను కాంగ్రెస్ పెంచిందని, కాంగ్రెస్‌కు తక్కువ ఎక్కువ అనే తారతమ్యాలు లేవని తెలిపారు. నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పని చేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం కృషి చేసిన వారికే సముచిత స్థానం ఇస్తున్నామని, మండలం వారీగా, అసెంబ్లీ వారీగా ఫీడ్ బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి రెండు సంవత్సరాల వరకూ ఛైర్మన్ పదవులు ఇచ్చామని, ఎవరూ నిరుత్సాహానికి గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. మార్చి 10 కల్లా జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నివేదిన ఇవ్వాలని అన్నారు. అనుభవజ్ఞులైన ఇద్దరిని రాజ్యసభకు కాంగ్రెస్ నామినేట్ చేసిందని, పార్టీ కార్యకర్తల కోసం కొట్లాడిన ప్రతి ఒక్కరికీ అవకాశాలు ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ చేసే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు బహిరంగంగా తెలియజేయండని సూచించారు.

# బ్యాంకర్లది ముఖ్యపాత్ర

>> ఖర్చు చేయనట్టు తెలిపారు. మార్చి 2న వనపర్తిలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయం ఉపాధి పథకాలను ప్రారంభిస్తారన్నారు. ఇవి రాష్ట్ర జిడిపిని పెంచేందుకు ఉపయోగపడతాయని చెప్పారు. దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టినట్టు వివరించారు. 1000 మెగావాట్లు ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ కంపెనీలతో ఎంఒయూ కుదుర్చుకున్నామన్నారు. మహిళలను ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి. పెట్టుబడుల నిమిత్తం మహిళలకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. రాష్ట్రంలో పెట్టుబడుదారులరే నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, నాణ్యమైన నిరంతర విద్యుత్తు, శాంతిభద్రతలతో కూడిన మంచి వాతావరణం కల్పిస్తున్నామని వెల్లడించారు.

ప్రభుత్వ కృషి వల్ల దావోస్‌లో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని చెప్పడమే కాకుండా అందుకు రూ.52 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. రెండు, మూడు నెలల వ్యవధిలో రుణమాఫీ కింద రూ.22 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. భారతదేశ చరిత్రలో ఇది ఒక రికార్డుగా అభివర్ణించారు. ప్రభుత్వ నిర్ణయంతో రైతులతో పాటు, బ్యాంకర్లకు కూడా మేలు జరిగిందన్నారు.

అలాగే రైతు భరోసాకు ఇప్పటికే రూ.11,500 కోట్లు, బీమాకు రూ.1,500 కోట్లు, ఉచిత విద్యుత్తుకు సబ్సిడీగా రూ.11 వేల కోట్లు, సన్న ధాన్యం బోనస్ కింద రూ.1,800 కోట్లతో పాటు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్ర పథకాల కింద రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన స్వయం ఉపాధి పథకాలకు తిరిగి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరానికి సీఎం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.

# ఇంటర్ హాల్ టిక్కెట్లు

>> ఎక్కడ అనేది తెలుసుకోవడం సులభంగా మారనుంది. రాష్ట్రంలో ఈ నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. సుమారు 9.97 లక్షల మందికిపైగా విద్యార్థులు ఇంటర్ పరీక్షలకి హాజరు కానున్నారు. 4.88 లక్షల మంది మొదటి సంవత్సరం విద్యార్థులు.. 5.07 లక్షలమంది విద్యార్థులు సెకండియర్ విద్యా ర్థులు ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు. ఇకపై ఇంటర్ ప్రశ్నాపత్రలు ఎక్కడా లీకేజి కాకుండా ఉండేందుకు ఇంటర్ బోర్డు ఈ ప్రయో గాన్ని ఈ ఏడాది నుంచే ప్రారంభించింది. పేపర్ లీకేజితోపాటు విద్యార్థులకు పరీక్షా కేంద్రాలు తెలుసుకోవడం కూడా ఈజీ కావడంతో .. ఇకపై ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ఇంటర్ పరీక్షలు ఈ నెల 5 నుంచి ప్రారంభమై 25తో ముగియనుండగా.. ఎస్ఎస్‌సీ పరీక్షలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేప థ్యంలో 10వ తరగతి విద్యార్థులకు జారీ చేసే హాల్ టికెట్లపై కూడా క్యూఆర్ కోడ్‌తో జారీ చేయనున్నారు. దీంతో అటు టెన్త్ విద్యార్థులకు సైతం పరీక్షా కేంద్రాలను తెలుసుకోవడం సులభతరం కావడమే కాకుండా.. అక్కడ కూడా ప్రశ్నాపత్రాలు లీకేజీ కావడాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.



శుక్రవారం మంచు చరియలు విరిగి పడిన ఉత్తరాఖండ్‌లోని మానా ప్రాంతంలో సహాయ కార్యక్రమాలు జరుగుతున్న దృశ్యం

# 2న రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి దన్‌ఖడ్ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి28:** తెలంగాణలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పర్యటించనున్నారు. మార్చి 2న రాష్ట్రానికి రానున్న నేపథ్యంలోనే అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శుక్రవారం ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపరాష్ట్రపతి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐటీ హైదరాబాద్)ను సందర్శిస్తారని, అక్కడ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో సంభాషిస్తారని సీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరై అదే రోజు న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్తారని వెల్లడించారు. ఇందుకు అన్ని విభాగాల మధ్య సమన్వయంతో పనిచేయాలని, కమ్యూనికేషన్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. దీని కోసం భద్రతా ఏర్పాట్లు, శాంతి భద్రతలు, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లుచేయాలని తెలంగాణ పోలీసు శాఖకు సూచించారు. ఉపరాష్ట్రపతి సందర్శించే అన్ని ప్రదేశాల్లో అర్హత కలిగిన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని రాష్ట్ర వైద్య, విద్యుత్ శాఖ అధికారులకు సీఎస్ శాంతికుమారి సూచించారు.

# యువత కీలకం

>> హైదరాబాద్ బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలని వేదిక ద్వారా కేంద్రాన్ని కోరారు..తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని, రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు మేము ప్రయత్నిస్తామని చెప్పారు.

# నా బ్యాగ్‌లు మోయకండి

>> ప్రతి గ్రామానికి వెళ్లి 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు. ఈ విషయంలో పిసిసి ఒక పకడ్బందీగా క్యాలెండర్ సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

**రైలులో హైదరాబాద్‌కు వచ్చిన మీనాక్షి నటరాజన్**

హంగు ఆర్భాటాలకు మీనాక్షి నటరాజన్ దూరం. పార్టీ నియమావళినే ఆమెకు పరమావధి. తన రాక సందర్భంగా నాయకులు ఎవరూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి స్వాగతం పలకొద్దని పార్టీ శ్రేణులకు ఆమె ఆదేశాలు ఇచ్చారు. ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ కోర్ టీమ్‌లో సభ్యురాలు. గాంధీ కుటుంబానికి మరింత విశ్వసనీయురాలు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీపరంగా కాని, ప్రభుత్వ పరంగా కానీ నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను చక్కబెట్టేందుకు మీనాక్షి నటరాజన్‌కు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యతలను అధిష్ఠానం అప్పగించినట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, చాలా సింపుల్‌గానే ఆమె హైదరాబాద్‌కు చేరుకున్నారు. రైలులో కాచిగూడకు చేరుకున్న ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ శాలువా కప్పి స్వాగతం పలికారు. ఫోన్ చేస్తే కార్యకర్తలతో సైతం తాను మాట్లాడతానని ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. ఫ్లెక్సీ, ఫోటోలు పెడితే ఎన్నికల్లో నాయకులు గెలవరని.. ప్రజల్లో ఉంటేనే గెలుస్తారని తెలిపారు. మనం ఎలాంటి ప్రచారాలు లేకున్నా గతంలో స్వాతంత్ర్య పోరాటంలో గెలిచామని గుర్తు చేశారు. తన కోసం రైల్వే స్టేషన్లకు రావద్దంటూ పార్టీ నేతలకు ఈ సందర్భంగా సూచించారు. అలాగే తన బ్యాగులు సైతం ఎవరూ మోయవద్దన్నారు. తనకు బలం లేకపోతే... మీ సహాయం అడుగుతానని ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలిపారు. మీ ఆత్మగౌరవాన్ని ఎక్కడ తక్కువ చేసుకోవద్దని.. మీ పని మీరు చేసుకోండంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 01-03-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల విదియ రా.12.10
పూర్వాభాద్ర ఉ.11.22
వర్జ్యం ఉ.8.00-9.27
దు.ఉ.6.35-8.10
శుభసమయం : ఉ.8.15-8.40, సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**వృషభం:** అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మిథునం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఇంటా బయట అనుకూలం.

**కర్కాటకం :** పనులలో అవరోధాలు ఏర్పడి చికాకులు పెడతాయి. వాహన సౌఖ్యం, శుభవార్తలు వింటారు.

**సింహం:** ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కన్య :** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. పుణ్యక్షేత్రాల సందర్శం చేసుకొంటారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు.

**వృశ్చికం:** సోదరుల నుండి ధనలాభం పొందుతారు. ప్రయాణాలు లాభసాటిగా సాసతాయి.

**ధనుస్సు:** సంఘంలో గౌరవం పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ధన, వస్తులాభాలు పొందులూరు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** సోదరులతో ఏర్పడిన వివాదాలు నిదానంగా పరిష్కరించు కొంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. నూతన పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అవి మృతదేహాలేనా?

>> రోజులు గడిచింది. ఈరోజు రెస్క్యూ ఆపరేషన్‌లో కీలక పురోగతి కనిపించింది. టన్నెల్ లోపలికి వెళ్లేందుకు చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమవ్వడంతో శుక్రవారం జిపిఆర్ స్కానింగ్ పరికరాన్ని పంపారు. ఈ పరికరం ద్వారా బురద లోపల ఉన్న శకలాలను సైతం గుర్తించవచ్చు. జిపిఆర్ పరికరం ద్వారా టన్నెల్ ప్రమాద ప్రాంతాలకు అత్యంత చేరువలో బురదలోపల మూడుమీటర్ల లోతులో ఉన్నా ఐదు ప్రాంతాల్లో కొన్ని శకలాలు గుర్తించినట్లు తెలిసింది. ఆ శకలాలు కార్మికుల మృతదేహాలుగా మొదట ప్రచారం జరిగింది. సోషల్ మీడియాలోనూ వార్తలు వచ్చాయి. నాగర్‌కర్నూల్ కలెక్టర్ స్పందిస్తూ తప్పుడు వార్తలను నమ్మొద్దంటూ ప్రకటన వెలవరించారు.

ఈనెల 22న(శనివారం) ప్రమాదం జరిగిన నాటి నుంచే ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. అయితే సొరంగంలోని పరిస్థితులు ఏమాత్రం అనుకూలంగా లేకపోవటంతో..దాదాపు 12కుపైగా విభాగాలను రంగంలోకి దింపాల్సి వచ్చింది. గ్యాస్ కట్టర్‌తో టన్నెల్ బోరింగ్ మెషీన్ శిథిలాల తొలగింపు చర్యలు చేపట్టారు. బురద, మట్టిని లోకో ట్రైన్ డబ్బాల్లో నింపి.. బయటకు పంపిస్తూ వచ్చారు. భారీ మోటార్లతో టన్నెల్ నుంచి సీపేజ్ వాటర్ పంపింగ్ చేశారు. టిబిఎం శిథిలాలను తొలగించేందుకు రైల్వే శాఖ కూడా రంగంలోకి దిగింది. ప్రత్యేక నిపుణులతో రెండు బృందాలను నియమించింది. దీంతో అక్కడికి చేరుకున్న బృందాలు.. ఎస్ఎల్‌బిసి సొరంగంలో సహాయ చర్యలు చేపట్టాయి. అయితే సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికుల కోసం అత్యాధునిక పరికరాలతో గాలింపు చర్యలు చేపట్టగా.. ఇవాళ కార్మికుల ఆచూకీ లభ్యమైనట్లు తెలిసింది. ఇందులో ఐఐటి మద్రాస్‌కు చెందిన నిపుణులు పాత్ర కీలకంగా ఉన్నట్లు సమాచారం.

**తప్పుడు సమాచారం నమ్మొద్దు : కలెక్టర్ బదావత్ సంతోష్**

ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంపై వైరల్ అవుతున్న సమాచారం తప్పుడు సమాచారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ స్పష్టం చేశారు. మెత్తని భాగాలను గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ టెక్నాలజీ ద్వారా గుర్తించినట్లు తెలిపారు. బోరింగ్ మిషన్ ముందు భాగం, దెబ్బతిన్న భాగంలో ఐదు మెత్తని భాగాలను రెస్క్యూ సిబ్బంది గుర్తించారు. దీంతో చిక్కుకుపోయిన వారు అక్కడే ఉన్నట్టుగా సహాయక సిబ్బంది భావిస్తున్నారు. అయితే ఆ మెత్తని భాగాలు ఉన్నచోట తవ్వకాలను జరపనున్నారు. అవి మానవదేహాలా కాదా అన్నది కూడా ఇంకా తెలియాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. సహాయక చర్యలు



రెస్క్యూ అధికారులతో పరిస్థితిని పరిశీలిస్తున్న కలెక్టర్

కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచుకుంటూ వీలైనంత త్వరగా కన్వేయర్ బెల్ట్‌ను ఉపయోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. బురదను తీసి వేసేందుకు కావాల్సిన ఎస్కావేటర్లను సిద్ధం చేసినట్లు వివరించారు. ప్రత్యేక కెమేరాలు, సెన్సార్ల ద్వారా లోపలి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అయితే ఈ ఘటనలో గల్లంతైనవారు అందరూ మృతి చెందినట్లు మరికొన్ని గంటల్లో ప్రకటన వచ్చే అవకాశం ఉందని కూడా చెబుతున్నారు.

**మరో రెండు రోజులు..**

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో చిక్కుకున్న వారికి సంబంధించి సమాచారం రావాలంటే మరో రెండు రోజుల సమయం పడుతుందని సింగరేణి సిఎండి బలరాం తెలిపారు. ఎన్జిఆర్ఐ ద్వారా తీసిన స్కాన్ పిక్చర్ సాధారణంగా కొన్ని ప్రాంతాలను దరిదాపుగా గుర్తించారు. కానీ కచ్చితత్వం కోసం మరోసారి రాడార్ పిక్చర్స్ కావాలని కోరామని పేర్కొన్నారు. అవి వచ్చాకే ఆచూకీ లభించని వారిని గుర్తించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే రెండు ముక్కలుగా టన్నెల్ బోరింగ్ మెషిన్ అప్పటివరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంటుందన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ రెండు ముక్కలైంది. 13.6 కిలోమీటర్ల వద్ద ఒక ముక్క, 13.9 కిలోమీటర్ల తర్వాత మరో ముక్క పడ్డట్టు గుర్తించామన్నారు. ఈ ప్రమాద ఘటనలో సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మందిని గుర్తించడానికి ఎన్డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, రాట్ హోల్ మైనర్స్, బీఆర్వో, నేవీ ,ఆర్మీ, సింగరేణి, హైడ్రా, మార్కోస్ ఇలా ఎన్నో బృందాలు శతవిధాల ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి.

# ఇన్వెస్టర్ల సంపద లాస్

>> మెక్సికోలపై సుంకాలు విధిస్తామని, యూరోపియన్ యూనియన్‌పైనా సుంకాలుంటాయన్న ట్రంప్‌ప్రకటనలతో ఇన్వెస్టర్లు ఈక్విటీ మార్కెట్లలో ఒక్కరోజే సుమారు రూ.10 లక్షలకోట్లునష్టపోయారు. కేవలం అంత ర్జాతీయ ప్రతికూలా అంశాలే సెన్సెక్స్ నిఫ్టీలపై ప్రభావంచూపించాయి. మార్కెట్‌చివరి రోజున శుక్రవారం సైతం దేశీయ స్టాక్ మారెనకట్‌లో భారీ మొత్తంతో సంపద ఆవిరి అయింది. సోమవారనుంచి శుక్రవారం వరకూ కూడా స్టాక్ మార్కెట్లు వరుసనష్టాలతోనే కొట్టుమిట్టాడాయి. ఒక్క వారంరోజుల్లోనే ఇన్వెస్టర్ల సంపద సుమారు రూ.30 లక్షలకోట్లకుపైగా నష్టపోయినట్లు ఆర్థిక రంగ నిపుణులు చెపుతున్నారు. 400 పాయింట్ల నెగిటివ్ లుక్‌తోప్రారంభం అయిన సెన్సెక్స్ 73,141 వద్దకనిష్టానికి పడిపోయి చివరకు 1414 పాయింట్లులేక 1.9శాతం నష్టంతో 73,198 పాయింట్లవద్దట్రేడింగ్ నిలిపివేసింది.

# భారీ అగ్నిప్రమాదం

>> ఎగిసి పడ్డాయి. ఇంటిలోని పై అంతస్థులో ఉన్న వారు కిందికి రాకుండా మంటలు, దట్టమైన పొగలు అలుముకున్నాయి. దీంతో ఇంట్లోని వారు బెడ్‌రూం గది తలుపులు మూసుకొని ఇంట్లోనే ఉండిపోయారు. పొగ కారణంగా ఊపిరి ఆడకపోవడంతో సిజిరా ఖాతున్(7), జమీలా ఖాతున్(70), షహానా ఖాతున్(40)లు ఇంట్లో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఫైర్ సిబ్బంది ఇంటి తలుపులు పగులగొట్టి వారి ముగ్గురిని స్ట్రెచర్ సహాయంతో కిందకు తీసుకు వచ్చి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. గోల్కొండ ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ వీరి ముగ్గురిని తీసుకెళ్లింది. అక్కడ వైద్యులు పరిశీలించి ముగ్గరూ మృతి చెందినట్లు స్పష్టం చేశారు. మృతులంతా ఒకే కుటుంబానికి ఎందిన వారని పోలీసులు తెలిపారు. మంటల తీవ్రత పెరుగడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు భవనం పైనుంచి ఇద్దరు వ్యక్తులు కిందకు దూకారు. వీరిలో ఒకరికి కాలు విరిగింది. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిద్దరిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ అగ్ని ప్రమాదంలో మూడు సిలిండర్లు కూడా పేలడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగిందని అధికారులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి వివరించారు. మృతులు, తీవ్రంగా గాయపడ్డ వారంతా ఒకే కుటుంభానికి చెందిన వారు కావడంతో మిగితా కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధిస్తున్నారు.



## FORM - IV
**(See Rule 8)**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | AGA Publications Limited<br>396, Lower Tank Bund<br>HYDERABAD - 500 080. |
| 2. Periodicity of its publication | : | Daily |
| 3. Printer's Name | : | Dr.Gireesh Sanghi |
| Nationality | : | Indian |
| Address | : | 396, Lower Tank Bund<br>Hyderabad - 500 080. |
| 4. Publisher's Name | : | Dr.Gireesh Sanghi |
| Nationality | : | Indian |
| Address | : | 396,Lower Tank Bund<br>Hyderabad - 500 080. |
| 5. Editor's Name | : | Sai Baba Damerla |
| Nationality | : | Indian |
| Address | : | 396,Lower Tank Bund<br>Hyderabad - 500 080. |
| 6. Names & Addresses of individuals, who own the Newspaper & Partners or Shareholders holding more than 1% of the total capital. | : | AGA PUBLICATIONS LIMITED<br>396,Lower Tank Bund<br>Hyderabad - 500 080.<br>i) Dr. Giresh Kumar Sanghi<br>1-144, Omar Khan Diara,<br>Sanghinagar, Hayathnagar(M)<br>R.R.Dist - 501 511, Telangana.<br>ii) Smt. Alka Sanghi,<br>1-143, Sanghinagar,<br>R.R.Dist-501 511, Telangana<br>iii) Gaurav Sanghi,<br>Omar Khan Diara, Sanghinagar,<br>Koheda, R.R.Dist, Hyd-501 511,<br>Telangana<br>iv) Aashish Sanghi,<br>Omer Khan Diara, Sanghinagar,<br>Koheda, R.R.Dist, Hyd-501 511,<br>Telangana |

I, Dr. Gireesh Sanghi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Dr. GIREESH SANGHI
(Signature of Publisher)

Date: 01.03.2025




# నేపాల్‌లో భూకంపం

## భారత్, చైనా, టిబెట్‌లపైనా ప్రభావం

**ఖాట్మండు, ఫిబ్రవరి 28:** హిమాలయదేశం నేపాల్‌లోభూకంపం సంభవించింది. శుక్రవారం తెల్లవారుఝామున సింధుపల్‌చోక్ జిల్లాలోని భైరవకుండ వద్ద భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై6.1గానమోదయింది. భైరవ కుండ సమీపంలోనే భూకంప కేంద్రం ఉన్నటులన అధికారులు వెల్లడించారు. ప్రజలు భయంతో ఇళ్లనుంచి బయటకు పరుగులుతీసారు. భూకంపం కారణంగా ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. దుగుంగడిభీర్‌లో కొండచరియలు విరిగిపడ్డాయని అయితే ఆప్రదేశంలో నివాసాలు లేవని చెప్పారు. భారత్‌తోపాటుచైనా, టిబెట్ సరిహద్దుల్లోకూడా భూమి స్వల్పంగా కంపించిందని చెప్పారు. నేపాల్ భూకంప ప్రభావంతో ఉత్తరభారత దేశంలోని పలు ప్రాంతాల్లోప్రకంపనలుచోటుచేసుకున్నాయి. బీహార్ రాజధాని పాట్నాతోపాటు పశ్చిమబెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. దీనితోప్రజలు భయాందోళనలతో ఇళ్లనుంచి బయటకు పరుగులుతీసారు. కాగా పాట్నాలో భూకంపానికి సంబందించి పలు విడియోలను పలువురు సోషల్‌మీడియా ప్రతినిధులు పోస్టుచేసారు. 35 సెకన్లపాటు భూమికంపించిందని, దీనితో ఇళ్లల్లో ఫ్యాన్లు,వ స్తువులు ఊగిపోయాయని తెలిపారు. ఈ ఏడాదిజనవరిలో టిబెట్‌లో వరుసగా ఆరుసార్లుభూకంపంసంభవించింది. ఇందులో 7.1తీవ్రత నమోదుకాగా 125 మందికిపైగా మరణించారు.

## మాజీమంత్రి హరీశ్‌రావుపై మరో కేసు నమోదు

హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ చేసిన ఫిర్యాదుపై మాజీ మంత్రి హరీష్ రావుపై సైబరాబాద్ కమిషనరేట్‌లో మరో కేసు నమోద య్యింది. ఇప్పటికే పంజాగు ట్ట పోలీసు స్టేషన్‌లో హరీష్ రావుతో పాటు మరో ముగ్గురు వ్యక్తులపై ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదవడం తెలిసిందే. ఈ కేసులో టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును కూడా నిందితుడుగా చేర్చారు. ఈ కేసు విచారణపై హైకోర్టు స్టే విధించింది. ఇదే కేసుకు సంబంధించి అరెస్టయిన సంతోష్ కుమార్, రాములు, వంశీలకు బెయిల్ లభించింది. కాగా పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదిదారుడుగా వున్న చక్రధర్ గౌడ్ తాజాగా బాచుపల్లి పోలీసు స్టేషన్‌లో హరీష్ రావు సహా సంతోష్ కుమార్, రాములు, వంశీల వల్ల తనకు ప్రాణ భయం వుందని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు హరీశ్‌రావుపై 351 (2), ఆర్ డబ్ల్యు 3 (5) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. హరీశ్‌రావుతో పాటు సంతోష్‌కుమార్, రాములు, వంశీలపైనా కేసు నమోదయ్యింది. ఎఫ్ఐఆర్‌లో హరీశ్‌రావును రెండో నిందితుడుగా పేర్కొన్నారు.

## టాలీవుడ్ నిర్మాత కేదార్ మృతిపై వీడని సస్పెన్స్

### మృతదేహం అప్పగింతపై కొరవడిన స్పష్టత

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** దుబాయ్‌లో ఐదు రోజుల క్రితం తన ఫ్లాట్‌లో అనుమానా స్పదస్థితిలో చనిపోయిన టాలీవుడ్ నిర్మాత, రాడిసన్ హోటల్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసులో నిందితుడు కేదార్ సెలగంశెట్టి వ్యవ హారంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే వుంది. గుండెపోటుతో కేదార్ చనిపోయినట్లు ప్రాథమి కంగా నిర్ధారణ అయినట్లు వార్తలు వచ్చినా ఈ విషయంపై దుబాయ్ పోలీసులు ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవ డంతోపాటు ఆయన మృతదేహాన్ని కుటుం బీకులకు అప్పగించే విషయంలో ఎమీ వెల్లడించ లేదు. కేడార్ మృతదేహానికి పోస్టు మార్టం పూర్తయినా దీని తాలూకు నివేదిక ఇప్పటివరకు వెలుగు చూడ లేదు. ఇందులో ఏముందనేది అక్కడి పోలీసులు కానీ వైద్యులు కానీ బహిరంగ పరచలేదు. సింథటిక్ డ్రగ్స్ అలవాటు వున్న కేదార్ మోతాదుకు మించి వాడడంతో గు ండెపై ప్రభావం పడి చనిపోయినట్లు నిర్ధారణ కానీ వార్తలు వచ్చాయి. ఇదే సమయంలో పలువురు బడా నిర్మాతలకు, పది మంది ఎంఎల్ఎలకు కేడార్ బినామీగా వు న్నట్లు వార్తలు వస్తున్నాయి. కేదార్‌కు వీరంతా వంద కోట్ల రూపాయలకు పైగా వ్యాపార నిమిత్తం ఇచ్చినట్లు చెబుతున్నారు. ఈ అంశం ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇందులో నిజం ఎంత మేరకు వుందనేది తెలియడం లేదు. దుబాయ్‌లో కేదార్ తన ఫ్లాట్‌లో చనిపోయిన సమయంలో ఒక మాజీ ఎం ఎల్ఎ ఆయన వెంట వున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై ఆయనను దుబాయ్ పోలీసులు ఆరు గంటల పాటు విచారించి భారత్‌కు పంపించి వేశారని చెబుతున్నా రు. రాడిసన్ పబ్‌లో డ్రగ్స్ కేసులో పట్టుబడిన తరువాత కేదార్ తన వ్యాపారాన్ని ఇతర రాష్ట్రాలకు విస్తరించినట్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే దుబాయ్‌లోనూ ఆ యన వ్యాపారం చేస్తున్నట్లు, ఇందులో ఆయన సన్నిహితులుగా వున్న రాజకీయ నాయకులు, సినీ నిర్మాతలు పెట్టుబడులుగా పెట్టినట్లు చెబుతున్నారు. కాగా కేదర్ మ రణంపై ఒకటి రెండు రోజుల్లో దుబాయ్ పోలీసులు అధికారిక ప్రకటన విడుదల చేసే వీలుంది. ఇదే సమయంలో ఆయన మృతదేహాన్ని కుటుం బీకులకు అప్పగించే వీలుంది.

**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-II)**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001.**

**O.A. No. 474 OF 2024**

BANK OF MAHARASHTRA ...Applicant
AND
BMR HOUSING PVT LTD AND OTHERS ...Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **BMR Housing Pvt Ltd.**, Rep by **B.Kamalakar Reddy**, O/o. Flat No. 201, Chaitanya Chambers, Chaitanpuri, Hyderabad-500060.TG. Ph. No.040-66811188, mail.id. info@bmrhousing.com
2. **Mr. B.Kamalakar Reddy**, S/o. Not Known to Applicant, Aged: Major, R/o. Flat No. 201, Chaitanya Chambers, Chaitanpuri, Hyderabad-500060, T.G. Ph. No. 9246119928, mail.id. info@bmrhousing.com
3. **Mr. B.Mohan Reddy**, S/o. Not Known to Applicant, Aged: Major, R/o. Flat No.201, Chaitanya Chambers, Chaitanpuri, Hyderabad-500060, T.G. Ph. No.9246119928, mail id. info@bmrhousing.com ...Defendants

Please take the summons in the above **O.A.No. 474 OF 2024** filed by the Applicant for Recovery of money of **Rs.74,88,594.97** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu Daily, newspaper and posted the matter to 15.04.2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **15.04.2025 at 10.30 am** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default, the Application will be heard and determined in your absence **27th Day of February 2025.**
(By order of the Court)
Sd/- Registrar, Debts Recovery Tribunal-II, Hyderabad.

## అంతర్జాతీయ మహిళా సదస్సులో మంత్రి కొండా సురేఖ

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వం మహిళా సాధికారతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఉమెన్ ఎంపవర్‌మెంటుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం హైదరాబాదులో ఉమెన్స్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్ అండ్ బి2బి ఎక్స్‌పో 2025లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చారి త్రక నాయకురాలు రాణిరుద్రమదేవి నుంచి మొదలుకొని నేటి వ్యాపారవేత్తల వరకు మహిళలు సమాజానికి వెన్నెముకగా ఉన్నారని పేర్కొన్నారు. వారి సాధికా రత సామాజిక పురోగతి మాత్రమే కాదని, ఆర్థికవృద్ధికి కీలకమని వివరించారు. మహిళా సాధికారత కోసం సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను మంత్రి వివరించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఐదేళ్లలో లక్ష మంది మహిళా కోటీశ్వరులను తయారుచేయడానికి ప్రభుత్వ చేయూత ఇస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, నైపుణ్యాభివృద్ధి అందజేస్తున్నట్టు వెల్లడించారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రం ఆధ్వర్యంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌ల కోసం మొదటి ఇన్‌క్యూబేటర్ వి హబ్ ను ఏర్పాటు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. టీ ఐడీఈఏ, మహిళల నేతృత్వంలోని వ్యాపారాలకు ప్రత్యేక ప్రోత్సాహాలు అందిస్తున్నట్టు తెలిపారు. పాడి, వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్ వంటి రంగాలకు మద్దతిస్తున్నట్టు చెప్పారు. ఐటీ, సౌరశక్తి, లాజిస్టిక్స్ వంటి రంగాలలో మహి ళలను ప్రోత్సహిస్తున్నామన్నారు. 'దేశవ్యాప్తంగా మహిళా ఎంట్రప్రెన్యూ ర్లకు సీఓడబ్ల్యూఈ మార్గదర్శకత్వం, ఇంకా మద్దతు అందిస్తుండడం అభినందనీ యమన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్రను బలపరిచేందుకు, ఇంకా వారు రాష్ట్ర ఆర్థిక పురోగతికి నాయకత్వం వహించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంద'ని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# ఘనంగా పోలీసు జాగిలాల పాసింగ్‌ఔట్ పెరేడ్



పోలీసు జాగిలాల పాసింగ్‌ఔట్ పెరేడ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న నిఘా విభాగం డిజి శివధర్‌రెడ్డి, చిత్రంలో డిఐజి తప్సీర్ ఇక్బాల్ కూడా ఉన్నారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో ఎంతో కీలకంగా వున్న జాగిలాల విభాగంలో దాదాపు ఏడాది పాటు శిక్షణ పొందిన జాగిలాల పాసింగ్ అ వుట్ పరేడ్ శుక్రవారం ఘనంగా జరిగింది. శివార్లలోని మొయినాబాద్ లోని సమీకృత ఇంటెలిజెన్స్ శిక్షణా అకాడమిలో జరిగిన ఈ పాసింగ్ అవుట్ పరేడ్ 24వది కా వడం గమనార్హం. నిఘా విభాగం డిజి శివధర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో జాగి లాలది ఎంతో కీలకపాత్రగా వుందని అన్నారు. కేసుల విచారణ, మాదకద్రవ్యాల గు ర్తింపు, స్మగర్ల పట్టివేత తదితర అంశా లలో జాగి లాలు పోలీసులకు ఎంతగానో సహా యం చేస్తున్నాయని ఆయన కొని యాడారు. ఈ బ్యా చ్‌లో జాగిలాలు శిక్ష ణ పూర్తి చేసుకోగా 101 మంది శిక్షకులు ఆయా రాష్ట్రాలు పారా మిలటరీ విభాగాల నుంచి శిక్షణ పొందారని శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో తెలంగాణతో పాటు బిహార్, గోవ, త్రిపుర, సిఐఎస్ఎఫ్, ఆర్‌జిఐఎ, విజయవాడ, సికింద్రాబాద్‌లకు చెందిన ఆర్‌పి ఎఫ్ విభాగాలకు చెందిన జాగిలాలు, శిక్షకులు వున్నారని ఆయన తెలిపారు. శిక్షణ పొందిన జాగిలాలలో 36 లాబ్రాడర్ రిట్రీవర్స్, ఎనిమిది జర్మన్ షఫెర్డ్స్, 28 బె ల్జియం మాల్నీవోస్ వున్నాయని ఆయన తెలిపారు. ఈ ఏడాది రాంచిలో జరిగిన అఖిల భారత 68వ జాగిలాల పోలీస్ డ్యూటీ మీట్‌లో తెలంగాణకు ఆరు బంగారు పతకాలు, నాలుగు రజత, ఎనిమిది కాంస్య పతకాలు రావడంతో చాంఫియన్ షిప్ ట్రోఫి అందిందని శివధర్ రెడ్డి తెలిపారు. 2004 నుంచి ఇప్పటి వరకు 22 బ్యా చ్‌లకు చెందిన 843 జాగిలాలతో పాటు 1205 మంది శిక్షకులు ఇక్కడ శిక్షణ పొంది దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలతో పాటు పారా మిలటరీ బల గాలలో సహాయకారులుగా వుండడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇప్పు డు జరుగుతున్నది 24వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్ అని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు చెందిన జాగిలాలు ఇక్కడ శిక్షణ పొందుతుండడం రాష్ట్ర పోలీసు శాఖకు గర్వకారణమని ఆయన తెలిపారు. జాగిలాలు పోలీసులకు ఎంతో నమ్మకంగా వుంటూ తమ ప్రాణాలకు తెగించి మరీ విధులు నిర్వర్తిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిఘా విభాగం డిఐజి తప్సీర్ ఇక్బాల్ తదితరు లు పాల్గొన్నారు. అంతకు ముందు పోలీసు జాగిలాలు పాసింగ్ అవుట్ పరేడ్ ఆ హుతులను అలరించింది. జాగిలా లు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. దీంతో పా టు అసాంఘీక శక్తుల నుంచి వచ్చే డ్రోన్లను కూల్చి వేసేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన గరుడ పక్షి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. త్వరలో నాలుగు గరుడ పక్షులు పో లీసు విభాగంలో సేవలందించనున్నాయి.

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం
(నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ)
చైర్‌పర్సన్ మరియు ముగ్గురు పూర్తి-కాల సభ్యుల యొక్క నియామకం

భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల యొక్క మంత్రిత్వ శాఖ నిర్దేశిత నమూనాలోని దరఖాస్తు, అన్ని విధాలా సక్రమంగా పూర్తి చేసిన వాటి స్వీకరణకు చివరి తేదీని 21వ మార్చి, 2025 (సా.05:30 గం.) వరకు పొడిగించిందని ప్రకటనలో ఇందుమూలముగా తెలియజేస్తోంది.
CBC 07101/11/0020/2425

**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
(A Government Company)
Regd. Office: Kothagudem- 507101, Telangana
**E-PROCUREMENT TENDER NOTICE**
Tenders have been published for the following Services / Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in - or - https://scclmines.com
**NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).**
**EST24O0145**- Procurement of Man hole covers for HP Heaters at STPP, Jaipur, Mancherial, Telangana -15.03.2025 -12.01 PM. GM (E&M), STPP
**NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.**
**CRP/CVL/SRP/TN-92/2024-25, Dt.24.02.2025** - Construction of Computer Lab Building at SC Polytechnic College in Srirampur Area, Mancherial Dist, Telangana State - Rs. 67,32,856/- - 11.03.2025 - 04.30 PM.
**CRP/CVL/MNG/TN-93/2024-25, dt.25.02.2025** - Laying of Cement Concrete Pavement, RCC drains and Construction of 50 hours maintenance platform at New Base, Workshop at PKOC-II extension project, Manuguru Area, Bhadradri Kothagudem Dist, Telangana State - Rs. 4,84,54,939/- -12.03.2025 -04.30 PM.
**CRP/CVL/KGM/TN-94/2024-25, Date.26.02.2025** - Construction of RCC drain along main road from BP Petrol bunk to Nursing college, Ambedkar Nagar colony, Kistaram village, Sathupalli, Khammam District, Telangana state - Rs. 75,08,894/- -13.03.2025 - 04.30 PM. GM (Civil)
**RG-III/CVL/ET-83/24-25** - Repair to material stocking shed at CHP OCP-I,RG-III Area, Godavarikhani, Peddapalli (Dist), Telangana (State) - 11.03.2025 - 04.30 PM. Dy GM (Civil)/RG-III
PR/2025/ADVT/STPP/CVL/RG-III/18
DIPR.NO. 10741-PP/CL/ADVT/1/2024-25, DT: 28.02.2025

# ఆన్‌లైన్‌లో బాలల లైంగిక దోపిడీపై కొరడా

### రెండు నెలల్లో 71 ఎఫ్ఐఆర్‌లు జారీ

### 47 మంది అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బాలలపై జరిగే లైంగిక దాడులు, వేధింపుల నివా రణకు కృషి చేస్తున్న మహిళా భద్రతా విభాగం, సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఈ యేడాది మొదటి రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో లైంగిక దోపిడీ, దుర్వినియోగ వస్తువుల ప్రచారంపై కొరడా ఝుళిపించారు. ఈ యేడాది జనవరి, ఫిబ్రవరి నెల ల్లో ఇప్పటి వరకు దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 71 ఎఫ్ఐఆర్‌లు నమోదవగా 47 మంది నేరగాళ్లను అరెస్టు చేసినట్లు సైబర్ సెక్యూ రిటీ బ్యూరో డిజి శిఖాగోయల్ శుక్రవారం మీడి యాకు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో బాలలపై లైంగిక దోపి డీ, దుర్వినియోగ వస్తువుల ప్రచారం (సిఎస్ ఈఎఎం) విభాగానికి సెబర్ సెక్యూరిటీ బ్యూరో నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోంది. జాతీయ సైబర్‌క్రైం పోర్టల్ నుంచి అందే ఫిర్యా దులు, సమాచారం ఆధారంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో రాష్ట్రంలోని అనుమానిత ప్రాంతాలలో సోదాలు, దాడులు నిర్వహించి ఆన్‌లైన్‌లో బాల లపై లైంగిక దోపిడి, దుర్వినియోగ వస్తువుల ప్రచారంచేసే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు దీనికి కారకులైన వారిని అరెస్టు చేస్తుంది. 2024లో 7,247 ఫిర్యాదుల ఆధారంగా 30 ఎఫ్ఐఆర్‌లు జారీకాగా 41 మంది అరెస్టయ్యారు. ప్రజలు పోలీ సులకు సమాచారమదించాలని ఆమె కోరారు.

**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం, #3-6-666, బర్కాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం,
ఫోన్ 040-29701389, మొబైల్: 8885002445
NFL A Navratna Company
**టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)**
**హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ల నియామకం కొరకు**
M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), అత్యంత ప్రధానమైన ఒక CPSU, తెలంగాణ రాష్ట్రం యొక్క వరంగల్, పెద్దపల్లి, మంచిర్యాల, కామారెడ్డి, ఆదిలాబాద్, జగిత్యాల, గద్వాల్ రేక్ పాయింట్స్ వద్ద 2 సంవత్సరాల యొక్క కాలానికి, NFL ఎరువుల కొరకు రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ నియామకానికి NFL ఉద్దేశిస్తోంది. టెండర్ వివరాలను వెబ్‌సైట్ www.nationalfertilizers.com మరియు URL https://gem.gov.in/ నుండి వీక్షించవచ్చును మరియు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును. టెండర్ కొరకు దరఖాస్తు చేయడానికి చివరి తేదీ: **24.03.2025.**
ఇ-టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. టెండర్‌కు సవరణ / చేర్పు ఏవైనా పై వెబ్‌సైట్స్‌పై మాత్రమే ప్రదర్శింపబడతాయి.
జోనల్ మేనేజర్

## ట్రాక్టర్ ప్రమాదంలో ఇద్దరు గిరిజనులు మృతి

**చర్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** చర్ల మండల కేంద్రంలోని గుంపెనగూడెం గ్రామంలో శుక్రవారం తెల్లవారిఝామున జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఓ అదివాసీ గిరిజనుడు మృతిచెందగా మరోకరికి తీవ్రగాయాలైయ్యాయి. ఈ ఘటనకు సంభందించి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..గుంపెన గూడెం గ్రామంలో ఓ వ్యక్తి నూతనంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. ఈ క్రమంలో పునాదిలో ఇసుక తోలేందుకు ఓ ట్రాక్టర్ యజమానికి ఇసుక నింపేందుకు ఒప్పందం కుదుర్చున్నట్లు తెలిసింది. అయితే వ్యవసాయ సీజన్ కావడంతో పనుల కోసం ఈ ప్రాంతానికి వలస వచ్చిన ఐదుగురు ఆదివాసీలు అట్టి ఇంటికి ఆవరణలో రాత్రి సమయంలో నిద్రించినట్లు సమాచారం. వీరందరూ చత్తీస్‌గఢ్ కు చెందిన వలస కూలీలు. అర్ధరాత్రి సమయంలో ఇసుక లోడ్ తో వచ్చిన ట్రాక్టర్ వారిని చూసుకోకుండా ట్రాక్టర్ నడపడంతో ప్రమాదవశాత్తు ఇద్దరు వ్యక్తులపై ట్రాక్టర్ వెళ్లింది. నిద్రిస్తున్న వారిలో కుంజం షన్ను అక్కడికక్కడే మృతిచెందగా మరో ఆదివాసీ యువకుడు శ్యామల చెన్నుకి తీవ్రగాయాలైయ్యాయి. గాయపడిన వ్యక్తిని హుటాహుటిన అంబులెన్స్ సాయంతో భద్రాచలం వైద్యశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు.
కాగా అతను సైతం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిసింది. ఘటన విషయాన్ని తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనకు సంభందించిన వివరాలను సేకరించి నిర్లక్షంగా ట్రాక్టర్ నడిపిన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్న అమెరికా

### అదనపు సుంకాలపై చైనా ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** మాపై సుంకాలు విధించడంతోపాటు అమెరికా మమ్మల్ని బ్లాక్‌మెయిల్‌చేస్తోందంటూ ఆసియా అగ్రరాజ్యం చైనా ఆరోపణలు చేస్తోంది. ఫెంటనిల్ దిగుమతుల అంశాన్ని వాడుకుంటూ సుంకాలపేరుతో ఒత్తిడిచేయడంతోపాటు బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆరోపించింది. చైనా దిగుమతులపై పదిశాతం అదనపు సుంకాలు విదిస్తామని ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో చైనా స్పందించింది. ట్యారిఫ్ ఒత్తిడిలు, బ్లాక్‌మెయిల్‌కోసం ఫెంటనిల్ అంశాన్ని అమెరికా వాడుకుంటున్నదని, ఈపరిణామాలు తీవ్ర ప్రభావం చూపించడమే కాకుండా ఒత్తిడి నిర్బంధం మాదకద్రవ్యాల నియం త్రణలో ఇరుదేశాలమధ్య చర్చలు సంప్రదింపులకు ముప్పుగా మారుతున్నదని చైనా విదేశాంగప్రతినిధి లిన్‌జియాంగ్ అన్నారు. అయితేపరిస్థితులు మారకుంటే ఈచర్యలకు ఎదురుదెబ్బ తప్పదని హెచ్చరించారు. మరో పక్క అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి మార్కో రుబియో కూడా ఇదే అంశంపై చైనాపట్ల తీవ్రస్థాయిలోఆగ్రహం వ్యక్తంచేసారు ఫెంటనిల్‌పై చైనా రివర్స్ యుద్ధం చేస్తోందని ఆరోపించారు. ఉద్దేశ్యపూర్వకంగానే అమెరికాలోకి దానిని పెద్దఎత్తున పంపిణీచేస్తుండవచ్చన్న అనుమానం వ్యక్తంచేసారు. చైనా వాణిజ్యంమంత్రిత్వశాఖ స్పందిస్తూ అత్యంత కఠినమైన మాదకద్రవ్యాల నిరోధక విధానాలు అమలుచేస్తున్నామని తెలిపింది. వీలైనంతగా అమెరికాతో చర్చలుజరపాలనిచూస్తున్నామని లేనిపక్షంలో ప్రతీకార సుంకాలుకూడా తప్పవని హెచ్చరించింది. చైనా ఉత్పత్తులపైపదిశాతం సుంకాలు విధించిన ట్రంప్ అదనంగా మరోపదిశాతం విధిస్తున్నట్లు ప్రకటిం చడంతో రెండు దేశాల మధ్య ఇపుడు వాణిజ్యయుద్ధం మళ్లీ ప్రారంభం అయినట్లయింది.

**17th DEATH ANNIVERSARY**

"He Whose Mind is Not Shaken By Adversity, Who Does Not Hanker After Pleasures, Who is free from Attachment, fear and Anger, He is The Saga of Steady Wisdom".
Bhagvad Gita



D.O.B: 03-07-1921
D.O.D: 01-03-2008

**SHRI RAM SHARANJI SANGHI**
**Founder Chairman Sanghi Group of Industries**

**IN LOVING MEMORY**

ANJANA ANAND SANGHI
SUDHIR - USHA SANGHI
RAVI - ANITA SANGHI
GIREESH - ALKA SANGHI
SHOBHA - RAMESH JAIN
JAISHREE - SHASHI MITTAL
ALL GRAND CHILDREN & GREAT GRAND CHILDREN
AND ENTIRE FAMILY

His Guiding Spirit has been and will always be the Source of Inspiration for all of us.

వార్త

డబ్బు సంపాదన నీ వృత్తి అయితే మొదట నీ అవసరాలకు సంపాదించు, తర్వాత సమాజంలో సత్కార్యాల కోసం సంపాదించు.

-బైరన్

# కాలుష్యకాసారంలో నగరాలు

కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విష వాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. మరెన్నో చర్యలు తీసుకుంటున్నారు. కాలుష్యకాటుకు బలైపోతున్నవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో పాలకులు ఇలానే జాప్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలోకి చిక్కుకున్న నిర్భాగ్యుల ఆవేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అదుపు తప్పిపోయిందనే చెప్పొచ్చు. ఇప్పుడు ఆయా నగరాల పరిసర ప్రాంతాలతోపాటు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. అన్నింటికంటే ప్రధానంగా నగరాల్లో ఉన్న మురికివాడల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగరాల జనాభా మూడు వందల కోట్లకుపైగా చేరుకుంటుందని అధికారులే అంచనాలు వేస్తున్నారు. ప్రపంచ భూభాగంలో నగరాల వైశాల్యం రెండుశాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవైశాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉన్నదంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు,నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో పట్టణీ కరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా ఇరవైఎనిమిది కోట్లు ఉంటే ప్రస్తుతం నలభైమూడు కోట్లకుపైగా చేరుకున్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. 2005లో ప్రారంభించిన జవహార్‌లాల్ నెహ్రూ జాతీయపట్టణ నవీకరణ కార్యక్రమం కింద మరికొన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న జనాభా అవసరాలను అవి అందుకోలేకపోతున్నాయి. మురికివాడల నిర్మూలనకు ఒకపక్క భారీ ఎత్తున నిధులు వెచ్చించి కార్యక్రమాలు చేస్తున్నా మరొకపక్క అంతకు రెట్టింపు స్థాయిలో నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా కొత్త కొత్త కాలనీలు, మురికివాడలు విస్తరించిపోతున్నాయి. భారత్‌లోని ఆరు మెట్రోనగరాల్లో పర్యావరణం, గాలి, నీటి నాణ్యత, అటవీ విస్తీర్ణం, పచ్చదనం, వాతావరణంలో మార్పులు, ప్రధానంగా చెత్త నిర్వహణ తదితర అంశాలపై సర్వే నిర్వహిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడంవల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నది. ఢిల్లీ, కోల్‌కతా, ముంబాయి, చెన్నైలో వాహన కాలుష్యం తీవ్రంగా ఉందని, ఆ తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యం ఆక్రమించింది. బెంగళూరులో పరిస్థితి మరోకరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యం తారాస్థాయికిచేరింది. నిర్మాణరంగం వల్ల వచ్చేగాలిని పీల్చడం వల్ల అధికశాతం దుమ్ముతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ మహానగరంలో వాయుకాలుష్యానికి నీటి కాలుష్యం తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. నగరశివారులోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అదుపు లేకుండాపోయింది. మరొకపక్క విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. మూసీ కాలుష్యకాసారాన్ని తొలగించి సుందరంగా తీర్చిదిద్దేందుకు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం భారీ వ్యయంతో సరికొత్త ప్రణాళిక రూపకల్పనకు కసరత్తు ప్రారంభించింది. అయితే అది ఎప్పటికి అమలు అవుతుందోననేది ప్రశ్నార్థకంగానేఉంది. వాస్తవానికి మూసీ మురికికూపంగా మారడం ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టుకొచ్చింది కాదు.ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. ప్రధానంగా వర్షాకాలంలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతూ నగర మధ్యలో నుంచి నీరు ప్రవేశిస్తున్నా కాలుష్య నియంత్రణ మండలి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కేంద్ర పర్యావరణశాఖ ఉత్తర్వులు కూడా పలువురు పారిశ్రామికవేత్తలు ఖాతరు చేయడం లేదు. నీటిని విషపూరితమైన పదార్థాలతో కలుషితం చేయడం నీటి భౌతిక, రసాయనిక, జీవపరమైన గుణాల్లో మార్పులు తీసుకురావడం, కాలువలు, చెరువులు, బావుల్లోకి మురికినీటిని వదిలిపెట్టడం, జలవాయువు ఘనస్థితిలో ఉన్న కలుషిత పదార్థాలను వదిలివేయడం వంటి చర్యలకు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ పాల్పడితే అది నేరంగా పరిగణించబడుతుందని జలకాలుష్య మండలి స్పష్టం చేస్తున్నది. అయినా ఏదో నామమాత్రపు కేసులతో కాలం వెల్లబుచ్చుతున్నారే తప్ప చట్టం ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని పునరావృతం కాకుండా నియంత్రించలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కాలుష్యనివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడంతోపాటు ప్రజల్లో కూడా అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

మానవ నాగరికతను చాలావరకు ప్రభావితం చేసేది ఉత్తమ మహిళలే!



ఎమర్సన్

ఒక సమాజం దాని నైతిక విలువలను కోల్పోతే అది సర్వస్వం కోల్పోయినట్లే.



డ్రైడెన్

# ఇంకెంతకాలం ఈ వాచావాత్సల్యం?

**రైతుల సమస్యలు పరిష్కారం కాలేదు కదా యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. ఐదేళ్లల్లో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని కేంద్రపెద్దలు ఇచ్చిన హామీలు కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఆదాయం రెట్టింపు సంగతి దేవుడెరుగు. పెట్టుబడి నాల్గింతలుగా పెరిగిపోయింది. ఏదిఏమైనా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి తగిన ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక, ఎన్ని కోట్ల కుటుంబాలు హృదయవేదనతో జీవచ్ఛవంలా బతుకులు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఇప్పుడు వారికి కావాల్సింది వాచావాత్సల్యం కాదు. వారికి ఉన్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చేతల్లో చూపించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా,మరెన్ని ఎదురుదెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ప్రధానమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే అన్నంపెట్టే అన్నదాతలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరుకాదు, యేటావేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మాహుతైపోతున్నారు. విత్తినప్పటినుండి విక్రయించేవరకు అన్నదాతలకు అన్ని సమస్యలే, కష్టాలే. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే చెప్పుకునే పార్టీలు, నాయకులు అధికారంలోకి రాగానే వాటిని విస్మరిస్తున్నారేమోననిపిస్తున్నది. ఎన్నికల్లో చెప్పున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలకు పదవిలోకి వచ్చిన తర్వాత వ్యవహరిస్తున్న తీరు పొంతన లేకుండాపోతున్నది. ఈ విషయం రైతులకు కూడా తెలియందికాదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి ఈ తంతు జరుగుతూనే ఉంది. తమను ఇలా ఎంతకాలం మోసం చేసినా రైతులు తమలో తాము కృంగిపోవడంతప్ప నోరువిప్పరు. బాధ కలిగినప్పుడు ఏడిస్తే కొంత ఉపశమనం లభిస్తుందంటారు. అందుకే ఎవరైనా మృతి చెందినప్పుడు వారి ఆత్మీయులు ఏడుస్తుంటే ఆపకుండా ఏడ్వనిస్తారు. దీంతో వారికి కొంత బాధ, భారం తగ్గినట్టు భావం కలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాధ, నష్టం కలిగించిన వారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. వారిని తిట్టడమో, లేక కొట్టడమో లేక వారికి రెట్టింపునష్టం చేయడంతో కొందరు సంతృప్తి చెందుతారు. అలాంటి ప్రతీకార చర్యలు తీసుకోలేనివారికి నిస్సహాయక స్థితిలో మళ్లీ రోదనే శరణ్యం. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా సమస్య పరిష్కారం మాత్రం కనుచూపుమేరలో కన్పించని పరిస్థితి నెలకొంటే ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతుంటారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా రైతుల పరిస్థితి అలాగే ఉంది. ప్రకృతి పెట్టే ఇక్కట్లు కొన్నిఅయితే, తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులను ఎదుర్కొనేందుకు కొంతవరకు మానసికంగా సిద్ధపడుతున్నారు. అందులో భాగంగా తుఫాన్‌లు, వరదల బీభత్సాలు, కరవు కాటకాలతో వచ్చే బాధలను కొంతమేరకు మోయగలుగుతున్నారు. కానీ తమకు సేవ చేస్తామంటూ, తమ సేవకులమంటూ తోటి మనుషులు చేస్తున్న దగాను భరించలేకపోతున్నారు. అలాగని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి పెట్టిన పెట్టుబడి సర్వం కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక బాధ్యులైనవారిని నిలదీస్తే దాడి చేయడానికి వచ్చారని కేసులు పెట్టి పోలీసులకు పట్టిస్తారనే భయంతో ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో మౌనరోదనకు గురవుతున్నారు. రైతులు ఇలా నకిలీ, నాసిరకం విత్తనాలతో పూర్తిగా ముంచిన దళారులను పాలకులు చేతలతో కట్టడి చేయలేకపోతున్నారు.ఇవన్నీ ఒక ఎత్తైతే గిట్టుబాటు ధర అనేది రైతుల ప్రాణాలను తీస్తున్నది. మార్కెట్‌కు తీసుకుపోతే దళారులు ఒక రింగ్‌గా ఏర్పడి ధరలను నిర్ణయిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మిర్చి రైతులు ఇలాంటి సమస్యనే ఎదుర్కొంటున్నారు. గత యేడాది ఈ సమయంలో ఇరవై వేల

ఒక్క మాట

నుండి నలభైవేల రూపాయల వరకు అమ్మిన మిర్చి ధర ఇప్పుడు పదిహేను వేలకు దాటకపోవడంతో ఎర్రబంగారం పండించిన అన్నదాతల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. గత రెండు రోజులు మార్కెట్‌కు సెలవు ఉండడంతో ఒక్కసారిగా వేలాది క్వింటాళ్ల మిర్చి పంట రాష్ట్రంలోని వివిధ మార్కెట్లకు చేరుకున్నది. గిట్టుబాటు ధర ఇప్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. అధికారగణం పట్టించుకున్నప్పుడు ఏదో కొద్ది క్వింటాళ్లకే మంచి ధర ఇచ్చి మిగిలిన వేలాది క్వింటాళ్లకు దళారులు ఇష్టానుసారంగా నిర్ణ యిస్తున్నారు.రైతులు మోసపోకుండా కాపాడాల్సిన అధికార గణం మౌనప్రేక్షకులుగా ఉండిపోతున్నారు. వ్యవసాయశాఖా మంత్రి అప్పుడప్పుడు పట్టించుకొని రైతులను దగా చేస్తే తాట తీస్తామని హెచ్చరించి వెళుతున్నారు. అయినా పరిస్థి తుల్లో ఏమాత్రం మార్పు రావడంలేదు. మార్కెట్ మాయా జాలంలో తరుగు అని, కమిషన్ అని అన్నిరకాలుగా రైతులు దోపిడీకి గురవుతున్నా నిర్దిష్ట చర్యలు లేవని చెప్పొచ్చు. కొన్ని సందర్భాల్లో కోసిన కూళ్ల, రవాణా ఖర్చులు కూడా రాని పరిస్థితి ఎదురై కళ్లముందు జరుగుతున్న దోపిడీ, అన్యాయాన్ని నిలదీసే క్రమంలో ఆగ్రహావేశాలు అదుపుతప్పి అన్నదాతలు రోడ్డెక్కితే బేడీలు వేసి జైళ్లకు పంపిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక కూలీల కొరత గతంలో ఎన్నడూలేనంతగా మొత్తం వ్యవసాయరంగాన్నే అతలాకుతలం చేస్తున్నది. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయాన్ని తీవ్రసంక్షోభంలోకి నెట్టింది. ఇటీవల కాలంలో కోతులు, కొండముచ్చులు, పందులతోపాటు ఏనుగుల బెడద కూడా పెరిగిపోయింది. వీటి నుంచి తమ పంటలను ఎలా కాపాడుకోవాలనో రైతులకు దిక్కుతోచడం లేదు. అవి తినేది కొద్దిగానే అయినా ధ్వంసం చేసేది మాత్రం భారీగా ఉంటున్నది. ఈ వన్యప్రాణుల నుండి తమ పంటలను కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన రైతులు కూడా ఉన్నారు. ఇలా ఒక్కటేమిటి అన్ని కోణాల్లో అన్నిరకాలుగా బాధలు ఎక్కువ కావడంతో రైతులు తమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఆనాటి పెద్దలు చెప్పిన ఏడుపులు కూడా వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. యేటా వేలాది మంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ పరంగా ఏమీచేయడం లేదని చెప్పడంలేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. అవి ఆశించిన మేరకు రైతులకు మేలు చేకూర్చలేకపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో చెప్పే మాటలకు చేతలకు పొంతన లేకుండాపోతున్నది. కేంద్రప్రభుత్వం ఆ మధ్య మూడు వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చింది. అవి రైతుల ప్రయోజనాల కోసమేనని కేంద్రపెద్దలు ప్రకటించారు. కానీ రైతుల్లో అనుమానాలు పొడచూపాయి. మొత్తానికి ఆ మూడు చట్టాలను రద్దు చేయమని కోరుతూ లక్ష మందికిపైగా రైతులు ఒక యేడాదిపాటు ఢిల్లీని మూడువైపులా ముట్టడించి నిరసన సాగించారు. ఈ నిరసనల్లో వందలాది మంది రైతులు మరణించారు. ఒక దశలో నిరాశ చెందిన రైతు తన చావుతోనైనా పరిస్థితి మారుతుందనే ఆశతో ప్రాణాలు విడస్తున్నట్లు ఒక లేఖ రాసిపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. చివరకు కేంద్రప్రభుత్వం తలొగ్గి ఆ చట్టాలను రద్దు చేసింది. ఇటీవల కాలంలో రైతులు అన్ని రోజులు అంత పట్టుదలగా ఉద్యమం చేయలేదనే చెప్పొచ్చు. గతంలో బ్రిటిష్ పాలకుల కాలంలో 18వ శతాబ్దంలో మొట్టమొదటి సారిగా రైతులు ఉద్యమించారు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా 1907లో 'ఫంగ్డి నంబల్ జెట్టా' పేరుతో పెద్ద ఉద్యమం జరిగింది. తలపాగా సిక్కుల ఆత్మగౌరవానికి గుర్తు. దాన్ని భద్రంగా కాపాడుకోవాలని సాగిన ఉద్యమం ఆనాటి బ్రిటిష్ పాలకుల చట్టాలను రద్దు చేసేవరకు చల్లారలేదు. ఆ తర్వాత కూడా అప్పుడప్పుడు అక్కడక్కడ ఉద్యమాలు జరిగినా రైతుల సమస్యలు పరిష్కారం కాలేదు కదా యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. ఐదేళ్లల్లో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని కేంద్ర పెద్దలు ఇచ్చిన హామీలు కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఆదాయం రెట్టింపు సంగతి దేవుడెరుగు. పెట్టుబడి నాల్గిం తలుగా పెరిగిపోయింది. ఏదిఏమైనా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి తగిన ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక, ఎన్ని కోట్ల కుటుంబాలు హృదయ వేదనతో జీవచ్ఛవంలా బతుకులు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఇప్పుడు వారికి కావాల్సింది వాచావాత్సల్యం కాదు. వారికి ఉన్న ఏకైక ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చేతల్లో చూపించాల్సిన తరుణమిది. •

# విపత్తు నిర్వహణకు 'పౌర సంఘాలు' అవసరం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఎస్ఎల్‌బిసి సొరంగంలో చిక్కుకొని పోయిన ఎనిమిది మందిని కాపాడడానికి దేశంలోని ప్రముఖ విపత్తు నిర్వహణ నిష్ణాత సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నప్పటికీ గత కొన్ని రోజులుగా ఎలాంటి ఫలితం దొరకడం లేదు. టనెల్ కూలి లోపల చిక్కుకుపోయిన ఎనిమిదిమంది బతికి ఉన్నారనే గ్యారంటీ కూడా లేకుండా ఉన్న సమయంలో విపత్తుల నిర్వహణకు పలు అడ్డంకులు వచ్చిపడుతున్నాయి. బురద, మట్టి, తుక్కు లాంటి గుట్టలు సహాయ చర్యలకు అడ్డుగా నిలుస్తున్న వేళ విపత్తు నిర్వహణ సేనలు తమ చర్యలను కొనసాగిస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లోనే పౌర రక్షణ లేదా సివిల్ డిఫెన్స్ విభాగాలు అమూల్య సేవలను అందిస్తాయి. అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ చొరవతో నిర్వహిస్తున్న ప్రపంచ పౌర రక్షణ దినం లేదా వరల్డ్ సివిల్ డిఫెన్స్ డే 1990 నుంచి ప్రతి ఏటా 01 మార్చిన పాటించడం ఆనవాయితీగా మారింది. పౌర రక్షణ సంస్థలు లేదా సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్లు ఆపద కాలాలు, విపత్తులు, అత్యవసర సేవలను అందించడం, పలు సంస్థల సమన్వయ సహకారాలు, ప్రజల చొరవ, మెరుగైన




విపత్తు స్పందన అనాదిగా కొనసాగుతూ వస్తున్నది వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, యుద్ధాలు, ఆకస్మిక ప్రమాదాలు లాంటివి జరిగినపుడు పౌర రక్షణ సేవలు అందించడం జరుగుతుంది. పౌర రక్షణ సేవకుల శిక్షణ, అవగాహన, ప్రచారం, అత్యవసర అభ్యాసాలు లాంటివి నిర్వహించడం జరుగుతుంది. 2025 ప్రపంచ పౌర రక్షణ దినం ఇతివృత్తంగా పౌర రక్షణ ప్రజల సురక్షిత భద్రత (సివిల్ డిఫెన్స్, గ్యారంటీ ఆఫ్ సెక్యూరిటీ ఫర్ ది పాప్యులేషన్) అనబడే అంశాన్ని నిర్ణయించి అవగాహన కల్పిస్తున్నారు. విపత్తుల సమయంలో పౌర రక్షణ విభాగాలు ముందస్తు హెచ్చరికలు చేయడం, ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించడం, వైద్య సేవలు ప్రథమ చికిత్స సేవలతో ఆపదల్లో కూరుకుపోయిన వారిని కాపాడడం, సమాజాన్ని జాగృత పరచడం, విపత్తు నిర్వహణ సంస్థల సమన్వయ సహకార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. మానవాళికి ఆకస్మికంగా వచ్చిపడే విపత్తుల నుంచి తక్కువ నష్టాలతో బయట పడడానికి మనకి మనమే రక్షణ కల్పించుకోవాలి. ప్రతి పౌర సమూహాంలో ఒక విపత్తు నిర్వహణ సంఘం ఏర్పడి తగు శిక్షణను పొంది ఉండడం మంచిది. •

# ప్రజావాక్కు



## ఆందోళన అర్థవంతమే!

దక్షిణాది రాష్ట్రాలు రానున్న నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియలో నష్టపోవచ్చుననే భయం అర్థరహితం కాదు.సహేతుకమే. అలాఎవరూ భయపడనక్కర లేదంటూ, పార్లమెంటులో ఈరాష్ట్రాలు ఏమాత్రం సీట్లు కోల్పోవడం జరగదంటూ నిన్న తమిళనాడులో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించారు.ఆయన, ప్రభుత్వం ఈ పద్ధతిలో, ఇలాచేయొచ్చు అని చూచాయగానైనా చెప్తే తప్ప ఈ ఆందోళన సమసిపోదు. నూతనంగా, సృజనాత్మకంగాఆలోచించాలి.వాస్తవానికి పదేళ్లకోసారి జరిగేప్రతీ జనాభాలెక్కల తర్వాత పార్లమెంటుస్థానాల డీ లిమిటేషన్ ప్రక్రియ జరగాలి.2026 తర్వాతవచ్చే జనాభా లెక్కల ప్రాతి పదికన కొత్తగా డీలిమిటేషన్ జరగాల్సి ఉంది.అది 2031 సెన్సస్‌కి వర్తించాల్సింది.కానీ 2021లో కరోనా కారణంగా వాయిదాపడిన లెక్కలు 2026కి అందుబాటులోకి వస్తాయి. కనుక అవే తాజా ప్రాతిపదిక అవుతాయి.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## హిందీతో ఉపాధి అవకాశాలు

తమిళం ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన భాష నరేంద్ర మోడీచెప్పారు.బిజెపినాయకులు తమిళంనేర్చుకోరు. తమిళ భాషను భారతదేశ అధికారభాషగా ప్రకటించరు.ఇదే బిజెపి నాయకులు దక్షిణ భారతదేశం వారు హిందీ నేర్చుకోవాలని నీతులుచెబుతారు. ఉత్తరభారతదేశంలో తెలుగు, తమిళాన్ని తప్పనిసరిగా బోధించాలి. హిందీ నేర్చుకుంటే ఉత్తర భారత దేశంలోఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.కావున దక్షిణ భారతదేశం వారు హిందీ నేర్చుకోవడంలో తప్పు లేదు.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

## కువిమర్శలు

సమర్థురాలు, గొప్పనేత అంటు ఆనాటి ప్రతిపక్ష నాయకులు ఇందిరా గాంధీని ప్రశంసించే వాళ్లు.కాని ఇప్పుడు బిజెపి నాయకులు మాత్రం ఎమర్జెన్సీ విధించి ప్రత్యర్థులను జైళ్లలో పెట్టించిందని ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిందని, రాజ్యాంగాన్ని కాలరాసిందని ఇందిరాగాంధీపై విరుచుకుపడుతున్నారు. ఇందిరాగాంధీ మరణించి 40 యేళ్లు దాటిపోయినా ఆవిడపైకారాలు,మిరియాలు నూరుతున్నారు.జాతీయ నాయకులతోపాటు రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులుఇందిరాగాంధీనిపదేపదే విమర్శిస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఫైబర్ నెట్ సంస్థని ప్రక్షాళన చేయాలి!

రెండు నెలల క్రితం ఎపి ఫైబర్ నెట్ ఛైర్మన్‌గా ఉన్న జీవీ రెడ్డి సంస్థలో ఎటువంటిపని,అర్హతలు లేని410మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించారు.అంతేకాకుండా మరో200 మంది ఎటువంటి పనిలేకుండా వేతనాలు పొందుతున్న వారిని తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. రెండు మాసాలు గడిచినా ఆఉద్యోగులను తొలగించకపోవడం ఆశ్చర్యంగా ఉంది! ముఖ్యమంత్రిసంస్థలో జరుగుతున్న అన్ని విషయాలపై ఇంటెలిజెన్స్ ద్వారా పూర్తి సమాచారం ఉందని చెప్పారు. అయితే ఫిబ్రవరి 19వ తేదీన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పై ఛైర్మన్‌గా ఉన్న జీవీ రెడ్డి పలు ఆరోపణలు చేసిన దరిమిలా సదరు మేనేజింగ్ డైరెక్టర్‌ని బదిలీ చేశారు. ఆరోపణలకు బదిలీ పరిష్కారం కాదు? ఛైర్మన్ చేసిన ఆరోపణలపై, ఉద్యోగుల తొలగింపు పై ప్రభుత్వం తక్షణమేచర్యలు తీసుకోవాలి!ప్రజాధనం దుర్వినియోగం అవుతుంటేప్రభుత్వం ఉదాసీనంగా ఉండటంసబబు కాదు!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## మహాకుంభమేళాతో లక్షల కోట్ల రాబడి

నలభైఅయిదు రోజుల మహాకుంభమేళా పండుగఫిబ్రవరి ఇరవైఆరు మహాశివరాత్రి పుణ్యదినానికి మహావైభవంగా ముగిసింది. త్రివేణి సంగమంలో దాదాపు అరవైఆరు కోట్ల మంది భక్తి ప్రపత్తులతో పుణ్యస్నానాలు ఆచరించారు. ఆఖరిరోజున హెలికాప్టర్ ద్వారా టన్నుల కొద్ది పూల వాన కురిపించి మరింత శోభను కల్పించారు. మరల నూట నలభై ఏళ్ళ తరువాతే ఇన్ని రోజులకుంభమేళా రానున్నదని పండితులు సెలవిచ్చారు. అప్పటికి ఎన్ని జన్మలు ఎత్తవలసి వస్తుందో! ఈ మధుర స్మృతిలో కొంత విషాదం చేటు చేసుకోవడం బాధాకరమైన విషయం. ప్రభుత్వం ఎన్నిచర్యలు తీసుకున్నాతొక్కిసలాటలు,రోడ్డు ప్రమాదాలు తప్పలేదు. ఈ సంరంభానికి ప్రభుత్వానికి వందల కోట్లు ఖర్చయితే లక్షల కోట్లు రాబడి వచ్చిందని వార్త.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## బాధ్యతను విస్మరిస్తున్నారు

ప్రతిపక్ష నాయకుడు తప్పనిసరిగా చట్టసభల సమావేశాలకు హాజరై చర్చలోపాల్గొనాలి.ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలి. ప్రజాసమస్యలను సభదృష్టికితీసుకురావాలి.సభలో ఎలా నడుచుకోవాలో తమపార్టీ సభ్యులకే దిశానిర్దేశంచేయాలి. సభ వెలుపల కూడా ప్రజలతో మమేకం అవుతూ వారి సాధకబాధలు తెలుసుకోవాలి. వారికే కష్టం వచ్చినా ఆదుకునేలా ఉండాలి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

మన వి ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రపంచానికే ప్రశ్నార్థకంగా మారిన ట్రంప్!

బి. లలితానంద ప్రసాద్

గత సంవత్సరం ప్రపంచంలో అనేక దేశాల్లో ఎన్నికలు జరిగాయి. వీటిలో ప్రజాస్వామ్య దేశాలు,కానివి కూడా ఉన్నాయి. ఆ ఎన్నికల ద్వారా అప్పటి ప్రభుత్వాలు మారినవి, మారనవి కూడా ఉన్నాయి. వీటిలో అగ్రరాజ్యాలున్నాయి. ఈ మార్పులు, కొనసాగింపుల ప్రభావం ఏదో రీతిలో, స్థాయిలో అన్ని దేశాల పైన పడటం గమనార్హం. అందుకు సాక్షాత్తు అగ్రరాజ్యం కీలక కేంద్రం కావడం విశేషం. ఆ దేశంలో 47వ అధ్యక్షునిగా తిరిగి అధికారంలోకి వచ్చిన ట్రంప్ మూలవిరాట్ కావటం ప్రపంచమంతా ప్రకంపనలతో పరితపిస్తూ ఉంది. తనకే ప్రత్యేకమైన,విశిష్టమైన, వైపరీత్య మాటలతో, చేతలతో, విధానాలతో ఏకపక్ష దుందుడుకు వైఖరితో ప్రపంచాన్ని కకావికలం చేస్తున్నారు. ఆయన నోట ఎప్పుడు ఏ మాట ఏ రూపంలో వస్తుందో ప్రపంచం మాట అలా ఉంచి కనీసం ఆయనకు అయిన తెలుసునో లేదో ఎవరికి అంతుపట్టదు. వాటి పర్యవసానాలు, ఫలితాలు ప్రభావాల పరిణామాలు ఎలా ఉంటాయో అనేది ఆయనకు అనవసరం. ఎవరు ఏమైపోయినా,ఎంతగా హాడలిపోతున్నా ఆయనకు పట్టదు. తన దారి తనదే ఉలిపికట్టె లాగా. ఆ దారి యావత్తు ప్రపంచానికే ప్రశ్నగా నిలుస్తుంది నిరంతరం అనంతంగా, మానవాళి అంతటిని కలవరానికి గురిచేస్తుంది. ప్రజాస్వామ్యం ద్వారా అధికారంలోకి వచ్చిన వారు నియంతలను మించి ప్రవర్తిస్తే ప్రజాస్వామ్య విలువలను కాల రాయడమే. ఆధునిక పాలన విధానాన్ని అపహాస్యం పాలుగావించటమే అవుతుంది.గతంలో ఆయన పనితీరు, వాచలత గుర్తున్న వారికి ఇవి కొత్తకాదు.అందులో ట్రంప్ చుట్టూ ఎక్కు పెట్టిన అనేక ప్రశ్నలకు ఆయన ఏకైక సమాధానం 'అయితే ఏమిటి?'. ప్రభుత్వ అధికారులను నా ఎన్నికకు సానుకూలంగా ప్రవర్తించ మంటే?, నేను ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తే?". వీటిలో ప్రతిదానికి ఆయన ఏకైకసమాధానం "అయితేఏమిటి?' తన అధికార ప్రమాణ అనంతరం విశ్వవ్యాప్త మీడియాలో వచ్చే ప్రతిదీ ఆ కార్టూన్కి వాస్తవ రూపాలే. సృజనకారుల క్రాంత దర్శనానికి, నిష్పాక్షికతకు, నిర్భయానికి నిదర్శనంగా నిలిచిన ఇదో జరగబోయే వాస్తవాన్ని చిత్రంగా ముందుగానే తెలిపిన వ్యంగ్యాత్మక ప్రతీక. ఇలాంటివి ఆయన వ్యక్తిత్వ పరిణిత స్థాయి, పాలనా సామర్థ్య ప్రమాణాలకు కొలబద్దగా పరిగణించినప్పటికీ, విధాన నిర్ణయాలు అమలులో కాఠిన్యం దాదాపు గత మూడు దశాబ్దాలుగా ఏర్పడిన స్థిరీకరణలను అనేకానేకాలను పునాదులతో పెకిలించి వేస్తున్నాయి. అన్ని అంచనాలను, అందరి ఆకాంక్షలను తలకిందులు చేస్తున్నాయి. దీనికి బీజాలు గతంలోనే పడ్డాయి. గతరెండు అమెరికా ప్రభుత్వాలు అమెరికాయే ప్రథమం అనడంతోనే ఆరంభం. దీనికి తందాన తాన లాగా బ్రెక్సిట్, వీటి కారణంగా ప్రపంచం ఓ కుగ్రామం అనే భావన చిట్లిపో యింది. ఛిద్రమైంది.. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీక రణలు ప్రక్కకు జరిగాయి. చివరిది ఒకటే మిగిలింది. అదే సర్వంతానై ప్రపంచాన్ని శాసిస్తుంది. ప్రజాస్వామ్యం పేరు తోనే దానిని పరిమార్చే ప్రయత్నాలు ప్రతిచోట యధాశక్తిని జరుగుతున్నాయి. ఇందులోను అగ్రరాజ్యానిదే అగ్రస్థానం. ఇందుకు వారు ఏ విధంగా ప్రపంచ స్థాయి వ్యవస్థల్ని, ఒప్పందాలను, ఒడంబడికలను, కూటములను కుప్పకూల్చడం, ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తూ పయనించడం మన కళ్లెదుట కనిపించే నిలువెత్తు



నిదర్శనం. ప్రతి విషయంలో మా ఇంటికొస్తే ఏం తెస్తావ్? మీ ఇంటికొస్తే ఏమి స్తావ్? అనే అవాంఛనీయ, పెత్తందారీ ధోరణి అంతకంతకు వెర్రితలలు వేసింది,వేస్తుంది. ప్రతిదీ తొండి బేరం అన్నింటా అదరగండం. స్వీయ ప్రయోజనాల పరిరక్షణలో ఆయనకి ప్రత్యర్థులు, పొత్తుదారులనే వివక్షత ఏమాత్రం ఉండదు. ఎవర్నైనా నిర్దాక్షిణ్యంగా అణగద్రొక్కడమే. వారి అడుగుజాడ ల్లో మిగతా ప్రపంచం నడవక తప్పని దుస్థితి. అయితే అందరికీ వారి లాగా సాధించుకునే స్తోమత ఉండదనేది పచ్చినిజం. మానవ విలువలనుమారక విలువలుగా ఎప్పటి నుండో రూపొందిన తరుణంలో, వ్యక్తి సమూహానికి దూరమైన నేపథ్యంలో ట్రంప్ లాంటి వ్యాపార దిగ్గజానికి అగ్రదేశ అధినేతగా చేతికి పాలనా పగ్గాలు అప్పగిస్తే ఇక తిరుగు ఏమి ఉంటుంది?. అందుకే ఆయన విశ్వరూపం ప్రదర్శిస్తున్నారు. ఆయన మదిలో, శరీరమంతా సదా సుంకాలు, లావాదేవీలు, వాణిజ్యం, ఆయా ప్రాంతాలు ప్రవహిస్తుంటాయి. ప్రదర్శితం అవుతుంటాయి. పైగా పలు ప్రజాస్వామ్య దేశాల్లోని అనేకపాలకుల్లో లాగా ఆయనలో కపటం, వంచన, దగా, మోసం, కుట్ర లాంటివి అసలు ఉండవు. ఉన్నట్లు కనిపించవు. వారిలా ఉత్తుత్తి వాగ్దానాలు చేయడం. మాయమాటలు చెప్పడం. ద్వంద్వ/బహుళ నీతులు,రీతులు, ప్రమాణాలు ఉండవు. చేసేది చెప్తాడు.చెప్పింది చేస్తాడు. అంతా పారదర్శకత. బహుశా ఈ లక్షణాలే అక్కడ ప్రజలకు బాగా నచ్చి ఉంటాయి. ఇందుకు గత నెల రోజుల పాలన కాదు. రాబోయే రోజులలో పాలనలోను, పనితీరు, వ్యవహార శైలితిరుగులేని సాక్ష్యం కాగలదు. ఇప్ప టికే పుట్టుకతో పౌరసత్వం రద్దు, అక్రమ వలసదారుల అవ మానకర రీతిలో స్వదేశాలకు తరలించటం, పరస్పర సుంకాలు( వీటినే కొందరు ప్రతీకార లేక ప్రతిచర్యాత్మక అంటారు. పేరు ఏదైనా సారంఒకటే), పుతిన్‌తో సంభాషణలు, ఉక్రెయిన్‌కు హెచ్చరికలు, మన ప్రధానితో చర్చల సారాంశం లాంటివి అనేకం ఆయన ఏమిటో చెప్పకనే చెప్తున్నాయి. మన ప్రధానితో ఆయన జరిపిన చర్చలలో ఏకపక్ష యుద్ధ విమానాల, ఆయిల్,గ్యాస్ కొనుగోలు, సుంకాలపై హెచ్చరికలు, గతంలో బ్రిక్స్ దేశాలకు ప్రత్యామ్నాయ కరెన్సీ గురించి హెచ్చరికలు ఆయన ఎంతగా ఈ విషయాల పట్లకర్కశంగా ఉండగలరో తేటతెల్లం చేస్తుంది. మన దేశంతో వారికి ఉన్న 35 బిలియన్ల డాలర్ల వాణిజ్య లోటును తగ్గించడానికి, తొలగించడానికి వీలైతే మిగులుకిఎంతగా తహతహలాడుతున్నది తెలుస్తుంది. ఈ ప్రయత్నంలో మన లాంటి లొంగిపోయే వారిని మరింత లొంగతీస్తున్నారు. అవతలి వారు ఎదురు తిరిగితే తాను తగ్గుతున్నారు. ఇందుకు మెక్సికో, కెనడా, చైనాలపై టారిఫు అన్న ప్రకారం విధించక పోవటం/వాయిదా వేయడం ప్రత్యక్ష తార్కాణాలు. ఇకచైనాతో మన విదేశీ వాణిజ్య లోటు 100 బిలియన్ల డాలర్లు. అమెరికాతో మన చర్చలు పుణ్యమా అని వారితో మిగులు తరిగిపోయి చైనాతో లోటు పెరిగిపోతూఉంటే దాన్ని తట్టుకోవడం మన విదేశీ వాణిజ్యానికి పెద్ద సవాల్. ఇలాంటి అనేక ఏకపక్ష విధానాలతో, దుందుడుకు వైఖరితో నయా నియంత ట్రంప్ తన దేశ ప్రజలకి, అగ్రరాజ్యంగా ప్రపంచప్రజలకు బాధ్యత వహించాల్సింది పోయి కేవలం వ్యాపారవర్గాల ప్రయోజనాల కొరకు పాకులాడటం, తన పదవిని అన్ని విధాలా అందులకు దుర్వినియోగపరచడం ఆ దేశంతోపాటు ప్రపంచ మానవాళి అంతటికీ ఆయన తలపెట్టిన ద్రోహంతప్ప మరి ఏమికాదు. ఇవన్నీ ప్రతినిత్యం ప్రపంచానికి బదులేని ప్రశ్నార్థకాలయ్యాయి. వీటివలన ఆయన ఆశించిన ప్రయోజనాలుసిద్ధించడం మాట ఎలాఉన్నా యావత్ మానవాళి పలు రూపాల పలు ప్రాంతాల్లో,వివిధస్థాయిల్లో కడగండ్ల పాలవడం తథ్యం. •

# భారత్, ఇయు మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

## యేడాది చివరి నుంచి అమలుకు ఒప్పందం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ఐరోపా కూటమి భారత్‌ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బల పడిందని స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం ఈ ఏడాది చివరినాటికి అమలులోకి వచ్చే అవకాశం ఉందని ప్రధానిమోదీ అన్నారు. యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాం డర్‌లేయెన్‌తో హైదరాబాద్ హౌస్‌లో జరిగిన సమావేశం అనంతరం ప్రధాని మోదీ, ఉర్సులా ఇరువురు సంయుక్త ప్రకటన చేసారు. ఇరు వైపులా ఫలవంతమైన అర్థవంతమైన చర్చలు జరిగాయని విభిన్న అంశాలపై కీలక సమగ్ర చర్చలు కొనసాగినట్లు తెలిపారు. పరస్పర ప్రయోజనాలు ఒనగూరే విధంగా స్వేచ్ఛా వాణి జ్య ఒప్పందం ఈ ఏడాది చివరినుంచి అమలు కావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఐరోపా కూ టమి, భారత్‌ల మధ్య జరిగిన చర్చల్లో అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. యూరోపియన్ యూనియన్ కమిషన్‌ప్రెసిడెంట్ కాలేజ్ ఆఫ్ కమిషనర్స్ పర్యటన అనుకోని విధంగా జరి గింది. అయితే ఇదేమీ మొదటిసారి పర్యట నకాదు. ఈసారి పర్యటనల్లో ఉర్సులా ప్రధాన మోడీ మధ్య సమగ్ర చర్చలు జరిగాయని ఇరు దేశాలు ప్రతిపాదించాయి. యూరోపియన్ యూ నియన్ కమిషన్ మోడీ మూడోసారి పాలనలో మొదటిసారి పర్యటించింది. అందులోనూ భా రత్ ఆహ్వానం మేరకు రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రెండుదశాబ్దాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరువైపులా సహజసిద్ధమైన బంధంతో ముడిపడిందని ఇరువురు నేతలు ప్రక టించారు. నమ్మకం, ప్రజాస్వామ్య విలువలు రెండుదేశాల వ్యూహాత్మక బంధం పునాదుల్లోనే ఉందని, ప్రగతి, అభ్యున్నతికి రెండుదేశాలు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మంత్రుల స్థాయిలోనే 20 కీలక అంశాలపై చర్చలు జరిపారు. ప్రాంతీ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించినవే ఎక్కువ ఉన్నాయి. కొన్ని నిర్ణయాలు రెండువైపులా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టంచేస్తాయని అటు ఉర్సులా వాం డర్లేయన్, ఇటు ప్రధాని మోడీలు వెల్లడించారు. వాణిజ్యం, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పెట్టు బడులు, సృజనాత్మక ఒరవడి, హరిత వృద్ధి, రక్షణ, సెమికండక్టర్లువృద్ధి, మొబిలిటీ విభాగాలకు సంబంధించి బ్లూప్రింట్ రూపొందించామన్నారు. భారత్ యూరోపియన్ యూనియన్‌లు సం యుక్తగా హరిత హైడ్రోజన్ ఫోరమ్ ఏర్పాటు తోపాటు ఆఫ్‌షోర్ పవన విద్యుత్ వాణిజ్య సదస్సును కూడా నిర్వహించాలని నిర్ణయం చాయి. పెట్టుబడులను పెంచుకునేందుకు జిఐ ఒప్పందం కూడా జరిగింది. టెక్నాలజీ, ఇన్నో వేషన్‌పరంగా వాల్యూచైన్‌ను మరింత వృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్ మధ్యప్రాచ్య యూరోపియన్ ఎకనమిక్ కారిడార్(ఐఎంఇసి)ని వృద్ధిచేసేందుకు సయుక్తకృషి జరపాలని అంగీకారం కుదిరింది. ప్రపంచ వాణిజ్యంలో ఈ కారిడార్ ఏర్పాటువల్ల సుస్థిర వృద్ధి సాధిం చగలమని అన్నారు. ప్రధానిమోడీ ఉర్సులా వాండర్‌లేయెన్ ప్రతినిధిబృందం స్థాయిలోను, ద్వైపాక్షిక చర్చలు కూడా పూర్తిచేసారు. రెం డురోజుల పర్యటన కోసం ఉర్సులా ముందురోజే ఢిల్లీకి చేరుకున్న సంగతి తెలిసిందే.





# అసెంబ్లీలోకి రాకుండా అతిశీ కారు అడ్డగింత

## తీవ్ర నిరసనతో స్పీకర్‌కు లేఖ రాసిన ఢిల్లీ మాజీ సిఎం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** అసెంబ్లీ సమావేశాల సం దర్భంగా మరోసారి ఢిల్లీలో ప్రతిపక్ష నాయ కురాలు మాజీ సీఎం అతిశి మొర్లేనా ఆధ్వ ర్యంలో ఆప్ నేతలు నిరసనలు హోరెత్తించారు. అతిశి కారును అసెంబ్లీ ఆవరణలోనిక రానీ యకుండా సమీపంలో నిలుపుదలచేయడంతో ఆమె తీవ్ర ఆగ్రహా వేశాలు వ్యక్తంచేసారు. మంగళవారం అసెంబ్లీలో సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారన్న ఆరోపణలపై 21 మంది ఆప్ ఎమ్మెల్యేలను సస్పెండ్‌చేసారు. అంబేద్కర్, భగత్‌సింగ్ చిత్రపటాలను తొల గించారంటూ తీవ్ర నిరసన వ్యక్తంచేసిన ఆప్ ఎమ్మెల్యేలను సభనుంచి బయటకు పంపిం చేసారు. మేం జైభీం నినాదాలుచేస్తే మార్షల్స్ చేత మమ్మల్ని బయటికి గెంటించారని అతిశి ఆరోపించారు. బిజెపికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కంటే ప్రధానిమోడీయే ఎక్కువ అని భావిస్తోందని ఆమె ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్‌గుప్తాకు పరుషపదజాలంతో లేఖను రాసారు. ప్రతిపక్షానికి స్పీకర్ తీరని అన్యాయంచేసారని ప్రజాస్వామ్య విలువలు పరిరక్షించాలంటూ ఆమె లేఖలో పేర్కొన్నారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ క్రమశిక్షణ చర్యలు అమలవుతున్నాయని, కేవలం ప్రతిపక్ష ఎమ్మెల్యేలే టార్గెట్‌గా పనిచేస్తున్నారరని, అదే అధికారపక్ష నేతలను వెనకేసుకువస్తున్నారని ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ప్రసంగం సమయంలో బిజెపి ఎమ్మెల్యేలు మోడీ మోడీ అంటూ నినాదాలుచేసారని అప్పుడే విపక్ష ఎమ్మెల్యేలు జైభీం నినాదాలుచేసారని విపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్‌చేసి, తమ పార్టీ ఎమ్మెల్యేలకు వత్తాసుపలికారని ఆరోపించారు. అధికారపక్షాన్ని వెనకేసుకువస్తూ 21 మంది మా ఎమ్మెల్యేలనుమాత్రంమూడురోజులపాటుసస్పెం డ్‌చేయడం బిజెపి విదానాలు, పోకడలను రుజువుచేస్తోందన్నారు. ఆప్ సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శనకు దిగడంతో ఈ వివాదం మరింత ముదిరింది. గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపేందుకు వెళుతుంటే 200 మీటర్ల దూరంలోనే నిలిపివేసారని, ప్రజలిచ్చిన తీర్పు నకు, ప్రజాస్వామ్య విలువలను అవమానించే విధంగా స్పీకర్, ఢిల్లీప్రభుత్వ చర్యలున్నా యన్నారు. స్పీకర్ అంటే అసెంబ్లీకి గార్డియన్ వంటి వారని ఎమ్మెల్యేలందరికీ సమాన న్యాయంచేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై స్పీకర్‌కూడా స్పందించి అతిశికి జవా బిచ్చారు. మీ ఎమ్మెల్యేలు నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనేటట్లు మీరు కృషిచేయాలనిసూచించారు. విధ్వంసక చర్యలకు పాల్పడకుండా సభా కార్యకలాపాలకు అంతరాయం కలుగకుండా నిర్మాణాత్మక చర్చలకు ముందుకురావాలని ఆదిశగా మీ ఎమ్మెల్యేలను చైతన్యపరచాలంటూ స్పీకర్ మాజీ సీఎంకు జవాబిచ్చారు.

# ఆర్థిక రికవరీ కోసం దేవాలయాల ట్రస్టు బోర్డుల నుంచి నిధుల సాయం

## హిమాచల్‌లోని సుఖు ప్రభుత్వం నోటిఫికేషన్



**సిమ్లా, ఫిబ్రవరి 28:** హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేందుకు కొత్త దారులు అన్వేషిస్తోంది. వరుసవెంబడి కొండ చరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు వచ్చి రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసాయి. దీని తో ఆర్థిక సమస్యలనుంచి బయటపడేందుకు కూ డా దేవాలయాలు కొంత ఆర్థికనిధులు అంద చేయాలని, కొన్ని కీలక ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు హిందూ దేవాలయాలు నిధులు అందించాలని కోరింది. ఈ చర్యలపై మాజీ సీఎం జైరామ్ ఠాకూర్ తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. గతంలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా ఇలాంటి చర్యలకు పాల్పడలేదని, దేవాలయ ట్రస్టుల నిధులను బడ్జెట్‌లో ఉన్న పథకాలకు వినియోగించడం ఆమోదనీయం కాదని, రెగ్యులర్‌గా ప్రభుత్వ ఖర్చులకు దేవాలయ నిధు లు వాడటం అనేది హిందూ దేవాదాయ ధర్మా దాయ చట్టాన్ని అనుకూలంగా మలుచు కోవ డమేనని ఆయన ఆరోపించారు. గతనెల 29వ తేదీ రాష్ట్ర సామాజిక సాధికారత విభాగం కొన్ని వితరణ కార్యకలాపాలు, సంక్షేమ పథకాలకు గాను దేవాలయాలు తమ ట్రస్టు బోర్డులనుంచి నిధులు అందించాలని కోరుతూ నోటిఫికేషన్ జారీచేసింది. ముఖ్యమంత్రి సుఖ్ ఆశ్రయ్, ముఖ్యమంత్రి సుఖ్ శిక్షా యోజన పథకాలను ట్రస్టుబోర్డులునిధులు అందించాలని కోరింది. హిమాచల్‌ప్రదేశ్ హిందూ ప్రభుత్వ ఆధ్మాతిక సంస్థల ఛారిటబుల్ ఎండోమెంట్ చట్టం పరి ధిలోనే ఉందని అందువల్ల నిధులు అందిం చాలని నోటిఫికేషన్ జారీచేసారు. ఈ విరాళా లను ముందు దేవాలయ ట్రస్టుబోర్డులు ఆమో దం తెలపాలి. ట్రస్టులు అనుసరించే చట్టాలకు లోబడే ఈ నిధులు అందచేత ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. కొవిడ్ వంటి విపత్తుల సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరా ళాలు అందించడం అంటే అది ఆమోదనీ యమేనని ఇలా సంక్షేమపథకాలకు నిధులు అందించాలనికోరడం సనాతన ధర్మానికి విరు ద్ధమని ఆ సిద్ధాంతాలను అవమానిం చడమేనని మాజీసీఎం అన్నారు. హిమా చల్‌ప్రధేశ్ రాష్ట్ర చీఫ్ ప్రతిభాసింగ్ తీవ్రస్థాయిలో జైరామ్‌ఠాకూర్ వ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఒకమంచి ఉద్దేశ్యంతో మా ప్రభుత్వం పథకాలు చేపట్టిందని ప్రజ లనుంచి కూడా అవసరమైతే విరాళాలు తీసు కుంటామని కేవలం దేవాలయాలకే పరిమితం కాదని ఆమె చెప్పారు. ఆర్థికవనరులులేని చిన్నా రులకు మద్దతుగా వారికి విద్యాబుద్ధులు నేర్పిం చేందుకే ఈ చర్యలు చేపట్టామని చిన్నారుల సంక్షేమానికి ఎవ్వరైనా నిధులు అందించ వచ్చన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని రెవెన్యూ మంత్రి జగత్‌సింగ్ నేగి సమర్థించారు. ఇదేమీ చెడు సాంప్రదాయం కాదని ఆయన మాజీ సీఎం వ్యాఖ్యలను కొట్టిపారేసారు. ప్రకృతి వైపరీ త్యాల్లో కాలిబారి మందిర్ 25 లక్షల రూపాయల విరాళం2020లోనే అందించిందని గుర్తుచేసారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సుకు నిర్వహించిన కేబినెట్ సమావేశంలో జీతాలు, టిఎడిఎలు రెండు నెలల పాటు తీసుకోకూడదని నిర్ణయించారు. ఇది కేవ లం చిన్న మొత్తమే అయినా ఇదే స్ఫూర్తిగా మరి న్ని రావచ్చని ఎమ్మెల్యేలు కూడా ఇలాగే నిర్ణ యం తీసుకోవాలని సీఎం సుకు కోరారు.

# యుఎస్‌ను కుదిపేసిన సెక్స్ కుంభకోణంలో..మరో లిస్ట్!



**కుంభకోణం ఇదీ:** ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశ చూపించి ఫ్లోరిడా, న్యూ యార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివా సాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడే వాడనేది ప్రధాన ఆరోపణ. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి, మరో యువతిని ఆ బంగ్లాకు తెస్తే ఇంకొంత కమీషన్ ఇస్తానని ఆశ చూపేవాడిన అప్పట్లో బయటపడింది. దాదాపు రెండు దశా బ్దాల పాటు సాగిన ఈ చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది. నిందితుడిని అప్పుడు అరెస్టు చేసి కొన్ని నెలలు జైల్లో ఉం చారు. 2019లో 'మీ టూ' ఉద్యమం సమ యంలో మరోసారి ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు రావ డంతో అతడిని అరెస్టు చేశారు. అదే యేడాది ఆగస్టులో అతడు జైల్లోనే అనుమానాస్పద స్థితిలో మరణించాడు. అది ఆత్మహత్యగా పోలీ సులు తేల్చారు. ఎప్‌స్టీన్ మాజీ స్నేహితురాలు మాక్స్‌వెల్ ఈ దారుణాలకు సహకరించడంతో ఆమె ఇదివరకే 20 యేళ్ల జైలు శిక్షపడింది.

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణాన్ని ట్రంప్ సర్కారు మరోసారి తెరపైకి తెచ్చింది. ప్రముఖ పెట్టుబడిదారుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ పాల్పడిన ఈ దారుణానికి సంబంధించిన కీలక పత్రాలను ఆ దేశ జస్టిస్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసింది. దీనికి 'ది ఎప్‌స్టీన్ ఫైల్స్ : ఫేజ్ 1' అని పేరు పెట్టింది. ఇప్పటికే పలు విడతలుగా ఈ కుంభకోణంలోని ఫైల్స్ బహిర్గతం అయ్యాయి. తాజాగా వెల్లడైన వాటిలో కొన్ని కొత్త అంశాలున్నాయి. కాంటాక్ట్ లిస్ట్ జాబితా, ఫ్లైట్ లాగ్ సమాచారం, అతడికి వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలు ఉన్నాయి.

తాజా జాబితాల్లో ఇంగ్లిష్ రాక్‌బ్యాండ్ రోలింగ్ స్టోన్ సభ్యుడు మైక్ జాగర్, ప్రముఖ పాప్ గాయకుడు మైఖేల్ జాక్సన్, యాక్టర్ అలెక్ బాల్డ్‌విన్, అమెరికా ఆరోగ్య శాఖ మంత్రి ఆర్‌ఎఫ్ కెన్నడీ జూనియర్ తల్లి ఎథెల్ కెన్నడీ, న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ క్యుమో, సూపర్ మోడల్ నవోమీ క్యాంప్‌బెల్ వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. ఇక కెన్నడీ కుటుం బానికి చెందిన కెర్రీ టెడ్, డొనాల్డ్ ట్రంప్ మాజీ భార్య ఇవాన ట్రంప్, కుమార్తె ఇవాంక ట్రంప్ పేర్లు కూడా ఉన్నాయి. వీరంతా ఎప్‌స్టీన్ కస్ట మర్లు కాదని కాంటాక్ట్ లిస్ట్‌లోని పేర్ల జాబితాగా అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు ఎప్‌స్టీన్ వినియోగించే ప్రైవేట్ జెట్ 'లోలితా ఎక్స్‌ప్రెస్' ఫ్లైట్ లాగ్ జాబితాను బహిర్గతం చేసింది. వీటిల్లో అన్ని పేర్లు గతంలో లీకైన వాటిల్లో ఉన్నాయి.



# సిద్ధరామయ్యకూ 'శీష్‌మహల్'!

## ప్రజాధనం దుర్వినియోగమంటూ బిజెపి ఆరోపణలు!

**బెంగళూరు, ఫిబ్రవరి 28:** ఇప్పటికే ముడా స్కాం లో ఆరోపణలు ఎదుర్కొంటున కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్య మరో వివాదంలో ఇరు క్కున్నారు. ఆయన అధికారిక నివాసాన్ని 'శీష్ మహల్' తరహాలో పునరుద్ధరించడానికి ప్రజా పనుల విభాగం దాదాపు రూ.2.6 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వం వద్ద నిధులు లేవని పేర్కొంటూ మరో వైపు అధికారులు అనవసర ఖర్చులు చేస్తున్నారని బిజెపి ఎమ్మెల్యే ఉదయ్ గరు డాచార్ విమర్శించారు. రాష్ట్రాభివృద్ధికి సం బంధించిన మిగతా పనులు పూర్తిచేసిన తర్వాత ముఖ్యమంత్రి తన సొంత పనులు చేసుకో వడంపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ నిధులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం వాటిని ఇతర ప్రయోజనాలకు మరలిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇదేవిధంగా వ్యవహరిస్తే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం అధికారిక భవ నం పునరుద్ధరణలో భాగంగా రూ.1.7కోట్లను హెల్పర్ రూమ్‌లు, ఇతర నిర్మాణాలకు కేటా యించగా, రూ.89 లక్షలను ఎలక్ట్రికల్ అప్‌గ్రేడ్, ఎయిర్‌కండిషనింగ్ మొదలైన సదుపాయాల కోసం వినియోగించినట్లు ఆర్థిక శాఖ నుంచి నివేదికలు వెలువడడంతో ప్రతిపక్ష నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూముల వ్యవ హారంలో అక్రమాలకు పాల్పడినట్లు కర్ణాటక సిఎం సిద్ధరామయ్య ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యమంత్రి, ఆయన సతీమణి పార్వతి, బావమరిది మల్లికార్జున్‌పై కేసులు నమోదు కావటం, లోకాయుక్త ఎస్‌పి టి.జె.ఉద్దేశ్ నేతృత్వంలో విచారణ ప్రారం భ మైంది. అయితే తాజాగా దీనిపై విచారణ జరి పిన లోకాయుక్త పోలీసులు ఆయనకు వ్యతి రేకంగా ఆధారాల్లేవని పేర్కొన్నారు.

# ఉగ్రవాద సంస్థలు హమాస్, లష్కరే గ్రూప్‌లకు యుఎస్ ఎయిడ్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించే యుఎస్ ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవు తున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వేలమంది యుఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు వేశారు. అయితే యుఎస్ ఎయిడ్ ఫెడరల్ ఉద్యోగులపై హౌస్ కమిటీ విచారణ సందర్భంగా సమర్పించిన నివేదికలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసినప్పటి నుంచి ఇప్పటివరకు యుఎస్‌ఎయిడ్ నుంచి ఆ ఉగ్రవాద సంస్థకు 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం అం దినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో ఈ నిధులు కేటాయించినట్లు వెల్లడించింది. ఈ సంస్థ నుంచి భారత్ వ్యతిరేకి, యుఎస్ ఉగ్ర సంస్థగా ముద్ర వేసిన ఫలా ఎ ఇన్సానియత్ ఫౌండేషన్‌కు (ఎఫ్ఐఎఫ్) సైతం నిధులు వెళ్లాయని.. ఇది పాకిస్థాన్‌లోని లష్కరే తోయిబా కోసం పనిచేసే ఓ విభాగమని నివేదికలు వెల్ల డించాయి. 26/11 ముంబయి ఉగ్రదాడి సహా దేశవ్యాప్తంగా పలు ఉగ్రదాడులకు ఎల్‌టిఇ బాధ్యత బాధ్యత వహించిన విషయం తెలిసిందే. వీటిపై అగ్రదేశం నిషేధం విధించినప్పటికీ యు ఎస్‌ఎయిడ్ ఈ సంస్థలకు నిధులు సమకూ రుస్తుండడం గమనార్హం.

యుఎస్‌ఎయిడ్‌కు మిషిగాన్‌లోని ఇస్లామిస్ట్ స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ రిలీఫ్ అండ్ డెవలప్‌మెంట్ (హెచ్‌హెచ్‌ఆర్‌డి)తో సం బంధాలు ఉన్నాయని దీని ద్వారా ఉగ్రవాద సం స్థ ఎఫ్ఐఎఫ్ సహా పలు జిహాదీ సంస్థలకు నిధు లు మంజూరు చేసిందని మిడిల్ ఈస్ట్ నిపుణుడు అమ్జద్ తాహా వెల్లడించారు.





డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖర్చులను తగ్గించడానికి పనిచేస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ అనేకమంది ఉద్యోగులను తొలగించింది. అయితే యుఎస్‌ఎయిడ్ ద్వారా అనవసర వృథా ఖర్చులు పెరుగుతున్నాయని మస్క్ ఆరోపించగా ఆయన వ్యాఖ్యలను ట్రంప్ సమర్థించారు. యు ఎస్ ఎయిడ్ ద్వారా ప్రపంచ దేశాలకు అమెరికా అందిస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

# నా చావుతోనైనా మగాళ్లగురించి పట్టించుకోండి!

## కదిలించిన టిసిఎస్ టెక్కీ ఆత్మహత్యకు ముందు విడియో



**ఆగ్రా(యుపి),ఫిబ్రవరి28:** వివాహ వ్యవస్థలో దాంపత్య జీవితంలో భార్యాభర్తల్లో తప్పులన్నీ భర్తలవైపే చూపిస్తున్నారని, మగాళ్లగురించికూడా ఈ వ్యవస్థ పట్టించుకోవాలని టిసిఎస్ టెక్కీ ఆత్మహత్యచేసుకుంటూ రూపొందించిన విడి యోలో వెల్లడించడం సంచలనం కలిగించింది. మానవ్ శర్మ అనే ఈ టిసిఎస్ ఉద్యోగి తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈనెల 24వ తేదీనే ఈ సంఘటన జరిగింది. ఆ తర్వాత శర్మ సోదరి మానవ్‌శర్మ ఫోన్‌నుంచి విడియోను గుర్తించి వాటిని పోలీసులకు పంపించి ఫిర్యాదుచేసింది. తనపై తన భార్య అమానవీయంగా వ్యవహరించిందని, తన భార్యవల్లనే చనిపోతున్నానని పేర్కొంటూ విడియో చిత్రీకరిస్తూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏడునిమిషాల విడియోలు తన బాధతలన్నింటినీ చెప్పుకున్నాడు. తన భార్య వేరొకరితో రొమా న్స్ చేస్తోందని, ఇది ఎంతమాత్రం సహించలేక పోయానని అధికారులకు ఈ విడియోలోనే వాంగ్మూలం ఇస్తున్నానని చెప్పాడు. చట్టాలు మగాళ్లను కూడా రక్షించేందుకు పూనుకోవాలని ప్రాధేయపడినట్లు కనిపిస్తోంది. సమయం అం దరికీ వస్తుంది అప్పుడు ఎవ్వరూ మగాళ్లని విమ ర్శించలేరని ఆ విడియోలో గద్గద స్వరంతో చెపు తున్నట్లు ఉంది. నాభార్య వేరొకరితో ఉంది కానీ నేనేం చేయను. నేను చనిపోవడం తప్ప మరేం చేయాలి అంటూ వ్యాఖ్యలు చేసాడు. నేను పో తున్నా కనీసం మగాళ్లగురించి ఇప్పటి నుంచయినా పట్టించుకోండి అంటూ విడియోను ఫోన్‌లో రికార్డు చేసి చనిపోయినట్లు తేలింది. రానురాను మగాళ్లందరూ ఏకాకులుగా మారి పోతున్నారని, నేను వెళ్లిన తర్వాత అయినా మగాళ్ల సంక్షేమం పట్టించుకుంటారని ఆశి స్తున్నా, అసలు నేను ఇప్పటికే ఆత్మహత్య చేసుకుని ఉండాల్సింది అంటూ బాధను వెళ్ల గక్కాడు. అయితే భర్త చేసిన ఆరోపణలపై శర్మ భార్య నికిత అవన్నీ నిజం కాదని కొట్టివేసింది. తనను తాగివచ్చి తరచూ కొట్టేవాడని, హింసిం చేవాడని, అత్తమామలకు కూడా చెప్పానని, ఆయన సోదరికి కూడా వివరించానని అయినా పరిస్థితుల్లో మార్పులేదని వెల్లడించింది. తనను కొట్టి హింసించి మా తల్లితండ్రుల వద్ద వదిలేసి వెళ్లాడని ఆయన ఆత్మహతకు తాను కారణం కాదంటూ మరో విడియోలో పేర్కొంది. పోలీ సులు మాత్రం శర్మ సోదరి అందించిన విడియో ఆధారంగా నికితపై కేసులు నమోదు చేసారు. ఇరువైపులా సమగ్ర దర్యాప్తు జరుపుతామని ప్రకటించారు.

# బంగ్లాదేశ్ పాఠ్యాంశాల్లో మార్పులు

## ఇందిరాగాంధీ ఫొటో తీసేసి.. భారత్ పాత్ర తగ్గింపు



**ఢాకా, ఫిబ్రవరి 28:** రానున్న విద్యా సం వత్సరానికి గానూ పాఠశాల విద్య పాఠ్యాంశాల్లో కీలక మార్పులు చేసింది బంగ్లాదేశ్ నేషనల్ కరికులమ్ అండ్ టెక్స్ట్‌బుక్ బోర్డు. అన్ని పాఠ్య పుస్తకాల్లో నుంచి మాజీ ప్రధాని షేక్ హసీనా అనే పేరును పూర్తిగా తొలగించింది. దీంతోపాటు బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రాలను కూడా తొలగించడం చర్చనీయాంశమైంది. అంతేగాక, బంగ్లా స్వాతంత్ర్య ఉద్యమంలో భారత్ పాత్రను తగ్గిస్తూ కొత్త పుస్తకాల్లో మార్పులు చేయడం గమనార్హం. 1972 ఫిబ్రవరి 6న కోల్‌కతా ర్యాలీలో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ, ముజిబుర్ రెహమాన్ పాల్గొని ప్రసంగించారు. ఆ తర్వాత అదే యేడాది మార్చిలో ఇందిర ఢాకాలో పర్యటించారు. ఈ రెండు సంఘ టనలకు సంబంధించి ఫొటోలు ఇప్పటివరకు చరిత్ర పుస్తకాల్లో ఉండగా.. సవరించిన పాఠ్యాం శాల్లో వీటిని తొలగించారు. అయితే 1971 నాటి యుద్ధంలో భారత ఆర్మీ, ముక్తివాహిని పాల్గొన్న అంశాలు, ఆ యేడాది డిసెంబరు 16న పాక్ సైన్యం లొంగిపోయిన దృశ్యాలను కొత్త సిలబస్‌లో కొనసాగించారు.

ఇక, బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం రావడానికి భారత్ కారణమంటూ గతంలో దేశ చరిత్రలో పేర్కొన్నారు. తాజా సవరణల్లో ఈ అంశాన్ని మార్చారు. తొలుత భూటాన్ తమకు సాయం చేసినట్లు పేర్కొన్నారు. అంతకుముందు అన్ని పాఠ్యపుస్తకాల వెనక పేజీలో మాజీ ప్రధాని షేక్ హసీనా సందేశం ఉండగా.. కొత్త పుస్తకాల్లో దాన్ని తొలగించారు. ఆమె తండ్రి రెహమాన్ నాయకత్వాన్ని కీర్తిస్తూ రాసిన అంశాలను కూడా తగ్గించారు. దాని స్థానంలో స్వాతంత్ర్య ఉద్య మంలో పాల్గొన్న ఇతర రాజకీయ నేతల ప్రస్తావనను చేర్చారు.

తాజా సవరణలతో ప్రైమరీ, సెకండరీ, ఉన్నత విద్యకు సంబంధించిన 441 పుస్తకాల్లో మార్పులు చేయాల్సివస్తోంది. 2025 విద్యా సంవత్సరానికి గానూ 40 కోట్లకుపైగా కొత్త పుస్తకాలను ముద్రించనున్నట్లు తాత్కాలిక ప్రభుత్వంలోని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. దీనిపై ఎన్‌సిటిబి ఛైర్‌పర్సన్ రీజుల్ హసన్ మాట్లాడుతూ.. 2012 కరికులమ్ ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా సవరణలు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.

# ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన మంచు చరియలు

## 41 మందికిపైగా చిక్కుకున్న కార్మికులు

**దెహ్రాడూన్, ఫిబ్రవరి 28:** ఉత్తరాఖండ్‌లో పెను ప్రమాదం జరిగింది. కొన్నిరోజులుగా భారీగా మం చుకురుస్తుండటంతో శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడ్డాయి. వాటికింద పదుల సంఖ్యలో కార్మికులు చిక్కుకుపోయారు. బద్రీనాథ్‌ధామ్‌లోని జాతీయ హైవేపై ఈ దుర్ఘటన జరిగింది. పోలీసులు, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సిబ్బందిఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. కార్మికులు అక్కడ రోడ్డునిర్మాణపనులు చేస్తుండగాప్రమాదం జరి గినట్లు తెలుస్తోంది. బద్రీనాథ్‌కు సమీపంలో ఉన్న మనా గ్రామంలోని బిఆర్‌ఒ క్యాంప్‌కు సమీ పంలోనే ఈదుర్ఘటన జరిగింది. మొత్తం 57 మంది కార్మికులు మంచు చరియల కింద చిక్కు కుపోయినట్లు బిఆర్‌ఒ ఈఈ సిఆర్‌మీనా తెలి పారు. వారిలో 16 మందిని రక్షించి క్యాంప్‌కు తరలించారు. వీరిలోనలుగురిపరిస్థితి విషమంగా ఉంది. మిగిలిన 41 మంది కోసం గాలిం పుచర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలం లో అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచామని మంచు దట్టంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నట్లు బిఆర్‌ఒ అధి కారులు వెల్లడించారు. ఈప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి స్పం దిం చారు. సహాయక చర్యలు వేగంగా జరుగు తు న్నాయని, కార్మికులను సత్వరమే రక్షిస్తా మ న్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్‌తోపాటు ఆర్మీకూడా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది. ఘటన జరిగిన మనా గ్రామం బద్రీ నాథ్‌కు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉందని, భారత టిబెట్ సరిహద్దును ఆనుకుని సముద్రమట్టానికి 3200మీటర్ల ఎత్తులో ఉందని బిఆర్‌ఒ అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే శుక్రవారం అర్థరాత్రివరకూ 20 సెంటీమీటర్లమేర భారీ వర్షం కురుస్తుందని వాతావరణశాఖ హెచ్చ రించింది.




# మూడురాష్ట్రాల్లో వర్షంలా కురుస్తున్న మంచు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:**దేశంలోని మూడు రాష్ట్రా ల్లో భారీగా మంచుకురుస్తోంది. జమ్ము కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మంచు తీవ్రంగా కురుస్తున్నది. ఉష్ణోగ్ర తలు కనిష్ట స్థాయికి పడిపోయాయి. అక్కడ రోడ్లన్నీ శ్వేత వర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హి మపాతం పేరుకుపోవడంతో అధికారులు రహ దారులన్నింటినీ మూసివేసారు. జమ్ముకా శ్మీర్‌లో చాలాప్రాంతాల్లో కొండచరియలు విరిగి పడుతున్నాయి. అప్రమత్తమైన అధికారులు జమ్ముశ్రీనగర్ జాతీయ రహదారిని మూసి వేసారు. ఉద్దంపూర్‌వద్ద రహ దారిపై భారీ సం ఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధి కారులు రోడ్లపై పేరు కు పోయిన మంచును తొలగిస్తున్నారు. హిమా చల్‌ప్రదేశ్‌లోని లేహ్, స్పిటి సహా పలుప్రాం తాల్లో నిరంతరం మంచువర్షంగా కురుస్తోంది. దీనితో ఇళ్లు వాహ నాలు రోడ్లు చెట్లపై దట్టంగా మంచుపేరుకపోయింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో తాజాగా వర్షం కురిసింది.

# 3వ త్రైమాసికంలో తగ్గిన జిడిపి వృద్ధి

## భారత్ ఆర్థికవృద్ధి 6.2% మాత్రమే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత్ ఆర్థికవృద్ధి మూడో త్రైమాసికంలో 6.2శాతానికి తగ్గింది. 2024-25 ఆర్థికసంవత్సరంలో ఉత్పత్తి, మైనింగ్ రం గాల్లో పనితీరు మందగించడంవల్లనే మూడో త్రైమాసికంలో వృద్ధి మందగించిందని కేంద్ర అర్థగణాంకశాఖ ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే త్రైమాసికంలో 9.5శాతం ఆర్థిక వృద్ధిని సాధించింది. భారత ఆర్థికవృద్ధి జులై సెప్టెంబరుత్రైమాసికంలో 5.6శాతంగా ఉన్నట్లు తేలింది. అర్థగణాంకశాఖ రెండో ముందస్తు అం చనాల్లో దేశ ఆర్థికవృద్ధి 2024-25 సంవ త్సరంలో 6.5శాతం ఉంటుందని అంచనా వేసింది. అంతేకాకుండా ప్రస్తుత ఆర్థిక సం వత్సరంలో ఆర్థికవృద్ధి పరంగా తొలివిడత వేసిన ముందస్తు అంచనాలు ఈ ఏడాది జనవరిలో విడుదలచేసింది. ఎన్ఎస్ఒ సవరించిన జిడిపి వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరానికిగాను 9.2 శాతంగా ఉంటుందని, అంతకుముందు 8.2 శాతంగా ఉంటుందని ప్రకటించింది.



# 15 మంది ఆర్ఎంపిలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కేసులు

## పరిధిని మించి వైద్యం చేస్తున్నట్టుగా గుర్తించిన అధికారులు

## హైదరాబాద్‌లో 10 మంది, గజ్వేల్‌లో ఐదుగురు నకిలీ వైద్యులపై కేసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్(టిఎంసి) కేసుల పర్వం కొనసాగిస్తోంది. తాజాగా రాష్ట్రంలో శుక్రవారం సైతం నకిలీ వైద్యులపైన కేసులు నమోదు చేసింది. ఇప్పటి వరకు 400 మందికి పైగా కేసులు నమోదు చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపీ/ పీఎంపీలపై కేసులు నమోదు చేస్తున్నప్పటికీ.. వారు తమ తీరు మార్చుకోకుండా పరిధికి మించి వైద్యంచేస్తూ పేద, అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని సొమ్ము చేసుకొని.. వారి ఆరోగ్యాలతో ఇంకా ఆడుకుంటూనే టీఎంసీ వైద్యులు చెబుతున్నారు. గత నెలలో జీడిమెట్ల, మియాపూర్, గజ్వేల్ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఎంసి చట్టం 34, 54 టిఎస్ఎంపిఆర్ చట్టం 22 ప్రకారం కేసులు నమోదు చేశామని, వారి పరిధిదాటి వైద్యం చేసే ప్రతి ఒక్కరి పైన కేసులు నమోదు చేస్తున్నామని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ డాక్టర్ జి శ్రీనివాస్ తెలిపారు.

రాష్ట్రంలో పూర్తిగా ఎన్ఎంసి చట్టాన్ని అమలు చేస్తామని.. దానిపై తమ వైఖరిలో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. చాలా వరకు ఆర్ఎంపిలు ఎటువంటి విద్యార్హత లేకుండా ఎంబిబిఎస్ డాక్టర్ల వలె వారి పరిధిదాటి ఆశాస్త్రీయం గా, ఎటువంటి అవసరం ఉందని గుర్తించకుండా వారి వద్దకి వచ్చే అమాయక రోగులకు ఇష్టరీతినా ఆంటిబయోటిక్స్, స్టెరోయిడ్స్, నొప్పి నివారణ ఇంజెక్షన్స్ ఇవ్వడం వలన ప్రజారోగ్యానికి పెను ముప్పు పొంచి ఉందని టీఎంసీ వైద్యులు చెబుతున్నారు.

కాబట్టి వారి పరిధిదాటి వైద్యం చేసే ఆర్ఎంపిలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కఠినంగా వ్యవహరిస్తున్నట్టు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

ప్రజారోగ్యాన్ని పరిరక్షించె బాధ్యత మన అందరి పైన ఉందని, ఎన్ఎంసి చట్టం ప్రకారం ఎంబిబిఎస్ విద్య అభ్యసించకుండా అల్లోపతి వైద్యం చేయరాదని, ఆర్ఎంపి/పిఎంపి అని చెప్పుకునే నకిలీ వైద్యులు వారు మెడికల్ ప్రాక్టిషనర్ అని రాసుకునే అర్హతలేదని, ఎన్ఎంసి చట్టం, గతంలో కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎటువంటి విద్యార్హత లేని నకిలీలకు శిక్షణ ఇవ్వడం, వారికి గుర్తింపు ఇవ్వడం చట్ట విరుద్ధమని టీఎంసీ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ నరేష్‌కుమార్ తెలిపారు.



జాతీయ బిసి మహిళా సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొండా సురేఖ, చిత్రంలో మట్ట జయంతిగౌడ్, గుజ్జ కృష్ణ తదితరులు

## ఢిల్లీలో 18న జాతీయ బిసి మహిళా సదస్సు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ ఒబిసి మహిళా సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతిగౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో చలోఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జాతీయ బిసి మహిళా సదస్సు ఏర్పాటు చేశారు. సదస్సు పోస్టర్‌ను శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో మట్ట జయంతిగౌడ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, తంగెళ్లముడి నందగోపాల్, ఉదయ్ నేత తదితరులు మాట్లాడుతూ చట్ట సభలలో మహిళలకు కేటాయించిన 33 శాతంలో బిసి మహిళలకు 50శాతం సబ్‌కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. బిసి మహిళా సబ్ కోటకు రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్య, ఉద్యోగాలలో కూడా 50శాతం రిజర్వేషన్లను కల్పించాలని అన్నారు. మహిళల రక్షణ కోసం, సంక్షేమం కోసం మరిన్ని చట్టాలను తెవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పద్మలత, కీర్తిలత, శ్రీనివాస్, సుధాకర్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎప్‌సెట్-2025 దరఖాస్తుల స్వీకరణ

### ఏప్రిల్ 4 తుది గడువు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఇంజినీరింగ్‌తోపాటు, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ కామన్‌ఎంట్రన్స్ టెస్ట్(ఈఏపీ సెట్)-2025 దరఖాస్తుల స్వీకరణ నేటి(శనివారం మార్చి 1) నుంచి ప్రారంభం కానుంది. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 25 నుంచి దరఖాస్తులను స్వీకరించాల్సి ఉన్నప్పటికీ.. స్థానికతపై స్పష్టత లేకపోవడంతో దరఖాస్తుల స్వీకరణను వాయిదా వేశారు. విద్యార్థుల స్థానికతకు సంబంధించి జీవో 15ను రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 27న జారీ చేయడంతో దరఖాస్తుల స్వీకరణకు లైన్ క్లియర్ అయింది. దీంతో దరఖాస్తులను నేటి(శనివారం) నుంచి స్వీకరించనున్నారు. ఎప్ సెట్-2025 నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 20న జారీ చేసిన విషయం తెలిసిందే. దరఖాస్తులను మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 4 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను ఏప్రిల్ 29, 30 తేదిల్లో నిర్వహించనుండగా.. ఇంజనీరింగ్ పరీక్షలను మే 2 నుంచి 5 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహాంచనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఒక సెషన్‌ను.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు మరో సెషన్‌ను కొనసాగించనున్నట్టు ఎప్ సెట్ అధికారులు ప్రకటించారు.

# మహిళలను అన్ని రంగాల్లో శక్తిమంతం చేయాలి



మహిళా పారిశ్రామికవేత్తల సదస్సును ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### గచ్చిబౌలి ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో ప్రారంభమైన ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మహిళలను అన్ని రంగాల్లో శక్తిమంతం చేయాలని, కుటుంబ నిర్మాణకర్తలు నేడు సమాజాన్ని తీర్చిదిద్దే వారుగా ఎదుగుతున్నారని గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజి నీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎస్కి)లో కాన్ఫిడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రె న్యూర్స్ (సిఒడబ్ల్యుఇ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల ఉమెన్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంట్ర ప్రెన్యూర్‌షిప్ సదస్సును శుక్రవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి మహిళలను విద్య, వాణిజ్యం, పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. వికసిత మహిళలు లేకుండా వికసిత భారత్ ఊహించలేమని అన్నారు. నేడు గ్రామీణ మహిళలు జాగ్రుతం అవుతున్నారని, అంది వచ్చిన అవకాశాలను సద్వి నియోగం చేసుకుంటూ వారు ఎంచుకున్న రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. గతంలో హోమ్ మేకర్స్‌గా ఉన్న మహిళలు ఫ్యామిలీ మేకర్స్‌గా రాణించారని, నేడు సొసైటీ మేకర్స్‌గా విజయం సాధిస్తున్నారని తెలిపారు. మహిశా పారిశ్రామికవేత్తలు నేడు అందుబాటులో ఉన్న టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ద్వారా వ్యాపార సాధికారత సాధించాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా లింగ అసమానతలను తగ్గించుకోవాలన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని వ్యాపారాలను విస్రుతం చేసుకునేలా మహిళలు ఆలోచించాలని సూచించారు. వ్యాపార రంగంలో వస్తున్న మార్పులు, సరికొత్త ఆలోచనలు, అంతర్జాతీయ సహకార భావనను పెంపొందించేందుకు ఇటువంటి సదస్సులు ఉపయోగ పడుతాయని అన్నారు. పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సదస్సులో పాల్గొని మాట్లా డుతూ మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు అభివ్రుద్ధి చెంది రాష్ట్ర ఆర్థిక పురోగతిని అభివ్రుద్ధి చేయాలన్నారు. మహిళలను సంపద స్రుష్టించే వారిగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ఇంధిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ పథకం కింద ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల బ్యాంకు లింకేజీలు అనుమతిస్తామని తెలిపారు. రెండు రోజులపాటు కొనసాగనున్న ఈ సదస్సులో గ్రామీణం నుంచి గ్లోబల్ మార్కెట్ల వరకు వివిధ అంశాలపై 8 ప్యానెల్ చర్యలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ మెర్సీ ఎపావో, మెరు ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకురాలు మేఘనారావు, అపోలో ఆసుపత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి, మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు సరోజ్ బజాజ్, యుకె కాన్సులేట్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్, సిఒడబ్ల్యుఇ జాతీయ అధ్యక్షురాలు లలిత ఆలూరి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించిన సిఎస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వచ్చే నెల 6, 7 తేదీల్లో దోమలగూడ లోని ప్రభుత్వ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గ్రౌండ్‌లో క్రీడలు, సాంస్క్రుతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ (టీజీఒ) చైర్ పర్సన్ డాక్టర్ జీ దీపారెడ్డి, కన్వీనర్ జె సుజాత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకల వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ముగింపు ఉత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు హాజరు కానున్నట్లు తెలిపారు. వేడుకలలో మహిళా, ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

## మెడికల్ సీటు వచ్చిందనే ఆనందం తీరేలోపే

## దైవదర్శనానికి వచ్చిన ఇద్దరు యువకులు మృత్యువాత

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ కుమారుడు తల్లిదండ్రుల కోరిక మేరకు కష్టపడి చదివి మెడికల్ కళాశాలలో సీటు సంపాదించాడు..! తమ కుమారుడు వైద్యుడు అయ్యి రోగుల పాలిట దైవంగా నిలుస్తాడని కలలు కన్నారు ..! కానీ దైవంలో కలిసి పోతాడని కలలో కూడా ఊహించి ఉండరు ..! తమ కుమారుడు సాధించిన విజయం పట్ల బంధువులకు, స్నేహితులకు ఆ తల్లిదండ్రులు గొప్పగా చెప్పుకున్నారు ...! అందరూ ప్రశంసలతో ముంచెత్తారు ..! భద్రాద్రి రామయ్య పాదాల చెంతనే సీటు రావడంతో మొక్కులు తీర్చుకునేందుకు భద్రాచలానికి వచ్చారు ...! వీరి ఆనందాన్ని విధి ఓర్వలేకపోయిందో ఏమో ...! ఆ ఆనందం తీరకముందే కాలం జల రూపంలో కాటేసింది ..! చేతికి అంది వచ్చిన తమ కుమారుడు శవమై వారి కళ్ళ ముందు కనిపించగానే ఆ తల్లిదండ్రులు నిర్ఘంతపోయారు..! అప్పటి వరకు మొఖం మీద చిరునవ్వుతో ఆడుతూ .. పాడుతూ ... తమ కళ్ళ ముందే ఉన్న తమ కుమారుడు మృతదేహంగా మారి నలుగురు మోసుకు వస్తుంటే ఏమీ జరుగుతుందో అర్థం కాలేని ఆ తల్లిదండ్రులు దైనమాలో పడిపోయారు ..! తమ కుమారుడి మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకురాగానే ఆ తల్లిదండ్రులు గుండెలు పడిలేగా రోధించారు ..! ఆ రోధనలు చూపరులను సైతం కన్నీళ్లు పెట్టించాయి. వివరాలలోకి వెళితే .. వికారాబాద్‌కు చెందిన హరిప్రసాద్ (18) భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని మెడికల్ కళాశాలలో సీటు సంపాదించాడు. దీంతో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి మొక్కులు సమర్పించుకుందామని తన తల్లిదండ్రులు, తన సోదరి భర్త అయిన పవన్‌కుమార్ (22), అత్తయ్యలతో కలిసి శుక్రవారం భద్రాచలంకు విచ్చేశారు. ముందుగా గోదావరి స్నానం ఆచరిద్దామని గోదావరి వద్దకు వెళ్ళాడు. తన బావ పవన్‌కుమార్‌తో కలిసి జనాలు ఎవ్వరూ లేని చోట స్నానం చేద్దామని గోదావరిలోకి దిగారు. లోతును అంచనా వేయకుండా ముందుకు వెళ్ళడంతో గల్లంతయ్యారు. గమనించిన హరిప్రసాద్ తండ్రి కాపాడేందుకు వెళ్ళి అతను కూడా మునిగిపోసాగాడు. ఒడ్డున ఉన్న హరిప్రసాద్ తల్లి బిగ్గరగా అరవడంతో అక్కడే ఉన్న జాలర్లు వెంటనే స్పందించి తండ్రిని కాపాడారు. కానీ గల్లంతైన హరిప్రసాద్, పవన్‌కుమార్‌ల ఆచూకీ లభ్యం కాలేదు. దాదాపు గంట సేపు ప్రయత్నించగా మృతదేహాలు లభ్యం అయ్యాయి. దీంతో విషయం తెలుసుకున్న పట్టణ సీఐ బరపాటి రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# నేటి నుంచి లాసెట్, పిజి లాసెట్ దరఖాస్తుల స్వీకరణ

### ఏప్రిల్ 15 తుది గడువు..

### జూన్ 6న పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సులైన 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్- 2025కి సంబంధించిన టిజి లాసెట్-2025తోపాటు పిజి లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పిజి లాసెట్-2025 దరఖాస్తులను నేటి(శనివారం- మార్చి 1) నుంచి స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 25న జారీ చేశారు. దరఖాస్తులను నేటి నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. లాసెట్, పిజి లాసెట్-2025ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. లాసెట్, పిజి లాసెట్ దరఖాస్తులను మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు స్వీకరించ నున్నారు. అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. అపరాధ రుసుం రూ. 500తో ఏప్రిల్ 25 వరకు, రూ. 1000తో మే 5 వరకు, రూ. 2000తో మే 15 వరకు, అపరాధ రుసుం రూ. 4000తో మే 25 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.

మే 20 నుంచి 25 వరకు దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 30 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను జూన్ 6న ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు నిర్వహించనున్నారు. పిజి లాసెట్, 5 సంవత్సరాల లాకోర్సులో ప్రవేశాల కోసం జూన్ 06న మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. టిజి లాసెట్ ఫీజును రూ. 900గా నిర్ణయించగా.. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 600గా నిర్ణయించారు. టిజి పిజి లాసెట్ ఫీజు రూ. 1100 కాగా.. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 900గా నిర్ణయించారు.

## దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలి

### రాజకీయ నాయకులు, బిసి సంఘాల నేతలు, మేధావుల డిమాండ్

### జనాభా దామాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి: కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టాలని.. బిసి హక్కుల సాధన సమితి నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజకీయ నాయకులు, బిసి సంఘాల నేతలు, బిసి మేధావులు డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లను కల్పించాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిజంగా బిసి బిడ్డ అయితే .. దేశ వ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టాలని రాజకీయ నాయకులు, బిసి సంఘాల నేతలు, బిసి మేధావులు డిమాండ్ చేశారు. తద్వారా జనాభా ప్రతిపాదికన చట్టసభలతో పాటు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేసి దశబద్దాల కాలంగా సామాజికంగా ఆర్థికంగా వెనకబాటుకు గురవుతున్న బిసి వర్గాలకి ప్రధాని ఒక బిసి బిడ్డగా న్యాయం చేయాలన్నారు. బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో దేశంలో జనగణనలో కుల గణన- బిసిలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు జనాభా ప్రతిపాదిక స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షత వహించగా.. సమావేశంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, రిటైర్డ్ ఐఎస్ అధికారి టి చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ప్రొఫెసర్ మురళి మనోహార్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఉత్పత్తి కులాలైన బిసిల వెనకబాటు తనం అంతం కావాలంటే వారికి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా ప్రభుత్వాలు చేయూతను అందించాల్సిన అవసరముందన్నారు. ఇందుకు ఏకైక మార్గం జనాభా దమాషా ప్రకారం బిసిలకు చట్టసభలతో పాటు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి.. ఆర్థిగంగా వారిని బలోపేతం చేసేందుకు బడ్జెట్ సైతం వారి జనాభా ఎంతో అంతా వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రాజకీయ ప్రయోజనాలకే బిఆర్ఎస్ నేతల ఆరోపణలు

### కృష్ణ బేసిన్‌లోని ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

### ఎస్ఎల్‌బిసిని పూర్తి చేస్తాం: మంత్రి జూపల్లి కృష్ణారావు




**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్‌రావుతో సహ బిఆర్ఎస్ నేతలు రాజకీయ ప్రయోజనాలు, తమ ఉనికి కోసమే బిఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని పర్యాటక, సాంస్క్రుతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ నేతలు బాధ్యతరహితంగా వ్యవహరిస్తున్నారని, ఎస్ఎల్‌బిసిపై నిస్సిగ్గుగా బిఆర్ఎస్ నేతలు దుష్ప్రచారాలు చేస్తున్నారని, ప్రకృతి విపత్తును కూడా రాజకీయం చేసి పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ఎస్ఎల్‌బిసి ప్రమాద ఘటనపై మా ప్రభుత్వం తక్షణమే స్పందించిందని, సిఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నారని, మంత్రులం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నామని వెల్లడించారు. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడేందుకు రెస్క్యూటీం శతవిధాల ప్రయత్నిస్తున్నారని, నిపుణుల బృందం సలహాలు, సూచనల మేరకే సహాయక చర్యలపై ముందుకుసాగుతున్నామని స్పష్టం చేశారు. ఎనిమిది మంది ప్రాణాలతో ముడిపడ్డ సంఘటన జరిగితే.. బిఆర్ఎస్ శవాల మీద పేలాలు ఏరుకున్నట్లు వ్యవహ రిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ టన్నెల్ ఏడుగురు చనిపోతే మీలాగా మేము శవ రాజకీయాలు చేయలేదని, అప్పుడు కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు సంఘటన స్థలానికి వెళ్లారా అంటూ ప్రశ్నించారు. కొండగట్టు బస్సు ప్రమాదం, పాలమూరు రంగారెడ్డి ప్రమాదం, శ్రీశైలం పవర్ హౌస్‌లో అగ్నిప్రమాదం వంటివి చోటు చేసుకున్నప్పుడు అప్పట్లో ముఖ్యమంత్రి, మంత్రులు సంఘటన స్థలానికివెళ్లడం కానీ, బాధితులను పరామర్శించిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. శ్రీశైలం పవర్ హౌస్‌లో ప్రమాదం జరిగితే అప్పుడు పిసిసి అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డిని అడ్డుకున్నారని, అయినా మా ప్రభుత్వం ఇప్పుడు బిఆర్ఎస్ నేతలను అడ్డుకోలేదని తెలిపారు. వందలాది కార్లలో మందిమార్బలంతో యుద్ధానికి వెళ్లినట్లు ఎస్ఎల్‌బిసి సందర్శనకు వెళ్లారని ద్వజమెత్తారు. సంఘటన జరిగిన వెంటనే ఎస్ఎల్‌బిసి ఎందుకు రాలేదని నిలదీశారు. కృష్ణ బేసిన్‌లోని సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందే గత బిఆర్ఎస్ ప్రభుత్వమని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం అందించే ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు విషయంలో రాద్ధాంతం చేయడం తగదని హితవు పలికారు. నల్గొండ ప్రజల సాగు, తాగునీటి కష్టాలు తీర్చే ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇతర సాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణంలో వందల కిలోమీటర్లు తవ్వామని గొప్పగా చెప్పుకునే హరీష్ రావు, ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును వారి హాయంలో ఎందుకు పూర్తి చేయలేదని?, ఎస్ఎల్‌బిసిలో ఇలాంటి ప్రమాదం జరుగుతుందని ముందే కలగన్నారా? లేదా ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు క్రెడిట్ వస్తుందని పూర్తి చేయలేకపోయారో ? ఆయన సమాధానం చెప్పాలన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు మెట్టు సాయి కుమార్, అల్లం భాస్కర్, గజ్జి భాస్కర్ పాల్గొన్నారు.



శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న మంద కృష్ణమాదిగ

## ఎస్సీలోని 59 కులాల్లో ఏ ఒక్క కులానికి అన్యాయం జరిగినా సహించేది లేదు

### ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలోని 59 కులాల్లో ఏ ఒక్క కులానికి అన్యాయం జరిగినా సహించేది లేదని, ఎన్ని సంవత్సరాలైన పోరాటం చేస్తామని, బాధితులకు అండగా ఉంటానని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చెప్పారు. వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా ఉందని, కాని పార్టీలోని మాల నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఎస్సీలోని ఉప కులాల ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని, కాని మాల కులస్తులే అడ్డుపడుతున్నారని ఆరోపించారు. వర్గీకరణకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పూర్తిగా సహకరించారని చెప్పారు. వర్గీకరణలో గ్రూప్1, గ్రూప్ 2, గ్రూప్ 3కి బదులుగా ఎబిసిడిలుగా గ్రూపులను ఏర్పాటు చేయాలని 59 కులాలకు న్యాయం జరగాలన్నారు. ఇందు కోసం వర్గీకరణ నివేదికలోని లోపాలను సవరించి అమలు చేయాలని ఈ మేరకు కమిషన్‌ను కోరడం జరిగిందని, కమిషన్ మార్చి 10వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని ఆయన తెలిపారు. నేతకాని కులాలనికి ఆర్‌డిఓ ద్వారా కాకుండా ఎంఆర్ఓ ద్వారా కులధృవీకరణ పత్రాలను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో వారికి న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటానన్నారు. ఈ సదస్సులో నేతకాని మహార్ సంఘం అధ్యక్షుడు రాజేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త టీచర్లకు ప్రారంభమైన శిక్షణ తరగతులు

### 12 వరకు కొనసాగింపు

### శిక్షణ సమయంలో పాఠశాలల్లో పాత టీచర్లతో బోధన

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డిఎస్‌సి-2024 ద్వారా కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకి శుక్రవారం నుంచి శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. కొత్తగా నియమితులైన సెకండరీ గ్రేడ్ టీచర్ల (ఎస్‌జిటి)లతోపాటు, స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ), పండిట్స్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకి 3 రోజులపాటు శిక్షణ ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ అధికారులు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా డిఎస్‌సి-2024లో నియమితులైన ఎస్‌జిటిలకు ఫిబ్రవరి 28 మార్చి 1, 3 తేదిల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించగా.. శుక్రవారం(ఫిబ్రవరి 28)న శిక్షణను ప్రారంభించారు.

శనివారం కొనసాగించి.. తిరిగి సోమవారం శిక్షణను పూర్తి చేయనున్నారు. మార్చి 4 నుంచి 6 వరకు స్కూల్ అసిస్టెంట్స్(ఎస్ఏ), పండిట్స్‌కి శిక్షణ ఇవ్వనున్నారు. మార్చి 10 నుంచి 12 వరకు స్పెషల్ ఎడ్యుకేషన్‌నటీచర్లకి శిక్షణ ఇస్తారు. 2024 డిఎస్‌సి ద్వారా ఎంపికైన కొత్త టీచర్లకి 3 రోజుల శిక్షణలో బాగంగా 5 వేల మంది ఎస్‌జిటిలకు శుక్రవారం శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

విద్యా సామర్థ్యాలు, పాఠ్య పుస్తకాలకు అనుగుణంగా బోధన తదితర 11 అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. కొత్త జిల్లాల కేంద్రాల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభయ్యాయి. జిల్లాల విద్యాశాఖ అదికారులు.. రిసోర్స్ పర్సన్స్ హాజరై కొత్త టీచర్లకి శిక్షణను ఇస్తున్నారు. ఒక్కో బ్యాచ్‌కి 40 నుంచి 45 మంది ఉపాధ్యాయుల చొప్పున బ్యాచ్‌గా ఏర్పాటు చేసి.. జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఎస్‌జీటీలకి కొత్త జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనుండగా.. స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ)తో పాటు మిగిలిన వారికి ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకి వెళ్ళే ఉపాధ్యాయులందరికి టీఏ/డీఏ సౌకర్యం కల్పించనున్నారు. శిక్షణ జరిగే తేదీల్లో ఉపాధ్యాయులకి ఎలాంటి సెలవులు ఇవ్వరాదని పాఠశాల విద్యాశాఖ డైరక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త టీచర్లకు 3 రోజుల పాటు శిక్షణ ఉన్నందున.. కొత్త టీచర్లు ఉన్న స్కూల్స్‌లోని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా.. స్కూల్స్ క్లోజ్ లేకుండా మండల పరిధిలో ఉన్న పాత టీచర్లనీ ఇతర స్కూల్స్‌కి (కొత్త టీచర్ల స్కూల్స్‌లో) 3 రోజుల పాటు వర్క్ అడ్జెస్ట్ చేయాలని అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులకు విద్యాశాఖ డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి ఆదేశించారు.



# తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామం

## దావోస్‌లో రికార్డు స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించాం

### ఢిల్లీలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** పెట్టుబడులకు యువ రాష్ట్రమైన తెలంగాణ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. యూరో పియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సులా ఒన్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన విందు సమా వేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరై భారతదేశ వాణిజ్య అభివృద్ధిలో తెలంగాణ పాత్రను, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అతిథులకు వివరించారు. సమావేశంలో యూరోపియన్ యూనియన్ కమిషన్ సభ్యులు, యూరప్ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత దేశంలోని 28 రాష్ట్రాల్లో వ్యాపార అనుకూల విధానాలు రూపొందించడం, క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో విశేష ప్రతిభ కనబరుస్తూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. పాలకులు మారడం సాధారణం, కానీ కొన్నిసార్లు కేవలం మార్పు కోసమే పాత విధానాలు రద్దు చేస్తామని అయితే తెలంగాణలో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉందన్నారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా ఒక ప్రభుత్వం తర్వాత మరో ప్రభుత్వం వచ్చినప్పటికీ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే విధానాలు కొనసాగించినట్లు తెలిపారు. గత సంవత్సరం క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ గత సర్కారు అమలు చేసిన మంచి విధానాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఒక సాధారణ పారిశ్రామిక విధానం ఉందని, అది పెద్ద కంపెనీలకు మేలు చేసే విధంగా ఉండేదన్నారు. తెలంగాణలో 'ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్' అందించడానికి రాష్ట్ర ప్రభు త్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్తు, పారిశుద్ధ్య వ్యవస్థ, రవాణా వంటి నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దావోస్ లోని ప్రపంచ ఆర్థిక వేదిక సమ్మిట్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. గత రెండు ఎడిషన్లలో తెలంగాణ రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించిందని వివరించారు. యూరో పియన్ యూనియన్ సభ్య దేశాలు మీ వ్యాపార, వాణిజ్య ప్రయోజ నాలను అభివృద్ధి చేసుకునేందుకు భారతదేశంలోని రాష్ట్రాలతో నేరుగా పని చేసుకునే సౌలభ్యం ఉందని వివరించారు.

# రాష్ట్రానికి నిధుల మంజూరు కిషన్‌రెడ్డి నైతిక బాధ్యత

## ఒక్క ప్రాజెక్టుకూ అనుమతిని, కేంద్ర నిధులను సాధించలేకపోయారు

## కిషన్‌రెడ్డి నిరక్ష్యం వహిస్తున్నారంటూ సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి విమర్శలకు బదులిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరు చేయడానికి కేంద్రానికి ఒక విధానం ఉంటుందని, సీఎం అవగాహనరాహిత్యంతో మాట్లాడుతున్నారన్న కిషన్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యత రహితమని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా, సమాఖ్య విధానానికి కట్టుబడి, పూర్తి పారదర్శకంగా పాలన సాగిస్తున్నామని లేఖలో సీఎం పేర్కొన్నారు. మెట్రో రెండో దశ, ఆర్ఆర్ఆర్, రీజనల్ రింగ్ రైలు, మూసీ పునరుజ్జీవనం, డ్రైపోర్టు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్ర విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టుల కోసం ప్రధాని, ఇతర కేంద్ర మంత్రులతో పాటు కిషన్ రెడ్డిని కూడా కలిసినట్లు లేఖలో ప్రస్తావించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో మొదటి దశ ప్రాజెక్టు చేపట్టిందని, రెండో దశ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నలుమూలలా అభివృద్ధి చేసే లక్ష్యంతో తమ ప్రభుత్వం 24 వేల 269 కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన ఐదు కారిడార్లకు ఆమోదం తెలపాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు హర్‌దీప్ సింగ్ పురీ, మనోహర్‌లాల్ ఖట్టర్‌తో పాటు కిషన్ రెడ్డిని కూడా కలిసి కోరినట్లు తెలిపారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే బెంగళూరు, చెన్నై మెట్రో రైలుకు కేంద్రం అనుమతిచ్చిందని సీఎం గుర్తు చేశారు. కీలకమైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సహకరించాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, మనోహర్ లాల్ ఖట్టర్‌తో పాటు కిషన్ రెడ్డిని కోరినట్లు ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలతో పాటు రీజనల్ రింగు రైలు అవసరం, ప్రాధాన్యతను ప్రధానితో పాటు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వివరించినట్లు తెలిపారు. ఏపీలోని బందరు పోర్టు నుంచి ఆర్ఆర్ఆర్ సమీపంలో ఏర్పాటు చేయనున్న డ్రైపోర్టుకు 17వేల కోట్ల రూపాయలతో గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మించాలని నితిన్ గడ్కరీ, కిషన్ రెడ్డిని కోరుతూనే ఉన్నట్లు ప్రస్తావించారు. హైదరాబాద్ సివరేజీ మాస్టర్ ప్లాన్, వరంగల్ భూగర్భ డ్రైనేజీకి అనుమతులో కోసం కిషన్ రెడ్డితో చర్చించి లేఖ రాసినట్లు సీఎం తెలిపారు. సమాఖ్య స్ఫూర్తితో ముఖ్యమంత్రిగా ప్రధాని, కేంద్ర మంత్రులను కోరడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాటా భరించేందుకు ముందుకొచ్చినట్లు వివరించారు. చెన్నై, బెంగళూరు మెట్రోకు ఆమోదం తెలిపిన కేంద్రం, తాము ఎన్నిసార్లు కోరినా హైదరాబాద్ మెట్రో రెండో దశను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గుజరాత్ సబర్మతీ, యూపీలో గంగా పునరుజ్జీవన ప్రాజెక్టును ప్రశంసిస్తూ వ్యాసాలు రాసిన కిషన్ రెడ్డి, మూసీ ప్రాజెక్టుపై మాత్రం విషం చిమ్మడం ద్వంద్వ వైఖరేనన్నారు. ఆర్ఆర్ఆర్, డ్రైపోర్టు, రీజనల్ రింగు రైలు విషయంలోనూ కిషన్ రెడ్డి పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని, అదే విషయం ప్రస్తావిస్తే తాను అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నానంటూ, అడిగి హామీలు ఇవ్వారా అంటూ విమర్శించడం అభ్యంతరకరమన్నారు. గతంలో జైపాల్ రెడ్డి, వెంకటస్వామి కేంద్ర మంత్రులుగా హైదరాబాద్ మెట్రో రైలు, సింగరేణి కార్మికుల పింఛను వంటి సౌకర్యాలను కల్పించి తమదైన ముద్ర వేశారన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ప్రతిపాదించిన రాష్ట్ర ప్రాజెక్టులకు ఏ విధంగా సహకరిస్తారో చెబితే ప్రజలు సంతోషిస్తారు కానీ కేంద్ర మంత్రిగా ఏమీ సాధించలేదన్న ఒత్తిడితో ఎదురుదాడి చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి సంబంధించిన లక్ష 63వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు మంజూరుకు సహకరించాలని లేఖలో సీఎం కోరారు. మొత్తంగా ఈ లేఖలో మెట్రో ఫేజ్2, మూసీ పునరుజ్జీవనం, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం, దక్షిణ భాగానికి అనుమతులు, రీజినల్ రింగ్ రైలు, డ్రై పోర్ట్ నుంచి సీ పోర్ట్‌కు గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరుపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ఎత్తిచూపారు. చెన్నై, బెంగళూర్ మెట్రో విస్తరణకు అనుమతులు ఇచ్చి హైదరాబాద్‌ను విస్మరించిన తీరును లేఖలో వివరించిన సిఎం రేవంత్ రెడ్డి... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు హర్‌దీప్ సింగ్ పురీ, నితిన్ గడ్కరీ, మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిసిన తేదీలు, ఇచ్చిన వినతిపత్రాలను తన లేఖలో తెలియజేశారు. మూసీ పునరుజ్జీవనం ప్రాధాన్యాన్ని తెలియజేసేందుకు రాష్ట్ర అధికారుల బృందాన్ని కిషన్ రెడ్డి వద్దకు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఢిల్లీలో స్వయంగా కలిసి తెలంగాణకు సంబం ధించి రూ.1,63,559.31 కోట్లవిలువైన ప్రాజె క్టుల అను మతులు, నిధుల మంజూరుపై చర్చించిన విష యాన్ని లేఖలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి గుర్తు చేశారు.

# వేసవి విద్యుత్ అంతరాయం లేకుండా చూడండి

## ఇంధన శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూడాలని ఇంధన శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా స్పష్టం చేశారు. రబీ, వేసవికి అనుగుణంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్ సచివాలయంలో శుక్రవారం వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే మార్చిలో 17500 మెగావాట్ల చేరుకునే అంచనా ఉందని అందుకు తగ్గట్టుగా ప్రతి ఒక్క ఎస్ఈ తమ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, పూర్తిగా సమాయత్తం కావాల న్నారు. ఎప్పటికప్పుడు లోడ్ మానిటరింగ్ చేసు కుంటూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, సాగులో ఉన్న వ్యవసాయ పంటలకు ప్రాధాన్యత ఇస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ ర్జెన్సీ పవర్ రీస్టోర్ టీం వాహనాలను వాడుకో వాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన యుద్ధప్రాతిపదికన పున్నరుద్ధరించాలని చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్ర చరిత్రలో రికార్డు స్థాయిలో గణనీయంగా ఈ నెల 26న 16601 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ చేరుకున్నప్పటికీ నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందించా రన్నారు. ఈ వేసవిలో అంచనా వేసిన పీక్ లోడ్ డిమాండ్‌ను తీర్చడానికి మరియు ఏవైనా సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి ఫీల్డ్ ఇంజనీర్లు సిద్ధంగా ఉండాలన్నారు. ట్రాన్స్‌కో, పంపిణీ సంస్థలు సమన్వయంతో 24/7 వినియోగ దారులకు నిరాటంకంగా విద్యుత్ సరఫరా అందించేందుకు పూర్తిగా సన్నద్ధం కావాలని ఆదేశించారు. లైన్ క్లియరెన్స్ అవసరం ఉన్న చోట తక్కువ సమయంలో పూర్తి చేసేటట్టు చర్యలు తీసుకొని వినియోగదారులకు అంతరాయాల సమయాన్ని తగ్గించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, జిల్లా కార్యాలయాలు, మిషన్ భగీరథ లాంటి అత్యవసర సర్వీసులకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌కో సీఎండి డి. కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా అధికార భాషగా ఇంగ్లీషు

## త్వరలో ఉత్తర్వులపై ట్రంప్ సంతకం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికాకు రెండోసారి అధ్య క్షుడు అయిన తర్వాత ఎన్నో కీలకమైన సంచలన, విప్ల వాత్మక మార్పులు తెస్తున్న డొనాల్డ్ జాన్‌ట్రంప్ ఇపుడు మరొక కీలకమైన ఉత్తర్వులపై సంతకం చేయనున్నారు.



ఫెడరల్ స్థాయిలో అమెరికాకు ఇప్పటివరకూ ఎలాంఇ అధికార భాషలేదు. అందుకే ఇకపై ఇంగ్లీష్‌ను అధికార భాషగా గుర్తిస్తూట్రంప్ ఉత్తర్వులపై సంతకాలుచేస్తారని శ్వేతసౌధం అధికారులను ఉటంకిస్తూ వాషింగ్టన్‌పోస్టు కథనం ప్రచురించింది. అయితే ట్రంప్ ఎప్పుడు ఈ ఉత్తర్వులపై సంతకం చేస్తారనేది మాత్రం స్పష్టంచేయలేదు. అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో వేరువేరు భాషలు మాట్లాడుతుంటారు. అమెరికాకు ఎప్పటినుంచో వలస దారులు వస్తున్నారు. ఈ క్రమంలో వందలాదిభాషలు అమెరికాలో వాడుకలో ఉన్నాయి. 250 ఏళ్ల అమెరికా చరిత్రలో జాతీయ స్థాయిలోఅధికారభాష అంటూ ఏదీలేదు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ స్పానిష్ భాష ఎక్కువగా ఉంది. 2014లో శాసనసభలో విచారణసందర్భంగా వలసదారుల హక్కుల గురించి ఒక కార్యకర్త స్పానిష్ భాష మాట్లాడు తుండగా సెనేటర్ తీవ్ర అభ్యంతరం తెలిపాడు. స్పానిష్‌కాకుండా ఇంగ్లీషు మాట్లాడాలని డిమాండ్ చేసాడు. ఇక ఇపుడు ట్రంప్ ఇంగ్లీష్‌ను అధికార భాషగాచేస్తే అమెరికాలోని ఏ రాష్ట్రం కూడా వేరే భాషలను మాట్లాడే అవకాశం ఉండదు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయండి

## అధికారులకు డిప్యూటీ సీఎం విక్రమార్క ఆదేశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మూడు ఎకరాల వరకు రైతు భరోసా నిధుల విడుదలను వెంటనే పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ మేరకు దీనికి సంబంధించి శుక్రవారం ఉదయం ప్రజాభవన్‌లో అధికారులకు రైతు భరోసాపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా మూడు ఎకరాల లోపు లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో భరోసా నిధులు విడుదల చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకు గాను మూడు ఎకరాల లోపు రైతు భరోసా నిధులు అందని అర్హులైన రైతుల వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు.

# చురుకుగా సాగుతున్న వరంగల్ స్టేషన్ నిర్మాణం

## ఇప్పటికి 50 శాతం పనులు పూర్తి

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 28, పభాతవార్త:** 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' (ఏ.బి.ఎస్.ఎస్.) కింద తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను



వరంగల్ రైల్వే స్టేషన్ నమూనా

రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించ డానికి, వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరా భివృద్ధి చేయబడుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023, ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులను ఈ జాబితాలో చేర్చారు. వాటితో పాటుగా జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మి నళ్లలో రద్దీని తగ్గించ డానికి చర్లపల్లి స్టేషన్ సకల సౌకర్యాలతో అభి వృద్ధి చేయబడింది, నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యా మ్నాయ టెర్మినల్‌గా అవతరించింది. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరిం చడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. భారతదేశం అంతటా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లలో వరంగల్ రైల్వే స్టేషన్ ఒకటి. వరంగల్ రైల్వే స్టేషన్ గొప్ప చరిత్రతో, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగి మరియు ఆధునిక సౌకర్యాలతో, ఈ ప్రాంతం రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూనే ఉంది. ప్రయాణికుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 3 లిఫ్టులు 4 ఎస్కలేటర్ల ఏర్పాటు, ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదల, ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు, ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం. వెయిటింగ్ హాల్ అభివృద్ధి. స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించ డానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగ డానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల. స్టేషన్ ప్రాంతాలలో కళలు, సం స్కృతి చిత్రీకరణ. ప్రయాణీకులకు అను కూల మైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటివరకు మొత్తం 50 శాతం పైగా పనులు పూర్త య్యాయి. అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయా లని రైల్వే లక్ష్యంగా ముందుకెళ్లుతుంది.

# త్వరలో హెల్త్ టూరిజం పాలసీని తీసుకువస్తాం

## డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి సన్మాన కార్యక్రమంలో సిఎం కీలక ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 28:** తెలంగాణలో త్వరలో హెల్త్ టూరిజం పాలసీని తీసుకురానున్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎయిర్‌పోర్ట్ సమీపంలో 1000 ఎకరాల్లో హెల్త్‌క్యాంపస్‌ను ఏర్పాట్లు చేయనున్నట్లుగా తెలిపారు. రాష్ట్ర ప్రజలకే కాదు.. ఇతర దేశాలకు తెలంగాణలో సేవలందించేలా రాష్ట్రాన్ని హెల్త్ హబ్ గా మార్చాలన్నదే మా ప్రయత్నమని తెలిపారు. శుక్రవారం ఓ ప్రైవేటు హోటల్‌లో ఎఐజి హాస్పిటల్ చైర్మన్, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి నుంచి ఒక డాక్టర్‌గా నాగేశ్వర్‌రెడ్డికి అరుదైన అవకాశం దక్కిందని, పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులను దక్కించుకున్నారని అభినం దించారు. డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి భారతరత్నకు కూడా అర్హుడని తెలిపారు. దేశంలో మొట్ట మొదటి సారిగా ఆరోగ్యశ్రీద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు వైఎస్ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి పేదలకు వైద్యం అందిస్తోందని తెలిపారు.

# కెసిఆర్ వల్లే ఎస్ఎల్‌బిసికి ఈ దుస్థితి

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మీడియా సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మీద పెట్టిన శ్రద్ధలో 20 శాతం పెట్టినా ఎస్ఎల్‌బిసి పూర్తయ్యేదని శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి విమర్శించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులపై కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరంకు ఇచ్చిన అడ్వాన్స్‌లు ఎస్ఎల్‌బిసికి ఇస్తే ప్రాజెక్టు పూర్తి అయ్యేదని మండిపడ్డారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన ఘటనలు ప్రమాదంగా చూడాలే తప్ప రాజాకీయం చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ఇంతకు ముందు శ్రీశైలం పవర్ హౌజ్‌లో ప్రమాదం జరగలేదా? కాళేశ్వరంలో పంప్‌హౌస్‌లు మునిగి జనాలు చనిపోలేదా? అని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన శాసనమండలిలోని తన ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్ర, ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని సహాయ చర్యలు చేపడుతోందని చెప్పారు. రూ.2,048 కోట్ల అంచనా వ్యయంతో ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ టన్నెల్‌నిర్మాణానికి 2005 లో జయప్రకాషన్ కంపెనీకి గత ప్రభుత్వం అప్పగించడం జరిగిందని వివరించారు. 2008-09లో టన్నెల్ నిర్మాణ పనులు ప్రారంభమ య్యాయని, ఎస్ఎల్బీసీ టన్నెల నిర్మాణ ప్రారంభానికి ముందు చంద్రబాబు హయాంలో కమిటీ వేశారని, ఆ కమిటీలో నాతోపాటు ఆరుగురు సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. 2014 తరువాత కేసీఆర్ అసెంబ్లీ కమిటీ హాల్‌లో జానారెడ్డి సారథ్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి ఎస్ఎల్‌బిసి టన్నెల్ కోసం టిబిఎంపై చర్చించి చివరకు ప్రస్తుత పద్ధతిలోనే కొనసాగించాలని నిర్ణయించి కాంట్రాక్టర్‌కు రూ.100 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు.

# ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తాం

## అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తామని, కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. శుక్రవారం ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ 'రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎంఎస్ఎంఈ 2024: ఎ టోకెన్ ఆఫ్ గ్రాటిట్యూడ్ టూ గవర్న మెంట్ ఆఫ్ తెలంగాణ' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇండస్ట్రియల్ పార్కులో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే, సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించామని అన్నారు. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధిని అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీని తీసుకువచ్చినట్లు చెప్పారు. రుణాలు పొందడంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా ప్రత్యేక బృందాన్ని నియమించి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేశంలో ఎక్కు వ మంది కార్మికులు ఎంఎస్ఎంఈ రంగం లోనే ఉపాధి పొందుతున్నారని పేర్కొ న్నారు కానీ.. దురదృష్టవశాత్తు ఇప్పటీ వరకూ ఎంఎస్ఎంఈలకు ప్రత్యేకంగా పాలసీ అంటూ ఏదీ లేదు. రాహుల్ గాంధీ సూచనల మేరకు మేం ప్రత్యేకంగా పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా అధ్యయనం చేసి.. నిపుణులను భాగస్వామ్యం చేశ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలో ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందం తమిళనాడు, కర్ణాటకలో క్షేత్రస్థాయిలో పర్యటి స్తుంది. ఆయా ప్రభుత్వాలు దళిత పారి శ్రామిక వేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలపై ప్రత్యేకంగా అధ్యయనం చేస్తుంది. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, కడియం శ్రీహ రి, రాంచందర్‌నాయక్, మందుల సామేల్, వెడ్మ భోజ్జు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబి వలలో కూలీలైన్ హెచ్ఎం

## రూ.20 వేలు తీసుకుంటూ దొరికాడు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పాఠ శాలలో విద్యార్థి నులకు సెల్ఫ్‌డిఫెన్స్ నేర్పించేం దుకు ఎంపిక చేసిన లేడీ ఇన్‌స్ట్రక్టర్‌కు ప్రభుత్వం మంజూరు రూ.30 వేలు ఇవ్వాలంటే, తాను సంత కం చేయాలంటే కచ్చి తంగా తనకు రూ.20 వేలు లంచం ఇవ్వాలని, అప్పుడే తాను సంతకం చేసి ఆ డబ్బులు నీకు మంజూరు చేయిస్తానని వేదింపులకు గురి చేసిన కూలీలైన్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తాటి రవీందర్ ఏసీబీ అధికారుల వలలో చిక్కాడు. ప్రభుత్వం నియమ నిబంధనల మేరకు 50 మంది విద్యార్థులకు పైన ఉంటే వారికి ఆత్మరక్షణ గురించి శిక్షణ ఇవ్వడానికి వచ్చే ఇన్‌స్ట్రక్టర్లకు రూ.30 వేలు, అంతకంటే తక్కువ మంది విద్యార్థులు ఉంటే వారికి రూ.15 వేలు చొప్పున ఇస్తోంది. ఆ బిల్లులు మంజూరు కావాలంటే సదరు హెచ్ఎం బేరసారాలు చేయడంతో సదరు లేడీ ఇన్‌స్ట్రక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో దాడులు నిర్వహించి రూ.20 వేలు లంచం తీసుకుంటున్న హెచ్ఎంను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# ఇంటర్ పరీక్షలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి



శుక్రవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

## పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీగా 144 సెక్షన్ అమలు చేయాలి

## కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఈ నెల 5 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీ క్షలకు అన్ని శాఖల అధికారులు టీమ్ వర్క్‌తో పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. ఈ నె 5 నుంచి 25 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, హెచ్ఎండీఏ సర్ఫరాజ్ అహ్మద్, ఇంటర్ బోర్డు సీవోఈ జయప్రద బాయి, జిల్లా కలెక్టర్లు, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించ డానికి ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతనిస్తుందని సీఎస్ తెలిపారు. పరీక్షలు సజావుగా జరిగేలా చూసేందుకు అందరు అధికారులు టీమ్ వర్క్ చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 1532 పరీక్షా కేంద్రాలలో 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని, పోలీస్ స్టేషన్లలో ప్రశ్నాపత్రాల నిల్వ పాయింట్లను అందించడానికి కేంద్రాల చుట్టూ 144 సెక్షన్ విధించాలని, కీలకమైన ప్రదేశాలలో ట్రాఫిక్ సజావుగా సాగేలా చూడాలని సీఎస్ పోలీస్ శాఖను ఆదేశించారు. పోస్టల్ శాఖతో సమన్వయంతో సమాధాన పుస్తకాల(ఆన్సర్ బుక్‌లెట్) పార్శిళ్లను సురక్షితంగా, సకాలంలో పంపించేలా చూడాలని సీఎస్ కలెక్టర్లను ఆదేశించారు. మాల్‌ప్రాక్టీస్‌లకు పాల్పడిన అధికారులు, యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హెచ్చరించారు. ప్రత్యేక వైకల్యం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, దృష్టి లోపం ఉన్న విద్యార్థుల కోసం స్క్రైబ్‌లను సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని సీఎస్ ఆదేశించారు. టిజిఎస్ఆర్‌టిసి ద్వారా విద్యార్థులను వారి పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడానికి రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎస్ ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తగినంత ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర వైద్య సహాయం అందించాలని డీఎంహెచ్‌వోలను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించామని కృష్ణ ఆదిత్య తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సీఎస్ జిల్లా కలెక్టర్లతో భూ నియంత్రణ పథకం పురోగతిని సమీక్షించారు. ఇటీవల జారీ చేసిన జీవో 131 ద్వారా అనధికార ప్లాట్ల క్రమబద్ధీకరణకు మూడు ముఖ్యమైన మార్పులు చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను సరళీకృతం చేశామని, మార్చి నెలాఖరులోపు క్రమబద్ధీకరించాలనుకునే వారికి రిబేటు కూడా అందించామని సీఎస్ స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి తనిఖీలను త్వరగా పూర్తి చేయాలని సీఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి ఇష్టపడే వ్యక్తులకు మద్దతుగా కాల్ సెంటర్‌తో పాటు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని.. ఫీజు చెల్లింపు కోసం లేఖలు జనరేట్ చేయబడిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.


THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Government Company)
Regd. Office: Kothagudem- 507101, Telangana

E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services / Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in - or - https://scclmines.com

NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).

EST24O0145- Procurement of Man hole covers for HP Heaters at STPP, Jaipur, Mancherial, Telangana -15.03.2025 -12.01 PM. GM (E&M), STPP

NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.

CRP/CVL/SRP/TN-92/2024-25, Dt.24.02.2025 - Construction of Computer Lab Building at SC Polytechnic College in Srirampur Area, Mancherial Dist, Telangana State - Rs. 67,32,856/- - 11.03.2025 - 04.30 PM.

CRP/CVL/MNG/TN-93/2024-25, dt.25.02.2025 - Laying of Cement Concrete Pavement, RCC drains and Construction of 50 hours maintenance platform at New Base, Workshop at PKOC-II extension project, Manuguru Area, Bhadradri Kothagudem Dist, Telangana State - Rs. 4,84,54,939/- -12.03.2025 -04.30 PM.

CRP/CVL/KGM/TN-94/2024-25, Date.26.02.2025 - Construction of RCC drain along main road from BP Petrol bunk to Nursing college, Ambedkar Nagar colony, Kistaram village, Sathupalli, Khammam District, Telangana state - Rs. 75,08,894/- -13.03.2025 - 04.30 PM. GM (Civil)

RG-III/CVL/ET-83/24-25 - Repair to material stocking shed at CHP OCP-I,RG-III Area, Godavarikhani, Peddapalli (Dist), Telangana (State) - 11.03.2025 - 04.30 PM. Dy GM (Civil)/RG-III

PR/2025/ADVT/STPP/CVL/RG-III/18

DIPR.NO. 10741-PP/CL/ADVT/1/2024-25, DT: 28.02.2025



నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం, #3-6-666, బర్కాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం,
ఫోన్ 040-29701389, మొబైల్: 8885002445

NFL A Navratna Company

టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)
హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ల నియామకం కొరకు

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), అత్యంత ప్రధానమైన ఒక CPSU, తెలంగాణ రాష్ట్రం యొక్క వరంగల్, పెద్దపల్లి, మంచిర్యాల, కామారెడ్డి, ఆదిలాబాద్, జగిత్యాల, గద్వాల్ రేక్ పాయింట్స్ వద్ద 2 సంవత్సరాల యొక్క కాలానికి, NFL ఎరువుల కొరకు రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ నియామకానికి NFL ఉద్దేశిస్తోంది. టెండర్ వివరాలను వెబ్‌సైట్ www.nationalfertilizers.com మరియు URL: https://gem.gov.in/ నుండి వీక్షించవచ్చును మరియు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును. టెండర్ కొరకు దరఖాస్తు చేయడానికి చివరి తేది: 24.03.2025.

ఇ-టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. టెండర్‌కు సవరణ / చేర్పు ఏవైనా పై వెబ్‌సైట్స్‌పై మాత్రమే ప్రదర్శింపబడతాయి.

జోనల్ మేనేజర్

# 'కన్నప్ప' టీజర్ విడుదల

ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియా ఈవెంట్‌లో 'కన్నప్ప' టీజర్‌ను ఆవిష్కరించారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నటుడు, నిర్మాత విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ ఈ కార్యక్రమంలో సందడి చేశారు. సినిమా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీ వినయ్ మహేశ్వరి ఆధ్వర్యంలో ఈ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. ప్రత్యేకంగా ప్రదర్శించిన ఈ కన్నప్ప



టీజర్ అందరినీ ఆకట్టుకుంది. అక్కడి మీడియా ప్రతినిధులు కన్నప్ప టీజర్ మీద ప్రశంసలు కురిపించారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో డా.మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రం విజువల్ వండర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబో తోంది. శివుడి పాత్రలో నటించిన అక్షయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, 'మొదటగా కన్నప్ప ఆఫర్ నా వద్దకు వచ్చినప్పుడు రెండు సార్లు తిరస్కరించాను. కానీ భారతీయ సినిమా ప్రపంచంలో శివుడిగా నేను బాగుంటాను అని విష్ణు పెట్టుకున్న నమ్మకమే నన్ను ఈ సినిమా ఒప్పుకునేలా చేసింది. కన్నప్ప కథ చాలా శక్తివంతమైంది. ఎంతో లోతైన ఎమోషన్స్ ఉంటాయి. విజువల్ వండర్‌గా ఉండబోతోంది. ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను' అని అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ, 'కన్నప్ప కేవలం నాకు ఓ ప్రాజెక్ట్.. ఓ సినిమా కాదు.. ఇది నా జీవిత ప్రయాణం. నేను ప్రస్తుతం భారతదేశంలోని అన్ని జ్యోతిర్లింగాలను సందర్శిస్తున్నాను. కన్నప్ప కథతో నాకు ఆధ్యాత్మిక బంధం ఏర్పడింది. ఇది అచంచలమైన విశ్వాసం, త్యాగానికి సంబంధించిన కథ. ఈ ప్రయాణంలో అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి దిగ్గజాలు మాతో చేరడం నాకు చాలా గర్వంగా ఉంది. ఎందుకంటే భక్తి, దైవిక శక్తితో నిండిన ఈ కథ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి వ్యక్తికి చేరుతుందని మేము నమ్ముతున్నాం. ఇది సరిహద్దులను దాటి మానవాళి హృదయంతో మాట్లాడే చిత్రం కానుంది' అని అన్నారు. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, 'అక్షయ్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి దిగ్గజాలను డైరెక్ట్ చేయడం అద్భుతమైన అనుభవం. వారందరూ చాలా సహకరించారు. వారి పాత్రలు తెరపై అద్భుతం చేయబోతోన్నాయి. ఈ చిత్రం పట్ల విష్ణుకున్న ప్యాషన్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఈ అద్భుతమైన కథ ప్రతిఒక్కరి వద్దకు చేరేలా చూసేందుకు మేము కృషి చేస్తున్నాము' అని అన్నారు. ఉత్కంఠభరితమైన విజువల్స్, పురాణ గాథతో కన్నప్ప అందరి ముందుకు రాబోతోంది. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో దృష్టిని ఆకర్షించిన ఈ కన్నప్ప టీజర్ మార్చి 1న అందరి ముందుకు రాబోతోంది. ఈ చిత్రం ఏప్రిల్ 25, 2025న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోవిడుదల కానుంది.

# 'మజాకా' మీట్ ది ప్రెస్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్, ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన లేటెస్ట్ నవ్వుల బ్లాక్ బస్టర్ మజాకా. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్. మన్మథుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషించారు. శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ నవ్వుల బ్లాక్ బస్టర్ మజాకా థాంక్స్ మీట్‌ని నిర్వహించారు. థాంక్స్ మీట్‌లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, అందరికీ థాంక్యు. ఈ సినిమా చేసినందుకు చాలా సంతోషంగా ఉన్నాను. ఈ సినిమాకి అందరూ చాలా ప్రేమతో పని చేశారు. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్ కి ప్రొడక్షన్ డిపార్ట్మెంట్‌కి అందరికీ థాంక్స్. ముందుగా ప్రసన్నకి థాంక్స్ చెప్పాలి. నేను త్రినాథ్ కలిసి పని చేయాలని కోరిక ప్రసన్నకే ఎక్కువుంది. చాలా సంవత్సరాలుగా అనుకున్నాం. ఫైనల్‌గా మజాకాతో కుదిరింది. నేను చాలా ఎంజాయ్ చేసిన సినిమా ఇది. పిల్లలు, పెద్దలు థియేటర్‌కి వెళ్లి పగలబడి నవ్వుకోవాలని ఉద్దేశంతో ఈ సినిమా చేశాం. నేను ఈ సినిమాని థియేటర్స్‌లో చూశాను. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. చివర్లో ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యారు. ఆడియన్స్ రెస్పాన్స్ కి బిగ్ థ్యాంక్స్. ఆడియన్స్ సినిమా చాలా బాగుందని చెప్పడం ఆనందాన్ని ఇచ్చింది, సినిమా జనాల్లోకి వెళ్ళింది. తప్పకుండా ఈ సినిమాని థియేటర్లోకి వెళ్లి చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. పైసా వసూల్ సినిమా ఇది. థియేటర్స్‌కి రండి. చాలా ఎంజాయ్ చేస్తారు. మా ఈవెంట్‌కి గెస్ట్‌గా అతిథులుగా వచ్చిన అందరికీ థాంక్యు. అనిల్ గారికి థాంక్యూ. రాజా నాకు బ్యాక్ టు బ్యాక్ రెండు మంచి సినిమాలు ఇచ్చాడు. తను మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్యు అన్నారు. డైరెక్టర్ త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ, ఆడియన్స్ థియేటర్స్‌లో సినిమాని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌కి బాగా కనెక్ట్ అయింది. మేము ఏదైతే నవ్వించాలని చేశాము అది సక్సెస్ఫుల్‌గా వర్క్ అవుట్ అయింది. లాస్ట్ 15 మినిట్స్ ఎమోషన్ చాలా బాగా వర్కౌట్ అయింది. నవ్వొచ్చినప్పుడు నవ్వాలి ఏడుపు వచ్చినప్పుడు ఏడవాలి అప్పుడు హెల్త్ చాలా బాగుంటుంది. ఈ రెండు మా సినిమాలో ఉన్నాయి.అంతవరకు సక్సెస్ అయ్యానని ఫీల్ అవుతున్నాను. మజాకా చూసిన ఆడియన్స్ ఇంటికి వెళ్లి సినిమా గురించి చెప్పండి. ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే సినిమా ఇది. మా డైరెక్షన్, ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ ఈ సినిమా కోసం చాలా సపోర్ట్ చేశారు. సందీప్ నా మీద నమ్మకంతో ఈ సినిమా చేశారు. సక్సెస్ పట్ల ఆయన చాలా ఆనందంగా ఉన్నారు. అందరూ థియేటర్స్‌కి వెళ్ళండి సినిమా చూడండి. ఇది తప్పకుండా థియేటర్స్‌లోనే చూడాల్సిన సినిమా. థియేటర్స్‌కి వచ్చి ఎంజాయ్ చేయండి అన్నారు. హీరోయిన్ రీతు వర్మ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మా సినిమాకి మంచి రెస్పాన్స్ వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. మా సినిమాకి సపోర్ట్ చేసిన అందరికీ ధన్యవాదాలు. ఇంత మంచి హిట్ ఇచ్చిన ఆడియన్స్‌కి బిగ్ థ్యాంక్స్. ఈ సినిమాలో అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. టీమ్‌లో అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈసినిమా ఎప్పటికీ గుర్తుండిపోతుంది అన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా నవ్వుతున్నారు. మేము అనుకున్నట్టు ఈ సినిమా నవ్వుల కోసమే లాజిక్స్ కోసం కాదు. థియేటర్స్‌లో జనంతో కలిసి చూస్తే నవ్వులు పదింతలు అవుతాయి. దీంతో ఆరోగ్యం పదింతలు పెరుగుతుంది. మా మజాకాలో అలాంటి నవ్వులు పుష్కలంగా ఉన్నాయి. సినిమా ఇలాగే కంటిన్యూ అవ్వాలని వీకెండ్‌కి మరింత పెరగాలని కోరుకుంటున్నాను. సందీప్ ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు లాస్ట్ వన్ మంత్ అసలు నిద్రపోలేదు. తన లైనఫ్ అద్భుతంగా ఉంది. కామెడీలో తను ఎంత అద్భుతంగా చేయగలడో ఈ సినిమా నిరూపించింది. ప్రసన్న రైటింగ్ నాకు చాలా ఇష్టం. తనతో మరోసారి కలసి పని చేయాలని



వుంది. రీతు అన్షు చక్కగా చేశారు. రావు రమేష్ నటన అద్భుతం. రాజా సినిమా కోసం చాలా కష్టపడతాడు.ఈ సినిమాని అనుకున్న సమయంలో థియేటర్స్‌లో లాంచ్ చేయడానికి చాలా హార్డ్ వర్క్‌చేశాడు. మేము అనుకున్న రెస్పాన్స్ ఆడియన్స్ నుంచి రావడం చాలా ఆనందంగా వుంది.

# పాన్-ఇండియన్ మూవీ 'కుబేర'

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియన్ మూవీ కుబేర మేకర్స్ రిలీజ్ డేట్ లాక్ చేశారు. కుబేర జూన్ 20, 2025న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న, జిమ్ సర్భ్‌లతో కూడిన అద్భుతమైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని హామీ ఇస్తోంది. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్‌తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్‌గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్ నాగార్జున, ధనుష్‌లను ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అద్భుతంగా ప్రజెంట్ చేసింది, జిమ్ సర్భ్ బ్యాక్ డ్రాప్‌లో నిలబడి ఉండడం ఇంట్రెస్టింగ్‌గా ఉంది. సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో విడుదల కానుంది. ఇది ట్రూ పాన్ ఇండియన్ ఈవెంట్ కానుంది.



# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'రెట్రో'


విభిన్న చిత్రాలు, పాత్రలలో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు ప్రముఖ నటుడు, జాతీయ అవార్డు విజేత సూర్య. ప్రస్తుతం సూర్య నటిస్తున్న రెట్రో చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం మే 1న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకుంది. ఒక వైపు వరుస సినిమాలను నిర్మిస్తూ భారీ విజయాలను అందుకుంటున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మరోవైపు పంపిణీ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. లియో (తమిళం), దేవర (తెలుగు), భ్రమయుగం (మలయాళం) వంటి చిత్రాలను తెలుగునాట విజయవంతంగా పంపిణీ చేసింది. ఇప్పుడు తెలుగులో రెట్రో చిత్రాన్ని విడుదల చేస్తుంది. సితార పంపిణీ చేస్తుందంటే, తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదల ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సూర్య తెలుగు అభిమానులు థియేటర్లలో పండుగ జరుపుకునేలా ఘనంగా రెట్రో విడుదల ఉండనుంది. ప్రతిభగల దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో రూపొందుతోంది. భారీ తారాగణంతో, అద్భుతమైన సాంకేతిక బృందంతో, కార్తీక్ సుబ్బరాజ్ శైలి విలక్షణమైన దర్శకత్వ ముద్రతో.. ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించేలా రెట్రో రూపుదిద్దుకుంటోంది. ప్రచార చిత్రాలు కూడా విశేషంగా ఆకట్టుకోవడంతో, ఈ



ఏడాది ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న చిత్రాలలో ఒకటిగా రెట్రో నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో పూజా హెగ్డే, జోజు జార్జ్, జయరామ్, నాజర్, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీతదర్శకుడు సంతోష్ నారాయణన్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. సూర్య, జ్యోతిక నేతృత్వంలోని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 2డి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రెట్రో రూపొందుతోంది. ఈ చిత్రంతో కార్తీక్ సుబ్బరాజ్, తన అసాధారణ ప్రతిభతో వెండితెరపై అద్భుతం సృష్టించడానికి సిద్ధమవుతున్నారు. రెట్రో తెలుగు హక్కులను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకోవడంతో తెలుగునాట ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే తెలుగు రాష్ట్రాల్లో రెట్రోను భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు సితార సంస్థ తెలిపింది.

# యాక్షన్ డ్రామా 'డకాయిట్-ఒక ప్రేమ కథ'

అడివి శేష్ మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా యాక్షన్ డ్రామా డకాయిట్ ఎక్సయిటింగ్ సినిమాటిక్ ఎక్సపీరియన్స్‌ని అందించబోతోంది. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో కథానాయికగా ప్రకటించిన మేకర్స్ ఇప్పుడు తారాగణంలో మరో స్పెషల్ ఎట్రాక్షన్‌ని రివిల్ చేశారు. ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ ఈ ప్రాజెక్ట్‌లో ఒక పవర్ ఫుల్ పాత్రలో చేరారు, నిజాయితీ, ధైర్యవంతుడైన అయ్యప్ప భక్తుడైన ఫియర్‌లెస్ ఇన్‌స్పెక్టర్‌గా నటించనున్నారు. చమత్కారం, వ్యంగ్యంతో కూడిన అతని పాత్ర యాక్షన్, ఎమోషన్, డ్రామాతో అలరించే కథనానికి డెప్త్‌ని యాడ్ చేస్తుంది. క్యూరియాసిటీని పెంచుతూ మేకర్స్ ఇంటెన్స్, యాక్షన్‌ప్యాక్డ్ న్యూ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. తనకు ద్రోహం చేసిన తన మాజీ ప్రియురాలిపై ప్రతీకారం తీర్చుకునే ఓ వ్యక్తి ప్రయాణాన్ని ప్రజెంట్ చేస్తూ కథ ప్రేమ, ద్రోహం, ప్రతీకారం, భావోద్వేగ కథగా వుండబోతోంది. సినిమాలో చేరడం పట్ల అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ, అయ్యప్ప భక్తుడైన పోలీసు అధికారిగా నటించడం ఫన్‌తో పాటు సవాలుతో కూడుకున్నది. విధికి వ్యతిరేకంగా ధర్మంతో పాటు తన పనిని హ్యూమర్‌తో చేయడం అద్భుతంగా ఉంది. ఈ పాత్రను రెండు భాషలలో పోషించడానికి ఎదురు చూస్తున్నాను, హిందీలో, తెలుగులో షూటింగ్ చేస్తున్నాను. రెండు భాషలలో ఒకే ప్రభావాన్ని చూపడం సవాలుతో కూడుకున్నది, దీన్ని పూర్తిగా ఆనందిస్తున్నాను అన్నారు, షనీల్ డియో దర్శకత్వం వహించిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్నారు, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా ఉన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ చిత్రం హిందీ, తెలుగు భాషలలో ఏకకాలంలో చిత్రీకరించబడుతోంది, కథ, స్క్రీన్‌ప్లేను శేష్, షనీల్ డియో సంయుక్తంగా రూపొందించారు. ప్రస్తుతం, హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మహారాష్ట్రలో లాంగ్ షెడ్యూల్‌తో కొనసాగుతుంది.



# ఎస్ఎస్‌సి ప్రొడక్షన్ నంబర్ 3 అనౌన్స్‌మెంట్

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్ మెంట్ శ్రీ విష్ణు యూనిక్ అండ్ ఎక్సయిటింగ్ సబ్జెక్ట్స్ చేస్తూ ప్రతి సినిమాతో ప్రేక్షకుల అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమా అనౌన్స్ చేశారు. కొత్త దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నంబర్ 3గా సుమంత్ నాయుడు జి నిర్మిస్తారు. హేమ అండ్ షాలిని ఈ చిత్రాన్ని సమర్పిస్తారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామాచారి ఎం సహ నిర్మాతలు. అనౌన్స్ మెంట్ పోస్టర్ సినిమా స్టయిల్ అండ్ టోన్‌ని సెట్ చేసింది. హీరో హోండా దిదీ100 బైక్ ఐదు ట్రైల్లతో ప్రజెంట్ చేయడం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. ఖ్రేజీ రైడ్ కోసం రండి బ్రేకులు లేవు, నవ్వులు మాత్రమే!" అనే కోట్ సినిమా ఎసెన్స్ ని హెల్తీ హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రం ఒంగోలు పట్టణం నేపథ్యంలో సాగుతుందని హోర్డింగ్‌లు రివిల్ చేస్తున్నాయి. ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో శ్రీ విష్ణు హిలేరియస్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు, తన సిగ్నేచర్ చార్మ్‌ని తెరపైకి తీసుకువస్తారు. ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని కీలక పాత్రల్లో నటించారు. స్టార్ టెక్నీషియన్స్ ఈ సినిమాని పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్ డీవోపీ కాగా రధన్ సంగీతం సమకూరుస్తారు. ఎ రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు. తారాగణం: శ్రీవిష్ణు, సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: యదునాథ్ మారుతీ రావు ప్రొడక్షన్ హౌస్: శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్.






# 'కాలమేగా కరిగింది' నుంచి ఫస్ట్ సింగిల్

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను సింగార క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. సింగార మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో "కాలమేగా" కరిగింది సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ఊహలోన ఊసులాడే.. పాటను విడుదల చేశారు. ఊహలోన ఊసులాడే.. పాటను మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా.. సింగార మోహన్ క్యాచీ లిరిక్స్ రాశారు. సాయి మాధవ్, ఐశ్వర్య దరూరి ఆకట్టుకునేలా పాడారు. ఊహలోన ఊసులాడే పాట ఎలా ఉందో చూస్తే ఖిపూల వానవా వాలుతుంది మీన, రాగమేళమా కూయమంది కూన, వాయు వేగమా తరుముతుంది లోన, ఈ వేళలో.. గాలి వానలే రాలుతున్న బాట, నీలి వెన్నెలే తాకుతున్న పూట, వాలు కన్నులే లాగుతున్న చోట, ఉండాలనే నా ధ్యాస, ఊహలోన ఊసులాడే.. అంటూ సోల్ ఫుల్ మెలొడీగా సాగుతుందీ పాట. నటీనటులు: వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార, తదితరులు.



# తెలుగులో 'సీ అడ్వెంజర్ ఫాంటసీ'

అటు హీరో గానూ, టాలెంటెడ్ మ్యూజిక్ కంపోజర్‌గానూ రాణిస్తున్న జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన తాజా సినిమా కింగ్స్టన్. తొలి భారతీయ సీ అడ్వెంచర్ ఫాంటసీ సినిమాగా కింగ్స్టన్ తెరకెక్కింది. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జి స్టూడియోస్ సంస్థలు రూపొందించాయి. ఈ చిత్రాన్ని జీవీ ప్రకాష్ కుమార్ స్వయంగా నిర్మించడం విశేషం. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు గంగ ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తీసుకొస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో మార్చి 7న సినిమా థియేటర్లలోకి రానుంది. తాజాగా తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. అనగనగా ఓ ఊరు.. అది సముద్ర తీరంలో ఉంది. ఆ ఊరిలో ఏదో ఉందని, ఇంకేదో జరుగుతోందని ప్రచారం జరుగుతోంది. ఒకరి అత్యాశ ఈ ఊరిని నాశనం చేసింది. మళ్ళీ నువ్వు ఆ తప్పు చేయకు అని ఎందుకు ఒకరు చెప్పారు.. సముద్రంలోకి హీరో ఎందుకు వెళ్ళాడు? ఆ తర్వాత ఒడ్డున ఎవరి కోసమో చావడం కంటే ఇక్కడ ఊరి కోసం చావాలి అని హీరో ఎందుకు చెప్పాడు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. సముద్రంలోకి హీరో వెళ్ళినప్పుడు అతని దగ్గరకు వచ్చిన దెయ్యాల కథ ఏమిటి? అనేది ఆసక్తికరం. సముద్రంలో సాహసాలను, దెయ్యాలను, ఫాంటసీనీ కలగలిపి ఒక రకమైన ఉద్వేగాన్ని కలిగించే విధంగా ఈ సినిమా ఉంటుందనే భావాన్ని ఈ ట్రైలర్ కచ్చితంగా కలిగిస్తుంది.జీవీ ప్రకాష్ కుమార్ సరసన దివ్య భారతి హీరోయిన్ రోల్ చేసిన ఈ సినిమాలో చేతన్, అళగన్ పెరుమాళ్, ఎలాంగో కుమార్ వేల్, రాజేష్ బాలాచంద్రన్, అరుణాచలేశ్వరన్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి ఎడిటర్: సాన్ లోకేష్, ఆర్ట్: ఎస్ఎస్ మూర్తి, యాక్షన్: దిలీప్ సుబ్బరాయన్, సినిమాటోగ్రఫీ: గోకుల్ బినోయ్, మ్యూజిక్: జీవీ ప్రకాష్ కుమార్, నిర్మాణ సంస్థలు: ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జి స్టూడియోస్, తెలుగులో విడుదల: గంగ ఎంటర్టైన్మెంట్స్, డిజిటల్ మార్కెటింగ్: టాక్ స్కూప్, పీఆర్వో: పులగం చిన్నారాయణ, నిర్మాతలు: జీవి ప్రకాష్ కుమార్, ఉమేష్ కేఆర్ భన్సాల్, దర్శకత్వం: కమల్ ప్రకాష్.



# ఇల్లు, ఆఫీసు సమన్వయం ఎలా?



అమ్మలకు ఇల్లు, పిల్లలుసహా ఆఫీసు పనితో ప్రతి రోజూ ఓ సవాల్. కొన్నిసార్లు ఆఫీసుపనిపై పూర్తిగా దృష్టి ఉంచలేదు. మరొకసారి పిల్లల అవసరాలను పూర్తి చేయలేదు. ఇలా బాధ్యతలన్నీ తలోవైపు లాగేటప్పుడు, సమన్వయం కొరవడ కుండా సాధించడానికి మార్గాలున్నాయి. వారంరోజుల్లో పూర్తి చేయాల్సినవి లేదా తక్కువ సమయంలో చేయగలిగే ప్రాజెక్టులంటూ క్యాలెండర్లో ప్లాన్ చేసుకోవాలి. వ్యూహాత్మకంగా ఏయే పనికి ఎంత సమయం సరిపోతుందో నిర్ణయించుకుని ఆలోపే పూర్తిచేయాలి. వర్క్ పరంగా మీటింగ్‌లు నిర్దిష్ట సమయంలో ముగించాలి. పిల్లలకు నాణ్యమైన సమయాన్ని కేటాయించాలి. కుటుంబ డిమాండు సమర్థంగా నిర్వహించడానికి పటిష్టమైన ప్రణాళికతో ఉండాలి.

**ప్రాధాన్యత:** పనులు, వాటి ఆవశ్యకత, ఆ ప్రభావం ఆధారంగా ప్రాముఖ్యతనివ్వాలి. వ్యక్తిగత, ఆఫీసు బాధ్యతల మధ్య ఘర్షణలను నివారించడానికి టైమ్‌టెబుల్ పద్ధతి అవలంబించాలి. అలాగే కొన్నింటికి 'నో'అని ముఖ్య మైనవాటికి 'ఎస్' అనడానికి సిద్ధంగా ఉండాలి. దీంతో వృత్తిపరమైన విధులను విస్మరించకుండా, కుటుంబ బాధ్యతలను వదిలేయకుండా పనిచేయగలం. కొన్నిసార్లు పనికి, మరికొన్నిసార్లు పిల్లల విషయాలకు సందర్భాన్నిబట్టి ప్రాధాన్యతనివ్వాలి.

**పంచుకొని...** .ప్రతి పనీ తామే చేయాలనుకోకుండా ఇతరులనూ భాగస్వాములను చేయాలి. దీనివల్ల సమయం, శక్తి ఆదా అవుతాయి. పిల్లల సంరక్షణలో, ఆఫీసు విధుల్లో ఇతరులకు పని అప్పగించడం జలహీనత అనుకోకూడదు. మరొక బాధ్యతపై దృష్టి పెట్టొచ్చు. వక్తిగత, వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించదు) సాంకేతికత అనేది శక్తిమంతమైన సాధనం.

**టెక్నాలజీ..** వ్యక్తిగత, వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించడంలో సాంకేతికత అనేది శక్తివంతమైన సాధనం. కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌లు, రిమోట్‌వర్క్ వంటివీ ఇంటినీ, వర్క్‌నీ బ్యాలెన్స్ చేసుకునేందుకు సాయపడతాయి. సమయాభావంతో హాజరుకాలేనప్పుడు జూమ్, లైవ్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫామ్‌లు ఉపయోగించొచ్చు. □

**మూడు దశాబ్దాల కెరియర్‌లో పిన్‌టెక్ సంస్థ బ్రాడ్‌రిడ్జ్ ఇండియా ఎండీ స్థాయికి చేరుకున్నారు సినమ్ ఒఫ్రీ సంస్థలో, వ్యవస్థలో మహిళా నాయకత్వాన్ని ప్రోత్స హిస్తున్నారు. ఈ మధ్య హైదరాబాద్‌లో జరిగిన 'హైసియా' సదస్సులో పాల్గొన్నారు. ఆ అంశాలను మనం తెలుసుకుందాం.**

# నాయకత్వంతోనే సమానత్వం



సినమ్

దశాబ్దం కిందట సంస్థల్లో మహిళలకు తగినంత ప్రాతినిధ్యం ఉండాలని మాట్లాడేవాళ్లం. ఇప్పుడు ఐటి మహిళల ప్రాతినిధ్యం పెరిగింది. కావాల్సింది నిర్ణయాల్లో వారి భాగస్వాములు అనే సరైన సమాన త్వం. నేను పుట్టి పెరిగింది దానే సమీపంలోని సబర్బ్‌లో బెంగళూరులో ఇంజనీరింగ్ పూర్తిచేసి, 1992లో ఉద్యోగంలో చేరి ఉన్నత స్థాయికి చేరాలనే లక్ష్యంతో పనిచేశా ఒక రోల్‌మోడల్‌గా ఉండాల నుకున్నా మొదట ఒక స్టార్టప్‌లో చేరాను అక్కడ టెక్ విధులకే పరిమితం కాలేదు. సంస్థకు ఏది అవసరమైతే అది చేశా. ఏ పని చెప్పినా కాదనలేదు. దానివల్ల మిగతావాళ్లకంటే ఎక్కువ నేర్చుకోగలిగా. బాబు పుట్టాక నేను పనిచేసే సంస్థ యాజమాన్యంతో మాట్లాడి ప్రయాణాల నుంచి కొన్నాళ్లు మినహాయింపు కోరాను తర్వాత 2004లో క్లయింట్ ఉండే ప్రాంతానికి వెళ్లి ప్రాజెక్ట్ చేపట్టమని కోరారు. నేను కాస్త సంశయపడ్డా, సంస్థ నమ్మకంతో పంపింది. రెండేళ్లలో ప్రాజెక్టుని విజయవంతంగా పూర్తి చేశాను కెరియర్‌లో ఆదో టర్నింగ్ పాయింట్, అమ్మ గృహిణి, ఇంటి పనిలో కచ్చితత్వం పాటించేది అన్నింటా వినూత్నంగా ఉండేలా చూసేది. ఇరుగుపొరుగు బాగునీ కోరుతూ సాయం చేసేది. నాన్న ఒక సమస్యని భాగాలుగా విభజించి పరిష్కరించేవారు. మావారు.. ఒక నిర్ణయం వల్ల భవిష్యత్తులో ఎలాంటి మార్పులు వస్తాయో క్షుణ్ణంగా విశ్లేషించి8 అందుకు అవసరమైన మార్పుల్ని ముందే చేస్తారు. అలా జీవితంలో ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరి నుంచీ నేర్చుకుంటూ వచ్చా. మ్యాథ్స్ నేపథ్యంవల్ల లాజికల్‌గా ఆలోచించడం అలవాటైంది. చాలామంది తమ బుర్రలోనే ఆలోచనల్నీ,అనుమానాల్నీ పెట్టుకుంటారు. కానీ సంబంధిత వ్యక్తులతో వాటిని చర్చిస్తే తేలిగ్గా పరిష్కరించవచ్చు. నేను ప్రస్తుతం 5400 మంది మంచి ఉద్యోగులకు నాయకత్వం వహిస్తున్నా వీరందరి కెరియర్ వారి జీవితాల్లో సంతోషం, కుటుంబాల్లో ఆనందం... ఇలా అన్ని రకాలుగా నేను వారికి మార్గనిర్దేశం చేస్తున్నా నాయకత్వ హోదాలో రాణించడానికి మహిళలుగా మనకు సహజమైన సామర్థ్యాలే సరిపోతాయి. కూతురిగా, భార్యగా, తల్లిగా, కోడలిగా... అనేక పాత్రలు పోషిస్తాం. అన్నింటికీ న్యాయం చేస్తాం. అలాగే దారుల కోణంలోనూ వారికి ఏం కావాలో ఖాతా సంస్థ తెలియజేసి ఎలాంటి సేవలను అందజేస్తుంది. మావారు అలోక్ ఓఫ్రీ. డెల్ ఇండియా, ఎండీ. ఇద్దరం వృత్తి పరంగా ఉంటాం. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అంటే ప్రాధాన్యాల్ని గుర్తించడమే. ఇంట్లో మన అవసరం ఉంటే ఆఫీసుకి సెలవు పెట్టాలి, ఆఫీసులో ముఖ్యమైన పని ఉంటే ఇంటి పని వాయిదా వేయాలి. అవసరమైతే పనులను అలస్యం చేయండి ఎట్టి పరిస్థితుల్లో కెరియర్ని ముగించొద్దు. ఏఐతో మానవ సృజనకు ప్రాధాన్యత పెరిగి మహిళలకు మరిన్ని అవకాశాలు వస్తాయి. ప్రతి అయిదుగురిలో ఇద్దరు... మహిళా నాయకత్వాన్ని తయారుచేసే సామర్థం, అవకాశం ఉంటే తప్పక చేయాలి. అందులో భాగం గానే మా సంస్థలో 50 తక్కువ కాకుండా ఉద్యోగాల్లో మహిళలను తీసుకునేందుకు ప్రయత్నించాం. నాయకత్వ స్థానాల్లో ప్రతి అయిదుగురిలో కనీసం ఇద్దరు, ప్రతి ముగ్గురిలో ఒకరు చొప్పున ఉండాలనేది మా నియమం మహిళలకు పదోన్నతులు రాకపోతే ఎందుకు రాలేదో, ఆ లోపాన్ని అధిగమించడానికి సంస్థ ఎలా సాయపడుతుందో చూస్తాం. ఉద్యోగాలు మానే స్తున్నారని తెలిస్తే కారణాలు అడిగి తెలుసుకునేందుకు పరిష్కార మార్గాలు చూపిస్తాం. సంస్థలో మహిళలకు ఏడాది పొడుగునా శిక్షణ తరగతులు. మెంటారింగ్, స్పీడ్ మెంటారింగ్, రివర్స్ మెంటారింగ్... అన్నీ చేస్తాం. సదస్సుల్లో పాల్గొంటూ మహిళల ప్రాతినిధ్యానికి పాలసీలు తీసుకొచ్చేలా నావంతు కృషి చేస్తున్నారు. □







ఎప్పటికప్పుడు ట్రెండింగ్ దుస్తుల్ని ఎంచుకోవడంలో మహిళలు ముందుంటారు. వారి అభిరుచులకు

ఫ్యాషన్ ఫ్యాషన్

# బ్లౌజు ముడివేసేద్దాం..







తగ్గట్టుగానే కొత్త కొత్త డిజైన్లు మార్కెట్లోకి వస్తున్నాయి. పైగా ఇటీవలి కాలంలో చీర ఏదైనా జాకెట్ మాత్రం ఆధునికంగా కనిపించాలి అన్నది ట్రెండ్‌గా మారింది. అందుకే రోజుకో బ్లౌజు ఫ్యాషన్ మార్కెట్లోకి వస్తోంది. అందులో భాగంగా నిన్నమొన్నటి వరకు హైనెక్,బోట్‌నెక్, డీప్‌నెక్ రకాలతో పాటు ఎంబ్రాయిడరీ, టాసెల్స్ హవా నడిచింది. ప్రస్తుతం ఈ బ్యాక్ నాట్ బ్లవుజులు తెగ నచ్చేస్తున్నాయి. వెనుకభాగం డీప్ 'వి' ఆకారంలో వచ్చి రిబ్బన్‌తో ముడి వేసిన ఈ బ్లౌజులు వేసుకుని మురిసిపోతున్నారు. పార్టీ, ఫంక్షన్, పెళ్లి వంటి సందర్భాల్లో స్టైలిష్ ట్రెండీ లుక్ కోసం ఈ నాట్ బ్లౌజ్ మంచి ఎంపిక. ఇంకంఎందుకు ఆలస్యం మీరూ ప్రయత్నిం చేయండి మరి.

# ప్రేమ అంటే నమ్మకం, అప్యాయత

బాగా ఇష్టం: ప్రేమ కలిగినప్పుడు 'మ్చ్' అంటూ ఓ ముద్దిచ్చాం. అసలు ముద్దు అంటే ఏంటి? రెండు పెదాలను సున్నితంగా స్పృశించడం మాత్రమే కాదు. మాటలకు మించిన భావోద్వేగాన్ని చేతల ద్వారా చూపడం అవతలి వ్యక్తి పట్ల ఉన్న ప్రేమ, నమ్మకం, అప్యాయతలను ప్రదర్శించడం.. అందుకే ముద్దులూ బోలెను రకాలు ప్రతిదాని వెనకా ఓ సందేశమూ ఉంటుంది బుగ్గ మీద ఇస్తే అప్యాడతను చూపిస్తున్నట్లు అనే నుదుటిమీద ఇస్తే నీకు నేనున్నా అన్న భరోసా ఇస్తున్నట్లు చేతిమీద పెడితే జీవితాంతం నీ చేయి పట్టుకుంటాననో వదలననో అర్థమట. బావన, గౌరవానికి సూచిక కూడా, పెదల మీద ఇచ్చే ముద్దు లోతైన ప్రేమకి సంగీతం. కళ్లమీద కనుమూలానో పెట్టి ముద్దు... కేరింగ్, భద్రతలకి చిహ్నాలు. ఎంత చిన్న చర్య... ఎన్నెన్ని సందేశాలను మోసుకొస్తోందో! ఎన్నెన్ని భావోద్వేగాలను ఎదుటివారికి చేరవేస్తుంది అందుకే



వాలెంటైన్ వీక్లో దీనికి ఓ ప్రత్యేక రోజును కేటాయించారు. అవతలి వ్యక్తిపై ఉన్న ప్రేమనే కాదు.. ఇద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని సూచిస్తుంది. అవతలివాళ్ల మూడి మార్చేయగలదు. అందుకే... మీ బంధంలో దీనికి తప్పక చోటివ్వమంటారు. లవ్ గురూలు అంతులేని ప్రేమ. ఓ చిన్న సారీ, నా తోడు నీకెల్లప్పుడూ ఉంటుందన్న భరోసా... చేనికి మాటలు సరిపోదనిపించినా ఆశ్రయించండో ముద్దుని దీనికి వయసుతోనూ సంబంధం లేదం బోయ్! ఇంతకీ ఈరోజు ఏ ముద్దు ఇవ్వాలను కుంటున్నారు? □

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

# టి.బి. లింఫాడినైటిస్

ఇది శరీరంలో మెడ, చంకలు, గజ్జల్లో ఉండే లింఫ్ గ్రంథుల వాపు. ఇది ఎక్స్‌ట్రా పల్మోనరీ టి.బి. వల్ల 15-20% కేసుల్లో వస్తుంది. పిల్లల్లో 8% మందిలో వస్తుంది. ఇది మైకో బ్యాక్టీరియం బాక్టీరియాతో కలుషితమైన గాలిని పీల్చడం వల్ల వస్తుంది. ఇది ఇన్‌ఫ్లమేషన్ ట్రైస్‌ని పోలి ఉండడంవల్ల లింఫాడినైటిస్ అంటారు. ఇది లింఫాడ్ అనే గ్రీక్ పదం నుండి వచ్చింది. ఎడిమాస్ (గ్లాండ్), పెటిరియా (డిస్‌ఈజ్) అనే పదాల నుండి రావడంతో దీన్ని ఎడినోపరీ అని అంటారు. ఇది నాన్ స్పెసిపిక్‌గా 43% మందిలో వస్తుంది. లింప్ గ్రంధులతోపాటు లింపాటిక్ వెసల్స్‌లో కూడా వాపు రావడం వల్ల దీన్ని లింఫాజైటిస్ అని అంటారు. 18వ శతాబ్దంలో యూరోప్‌లో కింగ్స్ ఈవిల్, తరుచుగా వచ్చే రుగ్మతగా పిలిచేవారు. ఈ వ్యాధిని నయం చేయడానికి ఏకైక మార్గం రాజకుటుం బానికి చెందిన సభ్యునిచే తాకడం అని భావించేవారు (రాజు యొక్క చెడు) ఎందుకంటే లింఫ్ గ్రంథుల్లో చెడురక్తం గడ్డకట్టడం వల్ల సంభవిస్తుందని, వంశపారం పర్యంగాను, తల్లిదండ్రుల్లో చికిత్స చేయని వెనిరియల్ ఇన్ఫెక్షన్స్ (సుఖవ్యాధులు) వల్ల సంభవిస్తాయని నమ్మేవారు. దీన్నే స్క్రోఫులా అని కూడా అంటారు. ఇది లాటిన్ పదం బ్రూడ్‌సా నుండి వచ్చింది. ఇన్ఫెక్షన్ తర్వాత ఒక సంవత్సరం తర్వాత వస్తే దీన్ని పోస్ట్ ప్రైమరీ ఇన్ఫెక్షన్ అని అంటారు. దీన్నే పెరిఫెరల్ టివి లింఫాడినైటిస్ లేదా ఎపిథిలాయిడ్ గ్రాన్యులోమా అని అంటారు. ఇది పిల్లల్లోయుక్తవయస్కుల్లో 11-30 సంవత్సరాల మధ్య వారిలో ఎక్కువ. ఇది పురుషులకన్నా స్త్రీలలోనే ఎక్కువ ఇది అభివృద్ధి చెందిన దేశాల్లో ఎక్కువ. ఇది లాటెంట్ ఇన్ఫెక్షన్ రీ ఆక్టివేషన్ వల్ల వస్తుందని చెప్పవచ్చు.

**కారణాలు :** కారణాల్ని బట్టి టి.బి. లింఫాడినైటిస్‌ని 3 రకాలుగా విభజించవచ్చు.

**అక్యూట్ రకం: ఇన్ఫెక్షన్ -** ఇబివి, సిఎమ్‌వి,స్ట్రెప్టో, స్టఫలో కాకస్, హెచ్ఐవి. టాక్సో ప్లాస్మోసిస్ ఇన్ఫెక్షన్స్ ముఖ్యమైనవి. నోటికుహరం నుండి వచ్చే లాడ్‌విగ్ ఎంజైనా, గాయాలవల్ల మొదలైనవి అక్యూట్ ఇన్ఫెక్షన్స్‌కి చెందినవి.

**సబ్ అక్యూట్ :** కేన్సర్స్ (హెచ్‌పివి వల్ల వచ్చే కేన్సర్స్, స్క్వామస్ సెల్ కార్సినోమా, లింఫోమా, పరోటిడ్ ట్యూమర్స్, న్యూరోబ్లాస్టోరా సిస్టమిక్ డిసీజెస్ (అమైలాయిడోసిస్, సార్కయిడోసిస్,



స్జోర్జెన్స్ సిండ్రోమ్) మొదలైనవి.

**క్రానిక్ :** థైరాయిడ్ నోడ్యుల్స్, గాయిటర్స్, గ్రేవ్స్ డిసీజ్, అయోడిన్ లోపం, థైరాయిడ్ కేన్సర్స్, లిథియం వాడకం, హాషిమోటో థైరాయిడైటిస్, టాక్సిన్ మల్టీ నోడ్యులార్ డిసీజ్, ముఖ్యమైనవి. ఇవే గాకుండా పుట్టుకతో ఏర్పడి సిస్టులు (బ్రాంఖియల్ క్లెఫ్ట్ సిస్ట్, థైరోగ్లోసల్ డక్ట్ సిస్ట్) కారోటిడ్ బాడీ ట్యూమర్స్, లారింగోసీల్, లైపోమా, లైపోసార్కోమా ముఖ్యమైన వ్యాధులు ఇవేగాకుండా పాశ్చరైజ్ చేయని పాలు త్రాగిన అంటువ్యాధులు చిన్న జలుబు నుండి ఆటోఇమ్యూన్ వ్యాధులు, స్టోరేజ్ వ్యాధులు, టైఫాయిడ్, లిస్మానియాసిస్, సిస్టోసోమియాసిస్ ఫైలేరియా, కొన్ని రకాల కీటకాలు కుట్టుడం, ఇమ్యూనైజేషన్ వల్ల కూడా లింఫ్ నాడ్స్ ఆపులు వచ్చే అవకాశముంది. ఇవి రోగి, వయస్సు, లింఫ్‌నోడ్ స్థానం, సంఖ్యని బట్టి రెండు రకాలుగా ఉంటుంది.

**లోకలైజ్డ్ లింఫాడినైటిస్ :** ఉదా: రెండు కన్నా ఎక్కువ లింఫ్‌నోడ్స్ ఎఫెక్ట్ కావడం. సబ్‌మాక్జిలరీ, మిసెంట్రిక్, ఇంగ్వైనల్, మిడియాస్టయినల్ లింప్‌నోడ్స్. ఒక్కోసారి ఏ కారణం లేకుండా దానంతట అదే వచ్చే అవకాశముంది. □

# మొటిమలను తగ్గించే ఆహారం

**చర్మ ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం పైన కూడా ఆధారపడి ఉంటుంది.** ముఖ్యంగా ఈ ప్రభావం ముఖం పైన ఎక్కువగా ఉంటుందంటున్నారు నిపుణులు. దీనికి ఉదాహరణే మొటిమల సమస్య: ఎంత అందమైన ముఖానికైనా వన్నె తగ్గించే సమస్య ఇది. అందుకే వీటిని తగ్గించేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో చూద్దామా..

**ఇమెగా ఫ్యాటీ ఆమ్లాలు.** ముఖంపై మొటిమలు రావడానికి కారణమయ్యే సిబమ్ ఉత్పత్తిని అరికట్టే సామర్థం ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాల్లో ఉంది. చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచడానికే కాదు, మొటిమలను తగ్గించడంలోనూ ఈ ఆమ్లాలు సమర్థంగా పని చేస్తాయి. చేపలు, ఆకుకూరలు, వాలట్స్, , బీన్స్, గుడ్లు, అవిసె గింజల్లో ఇవి పుష్కలంగా లభిస్తాయి. అందుకే వీటిని మధ్యాహ్నం లేదా రాత్రిపూట ఆహారంగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



**గ్రీస్ టీతో** చర్మానికి ఎంతో మేలు కలుగుతుందని చాలాసార్లు వినే ఉంటాం. చర్మ కాంతిని తగ్గించడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. అయితే కేవలం సౌందర్యానికే కాదు, చర్మ ఆరోగ్యానికి కూడా గ్రీన్ టీ చక్కటి మందు లాంటిది. మొటిమల సమస్య ఎక్కువగా బాధిస్తున్నవారు రోజూ రెండు కప్పుల గ్రీన్ టీ తీసుకోవడం వల్ల శరీరంలోని విషపదార్థాలు బయటకు పోయి, మొటిమల సమస్య నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. దీనికి యాక్సిడెంట్ లక్షణాలే కారణం.

**టొమాటోతో..** ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ చర్మ సమస్యలను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. వీటిని వంటల్లో ఎక్కువగా వాడడం వల్ల మొటిమల సమస్య నుంచి సులభంగా గట్టెక్కవచ్చు. టొమాటోలను సూప్ రూపంలో తీసుకున్నా మంచి ఫలితాన్ని పొందవచ్చు. సరిపడినన్ని నీళ్ల తాగితే ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలుసు, కానీ ఈ సులభమైన చిట్కాను పాటించే వారు మాత్రం తక్కువే అని చెబు తున్నారు నిపుణులు. అయితే చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలంటే అన్నిటికంటే కీలకమైంది నీరే అందుకే మొటిమల సమస్య దరిచేరకుండా ఉండేందుకు, వచ్చిన సమస్యను తగ్గించుకోవడానికి రోజుకు కనీసం 8 గ్లాసుల నీటిని తాగాలనేది నిపుణుల సలహా. వీటితో పాటు రోజూ ఒక గ్లాసు కొబ్బరినీళ్లు లేదా తాజా కూరగాయల రసం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. □

# కిరీటానికి భంగపాటు

పురాణాల్లో లేకపోయినా జనబాహుళ్యం ప్రాచుర్యాన్ని పొందిన గొప్ప ఆధ్యాత్మిక బోధతో కూడిన కథ ఇది. శ్రీమహావిష్ణువు శిరస్సుపై శోభాయమానంగా ఉండే కిరీటం స్వామి పాదరక్షలను చూసి పరిహసించిందట. నేను మహావిష్ణువు నుంచి మహా రాజుల వరకు ప్రతి ఒక్కరి శిరస్సుపై ఉండి, ఎంతో గౌరవాన్ని పొందుతాను. మీకు అలాంటి గౌరవం ఎప్పటికైనా దక్కుతుందా? మిమ్మల్ని ఎప్పుడూ అధమం గానే చూస్తారు. ఇంటి బయటే విడిచి లోనికి వస్తారు. వాడి పూజలందుకొనే భాగ్యం, మీద సాధారణమైన స్థానం!" అని అవహేళన చేసిందట. పాదరక్షలు ఎలాంటి వాదానికి దిగకుండా లోనే కుమిలిపోయాయట. ఒక రోజు ఆ లక్ష్మీనారాయణుడు ఆభరణాలు, కిరీటం పక్కన పెట్టి చెప్పులు వేసుకొని అలా వ్యాహ్యాళికి బయలుదేరాడు. సరైన సమయమని స్వామి ముందు పాదరక్షలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మీకూ ఆరాధనలు అందుకొనే రోజు వస్తుంది. రామావతారంలో ఆ కిరీటం కూడా. 'అసూయ పడేలా మీకు గొప్ప వాటిని కల్పిస్తాను" అని వరమిచ్చాడట. త్రేతాయుగంలో ఆ క్షీరసాగర శయనుడు తారక రాముడి అవతా రాన్ని చాల్చాడు. తండ్రి ఆజ్ఞ మేరకు అరణ్యవాసం చేశాడు. అప్పుడు తమ్ముడు భరతుడు అన్న రాముణ్ణి బతిమాలి అయోధ్యకు తీసుకురావడానికి అడవులకు వెళ్లాడు. కానీ, రామచంద్రుడు సున్నితంగా తిరస్కరించడంతో ఆయన పాదుకలను తీసుకొని అయోధ్యకు తిరిగి వచ్చాడు. ఆ పాదుకలను సింహాసనంపై ఉంచి రాజ్యపాలనను ఆరంభించాడు. భరతుడు ప్రతిరోజూ సింహాసనం ముందు కూర్చొని తల వంచి పాదుకలకు నమస్క రించిన ప్పుడల్లా, ఆయన శిరస్సుపై ఉన్న కిరీటానికి తన మాటలు గుర్తొచ్చేవి. పాదరక్ష లను అవమానించడం తలచుకొని అది పశ్చాత్తాపపడేది, ఎవరినీ చులకన చేస్తూ అవమానించకూడదని, ఒడలు బండ్లు, బండ్లు ఒడలు అవుతుందని.. ముఖ్యంగా కాలం చేసే మాయలు విచిత్రంగా ఉంటా యని ఇది తెలియ జేస్తుంది. □



ఆధ్యాత్మికం

# కాకరకాయ కారం



**కావాల్సినవి :** కాకరకాయలు పావు కిలో, నూనె, నువ్వులు 1 టేబుల్ స్పూన్ చొప్పున, పల్లీలు, ఎచుకొని ముక్కలు 2 టేబుల్ స్పూన్ల చొప్పున, చింతపండు నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు 12, ఉప్పు సరిపడా, పసుపు అర చెంచా, కారం 4 చెంచాలు, ఆవాలు, శనగపప్పు, మినపప్పు, ధనియాలు 2 చెంచాల చొప్పున

**తయారీ** సన్నగా చక్రాల్లా కోసుకోవాలి. కడాయిలో నూనె వేడయ్యాక వాటి రెండు వాయలుగా వేయిం చాలి అన్నీ ఒకే సారి అయితే సరిగ్గా వేగవు. అదే నూనెలో కరివేపాకు వేయించి తీయాలి. తర్వాత ఆవాలు, పల్లీలు, శనగపప్పు, మినపప్పు, ఎండుకొబ్బరి, జీలకర్ర, ధనియాలు, నువ్వులు, మింతపండు, పసుపు ఒకదాని తర్వాత ఒకటిగా వేస్తూ వేయించాలి. చల్లారాక కారం ఉప్పు జోడించి గైండ్ చేయాలి పప్పులన్నీ నలిగాక, వెల్లుల్లి రెబ్బలు, వేయించిన కాకరకాయ ముక్కలు అతచేసి మరోసారి గైండ్ చేస్తే చాలు. వేదనేది లేని చక్కటి కాకరకాయ □

## రచనలకు ఆహ్వానం

మార్చినెల అనగానే **'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'** అని మనకందరికీ తెలిసిందే. మహిళలు అన్నిరంగాల్లో శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సైన్యం తదితర రంగాల్లో స్త్రీలు సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై రచనలు రాసి మాకు పంపండి. సొంతంగా రాసిన రచనలుగా ఉండాలి, కాపీ కొట్టినవిగా ఉండకూడదు. ఆసక్తిగల వారు వెంటనే పంపగలరు.

**మా చిరునామా:** 'చెలి', వార్త, ఎడిటర్, 396, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ.

ఈ మెయిల్ : cheli@vaartha.com

## టెన్నిస్ ఛాలెంజర్స్ టోర్నీలో.. సెమీస్‌కు
# సాకేత్, రామ్ జోడీ



**న్యూఢిల్లీ:** బెంగుళూరు ఓపెన్ ఎటిపి-125 ఛాలెంజర్ టెన్నిస్ టోర్నీలో ఆద్యాంతం ఆధిపత్యం చెలాయించిన మైనేని సాకేత్-రామకుమార్ రామనాధన్ (భారత్) జోడీ సెమీ ఫైనల్లోకి అడుగు పెట్టింది. బెంగుళూరులో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్-రామ్ జంట 6-3, 6-3తో హైనెక్ బార్టన్ (చెక్ రిపబ్లిక్)-ఎరిక్ వాన్‌షెల్‌బోయిమ్ (ఉక్రెయిన్) జోడీపై గెలిచింది. 55 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సాకేత్-రామ్ తమ ప్రత్యర్థి సర్వీస్‌ను మూడు సార్లు బ్రేక్ చేసింది. ఇతర క్వార్టర్ ఫైనల్స్‌లో అనిరుధ్ చంద్రశేఖర్ (భారత్)-రేహో (చైనీస్ తైపీ) 7-6 (7/5), 7-5తో ప్రజ్వల్ దేవ్-ఆర్యన్ షా (భారత్)లపైన గెలుపొందింది. అలాగే సిద్ధాంత్-సామాని పరీక్షిత్ (భారత్) 7-5, 6-0తో బెర్నాడ్ టామిక్ (ఆస్ట్రేలియా )-నికోలస్ మెజియా (కొలంబియా)లపై, బ్లేక్ బేల్డన్-మాథ్యూ రోమియోస్ (ఆస్ట్రేలియా) 6-2, 6-4తో ఆదిల్ కల్యాణ్‌పూర్-కరణ్ సింగ్ (భారత్)లపై గెలుపొంది సెమీఫైనల్లోకి ప్రవేశించారు.

## టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో.. సెమీస్‌కు
# డబుల్స్ స్టార్ బాంబ్రీ జోడీ



**న్యూఢిల్లీ:** దుబాయ్ ఓపెన్ టెన్నిస్ చాంపియన్షిప్ ఎటిపి-500 టోర్నీలో భారత డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. దుబాయ్‌లో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో యూకీబాంబ్రీ (భారత్)-అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా) ద్వయం 5-7, 7-6 (7/5), 10-5తో సూపర్ టైబ్రేక్‌లో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 17వ, 18వ స్థానాల్లో ఉన్న లాయిడ్ గ్లాస్పూల్-జూలియన్ క్యాష్ (బ్రిటన్) జోడీపై గెలిచింది. తొలి రౌండ్‌లో ప్రపంచ నంబర్ వన్, టాప్ సీడ్ మార్సెలో అరెవాలో (ఎల్ సాల్వడోర్)-మాట్ పావిక్ (క్రొయేషియా) జంటను ఓడించిన యూకీ జోడీ క్వార్టర్ ఫైనల్లోనూ కీలకదశల్లో పైచేయి సాధించి విజయాన్ని అందుకుంది. 1 గంట 48 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో-ఆసీస్ జోడీ నాలుగు ఏస్లు సంధించి, రెండు డబుల్ ఫాల్టులు చేసింది.







# భారత్, పాక్ మధ్య మళ్లీ హై ఓల్టేజ్ మ్యాచ్‌లు!

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ముగిసింది. ఊహించినట్లుగానే, టీం ఇండియా గెలిచింది. పాకిస్తాన్ జట్టు రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో, టోర్నీ నుంచి తప్పుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో మరోసారి ఈ రెండు జట్లు పోటీపడతాయని ఎదురుచూసిన అభిమానులకు షాక్ తగిలింది. కానీ, ఈ సంవత్సరం రెండు దేశాల మధ్య క్రికెట్ చర్చ ఇంకా ముగియలేదు. రెండు దేశాల క్రికెట్ జట్లు రాబోయే కొన్ని నెలల్లో మళ్లీ ఢీకొనబోతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత, ఈ ఏడాది ఆసియా కప్ కూడా నిర్వహించనున్నారు. ఇందులో భారత్, పాకిస్తాన్ మధ్య కనీసం 3 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్‌లో జరుగుతున్న ఈ సమయంలో, ఆసియా కప్ -2025 కోసం సన్నాహకాలు జరుగుతున్నాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో అంతర్జాతీయ టోర్నమెంట్ నిర్వహణ కోసం సెప్టెంబర్ విండో ఆమోదించినట్లు తెలుస్తోంది. 8 జట్ల ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ రెండవ వారం నుంచి నాల్గవ వారం మధ్య జరుగుతుందని నివేదికలో చర్చించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సమయంలో, టీం ఇండియా, పాకిస్తాన్ మధ్య ఘర్షణ కూడా ఉంటుంది. 2026లో జరగనున్న టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్ కూడా అదే ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈటోర్నమెంట్‌లో ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే ఇది తటస్థ వేదికలో నిర్వహించను న్నారు. నిజానికి ఈసారి ఆసియా కప్ ఆతిథ్యం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) వద్ద ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ఈటోర్నమెంట్ భారతదేశంలోనే జరగాల్సి ఉంది. కానీ, భారత్, పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం కారణంగా, తటస్థ వేదికలో ఆడటంపై ఏకాభిప్రాయం ఉంది. అయితే, హోస్టింగ్ హక్కులు భారత బోర్డుతోనే ఉంటాయి. అదేవిధంగా, తదుపరిసారి భారతదేశం లేదా పాకిస్తాన్ టోర్నమెంట్‌ను నిర్వహించే వంతు వచ్చినప్పుడు, దానిని ఏదైనా మూడవ దేశంలో నిర్వహిస్తారు. మరోసారి, దీనికి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ లేదా శ్రీలంక ఎంపిక చేయనున్నారు. ఈ సమయంలో, అన్ని జట్లు 4 చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ఊహించినట్లుగా, భారత్, పాకిస్తాన్ కలిసి ఉంటాయి. ఇటువంటి పరిస్థితిలో, గ్రూప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య ఖచ్చితంగా ఘర్షణ జరుగుతుంది. రెండు జట్లు తదుపరి రౌండ్‌కు అర్హత సాధిస్తే, సూపర్4 దశలో కూడా ఢీకొనవచ్చు. ఇక్కడి నుంచి మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సూపర్4లో భారత్, పాకిస్తాన్ మొదటి రెండు స్థానాల్లో నిలిచినట్లయితే, ఫైనల్‌లో మూడోసారి ఢీకొనవచ్చు.

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..
# గుజరాత్ జెయింట్స్ కీలక విజయం
### మళ్లీ 6 వికెట్లతో ఓడిన రాయల్ చాలెంజర్స్



**న్యూఢిల్లీ:** ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) టి20 క్రికెట్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మరో సారి ఘోర పరాజయం ఎదుర్కొంది. బెంగుళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో జెయింట్స్ 6 వికెట్ల తేడాతో రాయల్స్ చాలెంజర్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కుదిగిన బెంగళూరు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసింది. కనిక అహుజా (28 బంతుల్లో 33; 1ఫోర్, 2 సిక్సులు) టాప్‌స్కోరర్గా నిలవగా, రాఘ్వీ బిస్త్ (19 బంతుల్లో 22; 1 ఫోర్, 1 సిక్స్), జార్జియా వేర్‌హామ్ (21 బంతుల్లో 20 నాటౌట్; 1 ఫోర్) ఫర్వాలేదనిపించారు. గుజరాత్ బౌలర్లలో తనూజ కన్వర్, డాటిన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం గుజరాత్ 16.3 ఓవర్లలో 4 వికెట్లకు 126 పరుగులు సాధించింది. కెప్టెన్ ఆష్లీ గార్డనర్ (31 బంతుల్లో 58; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో కదం తొక్కగా, ఫోబ్ లిచ్ఫీల్డ్ (21 బంతుల్లో 30 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ఆడింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ ఇన్నింగ్స్‌లో ఏ స్థాయిలోనూ ధాటి కనిపించలేదు. టాప్-3 బ్యాటర్లలో స్మృతి మంధాన (10), డానీ వ్యాట్ (4) విఫలం కాగా, ఎలైస్ పెరీ (4 బంతుల్లో 0) మహిళ ప్రీమియర్ లీగ్‌లో తొలిసారి డకౌటైంది.ఆ తర్వాత స్వల్ప లక్ష్య ఛేదనలో గుజరాత్ కూడా కాస్త తడబడింది. హేమలత (15 బంతుల్లో 11; 2 ఫోర్లు), బెత్ మూనీ (20 బంతుల్లో 17; 2 ఫోర్లు), హర్లీన్ డియోల్ (10 బంతుల్లో 5) తక్కువ వ్యవధిలో వెనుదిరిగారు. అయితే ఆస్ట్రేలియా క్రికెటర్లయిన గార్డనర్, లిచ్‌ఫీల్డ్ భాగస్వామ్యంలో జట్టు గెలుపు దిశగా సాగింది. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 36 బంతుల్లో 51 పరుగులు జత చేశారు. ప్రేమ రావత్ ఓవర్లో గార్డనర్ వరుస బంతుల్లో 4,4,4,6 బాదడం ఇన్నింగ్స్‌లో హైలైట్‌గానిలిచింది. కాగా వడోదర వేదికగా తొలి రెండు మ్యాచ్‌లు ఆడి విజయాలు అందుకున్న రాయల్ చాలెంజర్స్, ఆపై సొంత మైదానానికి వచ్చిన తర్వాత ఒక్క గెలుపూ సాధించకుండానే పరాజయాల పరంపర కొనసాగుతోంది. బెంగుళూరులో జరిగిన తాజా మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టు ఖాతాలో వరుసగా మూడో పరాజయం చేరింది. మరోవైపు ఈ పోరుకు ముందు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒకటే గెలిచి పట్టికలో చివరి స్థానంలో ఉన్న గుజరాత్ జెయింట్స్ ఖాతాలో రెండో విజయం చేరింది.



# మహిళల గ్రాండ్ ప్రి సిరీస్‌లో రన్నరప్‌గా హంపి

**న్యూఢిల్లీ:** మహిళల గ్రాండ్ ప్రి సిరీస్ మూడో టోర్నమెంట్లో భారత గ్రాండ్మాస్టర్ కోనేరు హంపి రన్నరప్‌గా నిలిచింది. మొనాకాలోని మోంటెకార్లో ముగిసిన ఈ టోర్నీలో నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత హంపి, రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గొర్యాక్‌చినా, మంగోలియాకు చెందిన బత్ఖుయాగ్ మున్‌గున్‌తుల్ 5.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్‌ను నిర్ధారించగా, గొర్యాక్‌చినాకు టైటిల్ ఖరారైంది. దీంతో హంపి రన్నరప్‌గా నిలిచింది. మునుగున్‌తుల్‌కు మూడోస్థానం లభించింది. చివరిదైన తొమ్మిదో రౌండ్‌లో హంపి 55 ఎత్తుల్లో కజకిస్తాన్‌కు చెందిన బీబీసారా అసాబయెవాపై గెలిచింది. ఇదే టోర్నీలో ఆడిన హైదరాబాద్ గ్రాండ్మాస్టర్ ద్రోణవల్లి హారిక నాలుగు పాయింట్లతో ఎనిమిదో స్థానానికి పరిమితమైంది.

# సెన్సెక్స్, నిఫ్టీలకు బ్లాక్ ఫ్రైడే

**ముంబై, ఫిబ్రవరి 28:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, బ్యాంకింగ్, ఐటి స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు భారీగా పతనమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 1414.33 పాయింట్ల నష్టంతో 73,141.27 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 420 పాయింట్లు నష్టపోయి 22,124.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 33 పైసలు కోల్పోయి రూ.87.51 వద్ద ముగిసింది. ఇన్వెస్టర్ల సంపద 10 లక్షల కోట్లు ఆవిరైంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు భారీగా నష్టపోయాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి స్టాక్ మార్కెట్లో అనిశ్చితి కొనసాగుతోంది. ఎప్పటి కప్పుడు ట్రంప్ చేస్తున్న టారిఫ్ ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలు రేపుతున్నాయి. మెక్సికో, కెనడాపై విధించిన సుంకాలు మార్చి 4 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తాజాగా చైనాపై అదనంగా మరో 10శాతం సుంకం విధిస్తానని ట్రంప్ ప్రకటించడం విశేషం. చైనాపై సుంకాలూ అదేరోజు నుంచి అమలవుతాయని పేర్కొన్నారు. ఈయూపైనా 25 శాతం సుంకాలు వేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనలు ఇన్వెస్టర్లలో ఆందోళనకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దేశీయబ్యాంకుల నాలుగో త్రైమాసిక ఫలితాలు బలహీనంగా నమోదు కావొచ్చన్న అంచనాలు కూడా మార్కెట్ పతనానికి మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. ఇప్పటికే మూడవ త్రైమాసికఫలితాలు నిరాశపరిచిన నేపథ్యంలో నాలుగవ త్రైమాసికంకు సంబంధించిన తాజా అంచనాలు మరింత ఆందోళనల్లోకి నెట్టేశాయి. ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇన్నాళ్లూ ఎఫ్ఐఐలు అమ్మకాలకు దిగినా, డిఐఐలు మన మార్కెట్లను నిలబెట్టాయి. అయితే ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగుతుండడంతో డిఐఐలు కూడా కొనుగోళ్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.



# రూ.23.48 లక్షల కోట్ల యుపిఐ లావాదేవీలు

**ముంబై, ఫిబ్రవరి 28:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యుపిఐ) లావాదేవీలు జనవరి 2025లో రికార్డు స్థాయిలో 16.99 బిలియన్‌లకు చేరు కున్నాయి. వీటి మొత్తం విలువ రూ.23.48 లక్షల కోట్లు దాటింది. దేశ వ్యాప్తంగా జరిగే మొత్తం రిటైల్ చెల్లింపుల్లో యుపిఐ ద్వారా జరిగే లావా దేవీలే 80 శాతానికిపైగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 641 బ్యాంకులు, 80 యుపిఐ యాప్‌లు ఈ వ్యవస్థలో భాగస్వామ్యం అయ్యాయి. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కోసం భారత ప్రభుత్వం యుపిఐను అందుబాటులోకి తీసుకొచ్చింది. సాంకేతికతలో నిరంతర మెరుగుదల, యుపిఐను వివిధ ప్లాట్‌ఫామ్‌లతో అనుసంధానించడం వినియోగదారుల లావా దేవీలకు భద్రత కల్పించడంతో దీని వాడకం పెరుగుతోంది. తక్షణ చెల్లింపు సౌలభ్యం, యుపిఐ ఆధారిత యాప్‌లు విస్తృతంగా అందుబాటులో ఉండడంతో ఇటు వినియోగదారులు, అటు వ్యాపారులు దీన్ని అవకాశంగా మలుచుకున్నారు. యుపిఐ లావాదేవీలు పెరగడం భారత ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతోంది. ఇది అంతరాయం లేని ఆర్థిక లావాదేవీలను సులభతరం చేసింది. నగదుపై ఆధారపడటాన్ని తగ్గించింది. ఆర్థికలావాదేవీల్లో పారదర్శకతను ప్రోత్సహించింది. అదనంగా డిజిటల్ చెల్లింపుల వినియోగం ఆర్థికవ్యవస్థ క్రమబద్ధీకరణకు దోహదంచేసింది. ఇది ఆర్థిక కార్యకలాపాలను ట్రాక్ చేయడానికి, వాటిని నియంత్రించేందుకు మెరుగైన సాధనంగా ఉంది. యుపిఐ అభివృద్ధి చెందుతున్నందున దాని భవిష్యత్తు అవకాశాలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. దీని పరిధిని విస్తరించడానికి బ్లాక్ చెయిన్, కృత్రిమ మేధ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో అనుసంధానించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రభుత్వం, ఆర్థిక సంస్థలు, టెక్నాలజీ ప్రొవైడర్ల నిరంతర మద్దతుతో భారత డిజిటల్ చెల్లింపు వ్యవస్థకు యుపిఐ దన్నుగా నిలుస్తోంది.



# సెబి కొత్త ఛైర్మన్ తుహిన్ కాంత్ పాండే

**ముంబై, ఫిబ్రవరి 28:** భారత ఆర్థిక మార్కెట్ రేగులేటరీ వ్యవస్థలో ఒక పెద్ద మార్పులో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత కేంద్ర ఆర్థిక అండ్ రెవెన్యూ కార్యదర్శి తుహిన్ కాంత్ పాండేను భారత స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి కొత్త ఛైర్మన్‌గా నియమించింది. తుహిన్ కాంత్ పాండే రానున్న మూడేళ్ల పాటు ఈ బాధ్యతలు నిర్వహిస్తారు. ఆయన ప్రస్తుత చీఫ్ మాధబీ పూరి బుచ్ స్థానంలో నియమితులయ్యారు. మాధబీ పదవీకాలం ఫిబ్రవరి 28తో ముగుస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖలో సీనియర్ అధికారిగా పాండేకు ఎంతో అనుభవం ఉంది. అయితే షేర్ మార్కెట్లో అనేక మార్పులు, సవాళ్లున్న సమయంలో పాండే నియామకం జరిగింది. ఈ మేరకు క్యాబినెట్ నియామక కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. "సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా ఆర్థిక కార్యదర్శి అలాగే రెవెన్యూ శాఖ కార్యదర్శి అయిన తుహిన్ కాంత్ పాండే, ఐఎఎస్ (ఒఆర్:1987) నియామకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది, ఆయన ఈ పదవికి బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పాటు లేదా వచ్చే ఉత్తర్వులు జారీ చేసే వరకు, ఏది ముందు అయితే అది" అని అది పేర్కొంది. సెబి చీఫ్ పదవి చాలా ముఖ్యమైనది. కారణం అతను స్టాక్ మార్కెట్‌ను పర్యవేక్షిస్తాడు.



# 80వేల డాలర్లకు బిట్‌కాయిన్

## వాణిజ్యం

**ముంబై, ఫిబ్రవరి 28:** క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ విలువ భారీగా క్షీణించింది. శుక్రవారం నాటికి ఏకంగా 80వేల డాలర్లకు పడిపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపు చర్యల నేపథ్యంలో దీని విలువ మూడున్నర నెలల కనిష్టానికి చేరింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక తర్వాత బిట్‌కాయిన్ విలువ అనూహ్యంగా పుంజుకున్న విషయం విదితమే. క్రిప్టో కరెన్సీ విషయంలో నిబంధనలు సడలిస్తానని ఆయన సంకేతాలు ఇవ్వడంతో ఒక దశలో బిట్‌కాయిన్ ఏకంగా 1,00,000 డాలర్ల మార్కును దాటేసింది. అయితే ఆ తర్వాత ట్రంప్ టారిఫ్ నిర్ణయాలు, వాణిజ్య యుద్ధభయాలతో ఈ క్రిప్టో కరెన్సీ ర్యాలీకి బ్రేక్ పడింది. అటు ఇథేరియమ్‌లో 1.5 బిలియన్ డాలర్ల హ్యాకింగ్ నేపథ్యంలో పెట్టుబడిదారుల్లో నెలకొన్న అనిశ్చితి కూడా బిట్‌కాయిన్ క్షీణించడానికి కారణమైంది. ఇటీవల కొన్ని రోజుల పాటు 86వేల డాలర్ల వద్ద స్థిరంగా ఉన్నట్లే కనిపించిన బిట్‌కాయిన్, ఆ తర్వాత క్రమంగా నష్టాల్లో ట్రేడ్ అవుతూ వస్తోంది. గత సెషన్‌లో 4.2 శాతం క్షీణించి 80,792 డాలర్లకు పడిపోయిన దీని విలువ, తాజాగా 80వేల డాలర్లకు దిగొచ్చింది. దీంతో బిట్‌కాయిన్ మార్కెట్ విలువ 1.611 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. క్రిప్టోపై నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో ఇతర ప్రధాన కరెన్సీలు కూడా పతనమయ్యాయి. ఇథేరియమ్ 7శాతం, ఎక్స్‌పిఆర్ 5శాతం, బిఎన్‌బి 4శాతం, సొలానా 3.9శాతం మేర క్షీణించాయి. అలాగే డోజీకాయిన్, కార్డోనో,



చైనాలింక్, ట్రోన్,సుయి, అవలాంచె, స్టెల్లార్,లిట్‌కాయిన్, హెడారా వంటి ఇతర క్రిప్టోల విలువలు కూడా 2 నుంచి 8శాతం మేర క్షీణించాయి.

# ఇపిఎఫ్ఒ వడ్డీరేటు 8.25శాతమే..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ఉద్యోగుల భవిష్య నిధి ఖాతాల్లో నిల్వలపై వడ్డీరేటు ఖరారైంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.25శాతం వడ్డీరేటునే కొనసాగించాలని నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఇపిఎఫ్ఒ వర్గాలు వెల్లడించాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి కూడా ఇదే వడ్డీని చెల్లించిన విషయం విదితమే. సిబిటి నిర్ణయాన్ని కేంద్ర ఆర్థిక శాఖకు పంపనున్నారు. ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన తర్వాత వడ్డీ రేటును ఇపిఎఫ్ఒ అధికారికంగా నోటిఫై చేస్తుంది.




ఆతర్వాత వడ్డీ మొత్తాన్ని ఇపిఎఫ్ఒ 7కోట్ల చందాదారులఖాతాల్లో జమ చేస్తుంది. సిబిటి ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థికశాఖ త్వరలోనే నిర్ణయం తీసుకో నున్నట్లు తెలుస్తోంది. అంతకు ముందు 2022 మార్చిలో 2021-22 సంవత్సరానికి గానూ ఇపిఎఫ్ వడ్డీ రేటును 8.1శాతానికి తగ్గించారు. వడ్డీరేటు ఇంత తక్కువగా ఉండడం 1977-78 తర్వాత మళ్లీ అప్పుడే కావడం విశేషం. ఆ తర్వాత రెండేళ్ల పాటు స్వల్పంగా పెంచుతూ వచ్చిన ఇపిఎఫ్ఒ, తాజాగా స్థిరంగా ఉంచడం విశేషం.

# డేటా లీక్..మెటా ఉద్యోగులపై వేటు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** మార్క్ జుకర్‌బర్గ్ నేతృత్వంలోని టెక్ సంస్థ మెటా కొందరు ఉద్యోగులపై వేటు వేసింది. ముఖ్యమైన సమాచారాన్ని మీడియాకు పంపించారనే కారణంతో కొంతమందిని సంస్థ నుంచి తొలగించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఓ వైపు ఒత్తిడి ఎదుర్కొంటున్న సంస్థ ఇలా ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశమైంది. మెటా తాజాగా నిర్వహించిన దర్యాప్తులో కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని కొందరు బహిర్గతం చేసినట్లు తేలిందని సంస్థ తెలిపింది. ఈ కారణంతో దాదాపు 20 మందిని తొలగించిందని స్పష్టం చేసింది. ఇలా డేటా లీక్ చేసినవారిలో మరికొంతమంది ఉండే అవకాశం ఉందని పేర్కొంది. కంపెనీ పాలసీకి వ్యతిరేకంగా ప్రవర్తించినందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకపై లీక్‌లు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. 'ఎటువంటి ఉద్దేశంతోనైనా అంతర్గత సమాచారాన్ని లీక్ చేయడం అనేది కంపెనీ విధానాలకు విరుద్ధమని సంస్థలో చేరినప్పుడే ఉద్యోగులకు తెలియచేశాం. క్రమంగా ఈ విషయాన్ని గుర్తు చేస్తాం" అని మెటా ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇదిలా ఉండగా, జుకర్‌బర్గ్ తాజా సమావేశాల అనంతరం తొలగింపుల ప్రకటన రావడం విశేషం. అయితే ఏ అంశం బహిర్గతమైందనే విషయాన్ని మాత్రం కంపెనీ వెల్లడించలేదు. మరోవైపు మెటా తన కార్యకలాపాల్లో పలు మార్పులు తీసుకొచ్చింది. వైవిధ్య కార్యకలాపాలు చేపట్టకపోవడం, కంటెంట్ పాలసీల్లో మార్పులు, తక్కువ ప్రతిభను చూపిన ఉద్యోగులను తొలగించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.